FOR ADS.......
ఆకాంక్ష
CONTACT:
8333818121

# తొలి ఆకాంక్ష

తెలుగు సంచలన దిన పత్రిక TGTEL/25/A1964

విలేకరులు కావలెను

ప్రజా సమస్యల పరిష్కార మార్గాలనే లక్ష్యంగా ఉన్నత ఆశయంతో ముందుకు పోతున్న తొలి ఆకాంక్ష దినపత్రికలో భువనగిరి, జయశంకర్ భూపాలపల్లి, పెద్దపల్లి, జగిత్యాల, జనగాం, మహబూబ్ నగర్, నల్గొండ, ఖమ్మం, ఆదిలాబాద్, కామారెడ్డి, యాదాద్రి మేడ్చల్ మల్కాజిగిరి, వరంగల్, జోగులాంబ గద్వాల్ , సూర్యాపేట, జిల్లా కేంద్రాలకు స్టాఫ్ రిపోర్టర్స్‌తో పాటు ...
అన్ని జిల్లాలోని నియోజక వర్గ కేంద్రాలకు విలేకరులు కావలెను ..

సంప్రదించండి...

8333818121

ఎడిటర్ పెనగొండ సతీష్
తొలి ఆకాంక్ష
TGTEL/25/A1964
akankshanews.com

ప్రచురణ : తెలంగాణ సంపుటి : 01 సంచిక :204 ఎడిటర్ : పెనగొండ సతీష్ పేజీలు : 08, వెల. 5రూ/ సోమవారం- 16 - మార్చి - 2026

## ఎంపీ పుట్టా మహేశ్ యాదవ్ డ్రగ్స్ వ్యవహారం.. టీడీపీ సంచలన నిర్ణయం



ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్ యాదవ్‌కు తెలుగుదేశం పార్టీ అధిష్టానం బిగ్ షాక్ ఇచ్చింది.

మొయినాబాద్ డ్రగ్స్ కేసులో ఆయన నిందితుడిగా ఉన్న నేపథ్యంలో సీరియస్ అయింది...

అమరావతి : ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్ యాదవ్ కు తెలుగుదేశం పార్టీ అధిష్టానం బిగ్ షాక్ ఇచ్చింది. మొయినాబాద్ డ్రగ్స్ కేసు లో ఆయన నిందితుడిగా ఉన్న నేపథ్యంలో సీరియస్ అయింది. రాజకీయంగా విమర్శలు చెలరేగడంతో ఆ పార్టీ సంచలన నిర్ణయం తీసుకుంది. మిగతా..2లో

## నెతన్యాహును వెంటాడి చంపుతాం




ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ఆచూకీపై వదంతులు వ్యాపిస్తున్న వేళ ఇరాన్ రెవల్యూషనరీ గార్డ్స్ ఘాటు హెచ్చరిక చేసింది.

ఆయన బతికి ఉంటే వెంటాడి మరీ అంతమొందిస్తామని సోషల్ మీడియాలో ప్రకటించింది.

ఢిల్లీ: ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు గత కొంతకాలంగా బహిరంగ కార్యక్రమాల్లో కనిపించకపోవడంతో రకరకాల వదంతులు బయలుదేరాయి. ఈ నేపథ్యంలో ఆదివారం ఇరానియన్ రెవల్యూషనరీ గార్డ్స్ ఘాటు హెచ్చరిక చేసింది. మిగతా..2లో

## మూసీ బ్యూటిఫికేషన్ పేరిట లూటిఫికేషన్




- పీఆర్సీ రిపోర్టు వస్తే ఉద్యోగులకు జీతాలు పెంచాల్సి వస్తుందన్న కారణంతో దానిని పొడిగిస్తున్నారని ఆరోపించారు.
- పదవీ విరమణ ప్రయోజనాలు రాక పదుల సంఖ్యలో విశ్రాంత ఉద్యోగులు ప్రాణాలు కోల్పోతున్నారని ఆక్షేపించారు.

సిద్దిపేట: మూసీ బ్యూటిఫికేషన్ పేరిట లూటిఫికేషన్ చేసి సీఎం రేవంత్‌రెడ్డి రూ.కోట్లు కొల్లగొడుతున్నారని మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. పీఆర్సీ రిపోర్టు వస్తే ఉద్యోగులకు జీతాలు పెంచాల్సి వస్తుందన్న కారణంతో దానిని పొడిగిస్తున్నారని ఆరోపించారు. ఉపాధ్యాయులకు వేతనాలు ఎక్కువగా ఉన్నాయని, వాటిని తగ్గించాలని విద్యాకమిషన్ రిపోర్టులో ఉందన్నారు.

## డ్రగ్స్ టెస్టుకు నేను సిద్ధం...
## కాంగ్రెస్ సవాల్ స్వీకరించిన కేటీఆర్

- డ్రగ్స్ వాడేవారు ఎవరైనా, ఏ పార్టీకి చెందినవారైనా చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలని స్పష్టం చేశారు.
- మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో జరిగిన డ్రగ్స్ పార్టీ వ్యవహారంలో కాంగ్రెస్ నేతలు విసిరిన సవాల్‌ను ఆయన స్వీకరించారు.
- డ్రగ్స్ కేసును అడ్డం పెట్టుకుని బీఆర్ఎస్ పార్టీపై బురద చల్లడం నీచ రాజకీయాలకు నిదర్శనమని మండిపడ్డారు.



హైదరాబాద్: బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తాను డ్రగ్స్ టెస్టుకు సిద్ధంగా ఉన్నానని ఆదివారం ప్రకటించారు. మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో జరిగిన డ్రగ్స్ పార్టీ వ్యవహారంలో కాంగ్రెస్ నేతలు విసిరిన సవాల్‌ను ఆయన స్వీకరించారు. డ్రగ్స్ వాడేవారు ఎవరైనా, ఏ పార్టీకి చెందినవారైనా చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలని స్పష్టం చేశారు. "ఏ టెస్టుకైనా నేను సిద్ధమని ఇప్పటికే చాలాసార్లు చెప్పాను. అన్ని రాజకీయ పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు ఈ పరీక్ష చేయించుకోవాలన్న మహేశ్ కుమార్ గౌడ్ సూచనను స్వాగతిస్తున్నాను. మిగతా..2లో

## నేను మీ సోదరుడిని మీ ఆశీర్వాదం కావాలి..
## ఇఫ్తార్ విందులో సీఎం రేవంత్ రెడ్డి

ఎల్బీ స్టేడియంలో జరిగిన ఇఫ్తార్ విందులో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు.

మైనార్టీల సంక్షేమం, 4 శాతం రిజర్వేషన్లపై ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు.




హైదరాబాద్: తమ ప్రభుత్వం మైనార్టీలకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే ప్రతి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమంలో మైనార్టీలకు సింహాభాగం ఇచ్చి అభివృద్ధి వైపు నడిపించే ప్రయత్నం చేస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి (=వఝుత్‌ష్ట =వసఃసఎ) అన్నారు. ఇవాళ ఎల్బీ స్టేడియంలో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో (×ఝుతీ ్ఖుతీఎ) సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన.. రంజాన్ పవిత్ర మాసం సమాజంలో సఖ్యత, సోదర భావం పరిఢవిల్లాలి అని ఆకాంక్షించారు. ఈ ప్రభుత్వం మీది, నేను మీ సోదరుడిని మనమంతా కలిసి హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రాన్ని ముందుకు తీసుకు వెళ్దాం అని పిలుపునిచ్చారు. మీ అందరి ఆశీర్వాదం ఈ ప్రభుత్వానికి అవసరం అన్నారు.

డ్రగ్స్ కేసులో ప్రజాప్రతినిధులు.. తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్న ప్రజలు

### మీకు అండగా ఉంటాం:

ఇవాళ వందలాది మంది మైనార్టీ యువతీ యువకులకు విద్యా, ఉద్యోగావకాశాలు లభిస్తున్నాయంటే దానికి కాంగ్రెస్ ప్రభుత్వం మైనారిటీలకు తీసుకువచ్చిన

## వ్యవస్థాపకుడు కాన్షీరామ్‌కు భారతరత్న ఇవ్వండి




- బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకుడు కాన్షీరామ్‌కు భారతరత్న ఇవ్వాలన్న కాంగ్రెస్ నేత రాహుల్

ఢిల్లీ : ప్రధాని నరేంద్ర మోదీకి లోక్‌సభలో విపక్షనేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ లేఖ రాశారు. అందులో బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) వ్యవస్థాపకుడు కాన్షీరామ్‌కు భారతరత్న ఇవ్వాలని కోరారు. ఈ పురస్కారం కాన్షీరామ్‌ను ఆరాధిస్తున్న లక్షలాది మంది ప్రజల ఆకాంక్షలను గౌరవిస్తుందని పేర్కొన్నారు. కాన్షీరామ్ భారత రాజకీయాల స్వభావాన్ని మార్చారని కొనియాడారు. తన ఉద్యమాల ద్వారా బహుజనులు, పేదలలో రాజకీయ అవగాహన పెంచారని పేర్కొన్నారు. ఈ మేరకు మోదీకి రాసిన లేఖలో రాహుల్ పేర్కొన్నారు. మరోవైపు,

## రాహుల్ గాంధీ భారత్‌ను, ప్రజాస్వామ్యాన్ని కించపరుస్తున్నారు

- బీజేపీని, ప్రధానిని వ్యతిరేకించే క్రమంలో, దేశాన్నీ రాహుల్ వ్యతిరేకిస్తున్నారు
- దేశాన్ని అప్రతిష్టపాలు చేసేందుకే ఏఐ సదస్సు వద్ద కాంగ్రెస్ నిరసన
- ఏఐ సదస్సు వ్యక్తిగత రాజకీయాలు చేసుకునే ప్రదేశమా – అమిత్ షా విమర్శలు



ఢిల్లీ : కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ భారతదేశాన్ని, దాని ప్రజాస్వామ్యాన్ని కించపరిచేలా వ్యవహరిస్తున్నారని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఆరోపించారు. ఇటీవలె దిల్లీలో జరిగిన ఏఐ ఇంపాక్ట్ సదస్సు వద్ద కాంగ్రెస్ యువజన విభాగం నేతలు చొక్కాలు లేకుండా నిరసనకు దిగిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. అది వ్యక్తిగత రాజకీయాలు చేసుకునే ప్రదేశం కాదని హితవు పలికారు. విపక్షాలకు నిరసన తెలిపే హక్కు తప్పకుండా ఉంటుందని, కానీ ఏఐ సదస్సులాంటి చోట నిరసన తెలపడం సరికాదన్నారు. బీజేపీ, ప్రధానమంత్రి నరేంద్రమోదీలను వ్యతిరేకించే క్రమంలో, చివరకు భారతదేశాన్ని కూడా వ్యతిరేకించడాన్ని రాహుల్ గాంధీ మొదలుపెట్టారని అమిత్‌షా విమర్శించారు. ఆదివారం అసోంలోని గువహటిలో మిగతా..2లో

## ఎలక్షన్ నోటిఫికేషన్ కు ముందు మమత కీలక ప్రకటన
## పురోహితులు, ముఅజ్జిన్‌ల గౌరవ వేతనం పెంపు

- హిందూ పురోహితులు, ముస్లిం ముఅజ్జిన్‌లకు గుడ్ న్యూస్
- రూ.500 చొప్పున గౌరవ వేతనాన్ని పెంచిన
- ఇక నుంచి వారికి ప్రతినెలా రూ.2వేలు
- ఈనెల నుంచే ఉద్యోగులు, పెన్షనర్లకు డీఏ బకాయిలు



ఢిల్లి : బంగాల్ ఎన్నికల షెడ్యూల్‌పై కేంద్ర ఎన్నికల సంఘం ఆదివారం ప్రకటన చేయడానికి కొన్నిగంటల ముందు సీఎం మమతా బెనర్జీ కీలక ప్రకటన చేశారు. హిందూ పురోహితులు, ముస్లిం ముఅజ్జిన్‌ల నెలవారీ గౌరవ వేతనాన్ని మరో రూ.500 చొప్పున పెంచుతున్నట్లు ఆమె వెల్లడించారు. దీని ప్రకారం ఇకపై బంగాల్‌లోని పురోహితులు, ముఅజ్జిన్‌లకు ప్రభుత్వం నుంచి ప్రతినెలా రూ.2వేల గౌరవ వేతనం లభించనుంది. ఈమేరకు వివరాలతో ఎక్స్ వేదికగా సీఎం మమతా బెనర్జీ ట్వీట్ చేశారు. పురోహితులు, ముఅజ్జిన్‌ల గౌరవ వేతనాలను పెంచే ఆదేశాన్ని ఇచ్చినందుకు తనకు సంతోషంగా ఉందని ఆమె వెల్లడించారు. ఈ సమాజపు ఆధ్యాత్మిక, సామాజిక జీవితాల కోసం పురోహితులు, ముఅజ్జిన్‌లు ఎన్నో సేవలు అందిస్తున్నారని మిగతా..2లో

## డ్రగ్స్ పార్టీలో పట్టుబడిన ఏలూరు ఎంపీ...
## టీడీపీపై షర్మిల ఫైర్




- ఏలూరు టీడీపీ ఎంపీ పుట్టా మహేశ్ కుమార్ యాదవ్ వ్యవహారంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.
- "ఢిల్లీలో పార్లమెంట్ సమావేశాలు జరుగుతుంటే, ఇక్కడ ఎంపీ కొకైన్‌తో విందు, చిందులు చేయడం దారుణం.
- ఓట్లు వేసి గెలిపించిన ఏలూరు ప్రజలకు ఏం సమాధానం చెబుతారని ఆమె ప్రశ్నించారు.

## ఉత్తర తెలంగాణలోని రాజకీయాల్లో
## వేడెక్కుతున్న సమీకరణాలు...

మంత్రి ఎంపీకి దూరంగా ఎమ్మెల్యే వైఖరి..?

కార్పొరేషన్ ఎన్నికల తర్వాత చర్చనీయాంశంగా మారిన పరిణామాలు...



వివరాలు 2లో..





తెలంగాణబ్యూరో//మర్చి15(ఆకాంక్ష ) : ఉత్తర తెలంగాణ రాజకీయాల్లో ఒక ప్రత్యేక గుర్తింపును సంపాదించుకున్న ఓ నియోజకవర్గం ప్రస్తుతం మళ్లీ రాజకీయ చర్చల కేంద్రబిందువుగా మారింది. ఎప్పుడు ఎన్నికలు జరిగినా, ఏ ఎన్నికలు జరిగినా ఆ నియోజకవర్గంలో వచ్చే ఫలితాలు మాత్రం రాష్ట్ర వ్యాప్తంగా రాజకీయ వర్గాల దృష్టిని ఆకర్షిస్తుంటాయి. అక్కడి ప్రజల తీర్పు తరచూ ఆసక్తికరంగా ఉండటమే కాకుండా రాజకీయ విశ్లేషకులకూ అనేక ప్రశ్నలు తలెత్తేలా చేస్తుంటుంది.అందుకే ఆ నియోజకవర్గాన్ని ఉత్తర తెలంగాణ రాజకీయాలకు నిలువుటద్దంగా భావిస్తారు.ఆ నియోజకవర్గంలో ఎన్ని సార్లు ఎన్నికలు జరిగినా పోటీ చేసే అభ్యర్థులు ఎంతమంది ఉన్నా చివరికి సానుభూతి అనే రాజకీయ ఆయుధం ఎవరికో ఒకరికే వరంగా మారుతుందనే విశ్లేషణలు తరచూ వినిపిస్తుంటాయి. అక్కడి ఓటర్లు ఎవరికైనా అయ్యో పాపం అనే భావనతో అండగా నిలిస్తే ఆ నేతకు గెలుపు దాదాపు ఖాయం అన్న అభిప్రాయం కూడా రాజకీయ వర్గాల్లో బలంగా వినిపిస్తుంది.గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కూడా ఇలాంటి సానుభూతి వాతావరణం ఒక నాయకుడికి కలిసొచ్చిందని రాజకీయ విశ్లేషకులు గుర్తుచేస్తున్నారు. ఎన్నికల సమయంలో ప్రజల ముందు నిలబడి ఒక్క అవకాశం ఇవ్వాలని కోరిన ఆ నాయకుడు చివరికి ప్రజల ఆశీర్వాదంతో ఆ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు.ప్రారంభంలో ఆ నాయకుడి విజయం స్థానిక ప్రజల్లో ఆశలు రేకెత్తించింది. గెలిచిన తర్వాత కొంతకాలం వరకు పరిస్థితులు సజావుగానే ఉన్నాయని కూడా పలువురు చెబుతున్నారు.అయితే కాలక్రమేణా ఆ నియోజకవర్గంలో రాజకీయ పరిస్థితులు క్రమంగా మారుతున్నాయనే అభిప్రాయం బలపడుతోంది. గెలిచేదాక ఓడ మల్లన్న గెలిచాక బోడ మల్లన్న అన్నట్లుగా అక్కడి పరిస్థితులు మారుతున్నాయనే వ్యాఖ్యలు కూడా వినిపిస్తున్నాయి. ముఖ్యంగా అధికార పార్టీ అంతర్గత రాజకీయాలు అక్కడ కొత్త మలుపులు తిరుగుతున్నాయని

## డ్రగ్స్ పార్టీలో పట్టుబడిన పుట్టా మహేశ్‌కు ఎంపీగా ఉండే అర్హత లేదు




- రంగంలోకి దిగారని, డ్రగ్స్ మాఫియాను ఆయనే పెంచి పోషిస్తున్నారని ఆరోపించారు.
- కాకాణి మాట్లాడుతూ, "చంద్రబాబు బ్రాండ్ అంటేనే డ్రగ్స్ బ్రాండ్" అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

ఢిల్లి : డ్రగ్స్ పార్టీలో పట్టుబడిన ఏలూరు టీడీపీ ఎంపీ పుట్టా మహేశ్‌కు పదవిలో కొనసాగే నైతిక అర్హత లేదని వైసీపీ నేత, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు.

మొదటి పేజి తరువాయి

# ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్‌పై చంద్రబాబు సీరియస్... నోటీసులు ఇవ్వాలని పల్లాకు ఆదేశం!

స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. అలాగే, డ్రగ్స్ కేసులో పుట్టా పట్టుబడిన వ్యవహారంపై పూర్తిస్థాయి నివేదిక సమర్పించాలని కూడా పల్లాను ఆదేశించారు. వ్యక్తుల బలహీనతలు, వ్యక్తిగత తప్పిదాల వల్ల పార్టీ ప్రతిష్ఠకు భంగం కలిగించే చర్యలను ఎట్టిపరిస్థితుల్లోనూ సహించేది లేదని చంద్రబాబు తేల్చిచెప్పారు. డ్రగ్స్ వంటి తీవ్రమైన ఆరోపణలు ఎదుర్కొంటున్న వారు ఎవరైనా సరే, ఉపేక్షించే ప్రసక్తే లేదని పార్టీ జాతీయ అధ్యక్షుడి హోదాలో ఆయన ఉద్ఘాటించారు. ఈ ఘటనపై పార్టీపరంగా కఠిన చర్యలు ఉంటాయనే సంకేతాలను ఇచ్చారు.

# డ్రగ్స్ పార్టీలో పట్టుబడిన ఏలూరు ఎంపీ... టీడీపీపై షర్మిల ఫైర్

ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల, ఏలూరు టీడీపీ ఎంపీ పుట్టా మహేశ్ కుమార్ యాదవ్ వ్యవహారంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో జరిగిన డ్రగ్స్ పార్టీలో టీడీపీ ఎంపీ పట్టుబడటం సిగ్గుచేటని విమర్శించారు. అతడిపై తక్షణమే అనర్హత వేటు వేయాలని, తెలుగుదేశం పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా షర్మిల సోషల్ మీడియాలో స్పందిస్తూ... “ఢిల్లీలో పార్లమెంట్ సమావేశాలు జరుగుతుంటే, ఇక్కడ ఎంపీ కొకైన్‌తో విందు, చిందులు చేయడం దారుణం. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉండి ఇంత బాధ్యతారహితంగా వ్యవహరిస్తారా డ్రగ్స్ టెస్టులో పాజిటివ్ వచ్చింది కదా, ఇప్పుడు చంద్రబాబు ఏం చర్యలు తీసుకుంటారు?“ అని ప్రశ్నించారు. డ్రగ్స్ తీసుకుంటూ పట్టుబడిన ఎంపీ సమాజానికి ఏం సందేశం ఇస్తున్నారని, యువతను డ్రగ్స్ వాడమని ప్రోత్సహిస్తున్నారా అని షర్మిల నిలదీశారు. ఓట్లు వేసి గెలిపించిన ఏలూరు ప్రజలకు ఏం సమాధానం చెబుతారని ఆమె ప్రశ్నించారు. డ్రగ్స్‌పై నిజంగానే కూటమి ప్రభుత్వం ఉక్కుపాదం మోపాలనుకుంటే, ముందుగా తమ సొంత పార్టీ ఎంపీపై చర్యలు తీసుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని షర్మిల సవాల్ విసిరారు.ధ

# డ్రగ్స్ పార్టీలో పట్టుబడిన పుట్టా మహేశ్‌కు ఎంపీగా ఉండే అర్హత లేదు

పుట్టా మహేశ్‌ను రక్షించడానికి స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబే రంగంలోకి దిగారని, డ్రగ్స్ మాఫియాను ఆయనే పెంచి పోషిస్తున్నారని ఆరోపించారు. సామాన్యుడికి ఒక రూల్, ప్రజాప్రతినిధికి మరో రూల్ ఉండకూడదని ఆయన స్పష్టం చేశారు. హైదరాబాద్ శివారు మొయినాబాద్‌లోని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డికి చెందిన ఫామ్‌హౌస్‌లో జరిగిన వీకెండ్ పార్టీలో డ్రగ్స్ కలకలం సృష్టించిన సంగతి తెలిసిందే. ఈ పార్టీలో పుట్టా మహేశ్ డ్రగ్స్ తీసుకున్నట్లు ఈగిల్ ఫోర్స్ పోలీసులు అధికారికంగా ప్రకటించారు. ఈ ఘటన ఏపీ రాజకీయాల్లో పెద్ద దుమారం రేపింది. ఈ నేపథ్యంలో కాకాణి మాట్లాడుతూ, “చంద్రబాబు బ్రాండ్ అంటేనే డ్రగ్స్ బ్రాండ్“ అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ ఘటనతో వైసీపీ నేతలు టీడీపీని ‘డ్రగ్స్ పార్టీ‘గా అభివర్ణిస్తూ విమర్శలు గుప్పిస్తున్నారు. ప్రస్తుతం ఈ డ్రగ్స్ కేసుపై పోలీసుల విచారణ కొనసాగుతోంది. ఇదే ఫామ్‌హౌస్‌లో కాల్పులు జరిపిన వ్యక్తిని కూడా అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ వ్యవహారంలో ప్రభుత్వం పుట్టా మహేశ్‌పై ఎలాంటి చర్యలు తీసుకుంటుందనేది రాజకీయ వర్గాల్లో ఆసక్తికరంగా మారింది.

# డ్రగ్స్ టెస్టుకు నేను సిద్ధం... కాంగ్రెస్ సవాల్ స్వీకరించిన కేటీఆర్

మనమే ఉదాహరణగా నిలుద్దాం“ అని కేటీఆర్ ‘ఎక్స్’లో పోస్ట్ చేశారు. సోమవారం నుంచి ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాల సందర్భంగా, కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో పాటు కేటీఆర్, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలందరూ డ్రగ్స్ టెస్టుకు రావాలని టీపీసీసీ అధ్యక్షుడు బి. మహేశ్ కుమార్ గౌడ్ సవాల్ విసిరారు. శనివారం రాత్రి మొయినాబాద్‌లోని ఓ ఫామ్‌హౌస్‌పై పోలీసులు దాడి చేయగా, బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి సహా ఆరుగురు డ్రగ్స్ తీసుకున్నట్లు తేలిన నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ పరిణామాలపై స్పందించిన కేటీఆర్.. డ్రగ్స్ కేసును అడ్డం పెట్టుకుని బీఆర్ఎస్ పార్టీపై బురద చల్లడం నీచ రాజకీయాలకు నిదర్శనమని మండిపడ్డారు. ప్రతీ డ్రగ్స్ కేసులోకి అనవసరంగా తన పేరును లాగితే చట్టపరమైన నోటీసులతో స్పందించాల్సి ఉంటుందని హెచ్చరించారు. హైదరాబాద్ శివారు మొయినాబాద్‌లోని ఫామ్‌హౌస్‌పై శనివారం రాత్రి ఈగిల్ బృందం దాడి చేయగా, టీడీపీ ఎంపీ పుట్టా మహేశ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డితో పాటు మొత్తం ఆరుగురికి డ్రగ్స్ పరీక్షల్లో పాజిటివ్‌గా నిర్ధారణ అయింది. పట్టుబడిన వారిని ఈగిల్ బృందం మొయినాబాద్ పోలీసులకు అప్పగించింది.

# మూసీ బ్యూటిఫికేషన్ పేరిట లూటిఫికేషన్

ఇది ముమ్మాటికీ రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా తయారు చేసిన నివేదిక అని ఆరోపించారు. మూసీ సుందరీకరణకు రూ.1.50 లక్షల కోట్ల నిధులుంటాయిగానీ, విశ్రాంత ఉద్యోగులకు ఇచ్చేందుకు రూ.10 వేల కోట్లు లేవా? అని ప్రశ్నించారు. సిద్దిపేటలో రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విశ్రాంత ఉద్యోగులు ఆదివారం ఒక్కరోజు నిరాహారదీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వారికి మద్దతుగా హరీశ్‌రావు మాట్లాడారు. పదవీ విరమణ ప్రయోజనాలు రాక పదుల సంఖ్యలో విశ్రాంత ఉద్యోగులు ప్రాణాలు కోల్పోతున్నారని ఆక్షేపించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి వచ్చే బడ్జెట్‌లో బకాయిల కోసం రూ.10వేల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు.

# నేను మీ సోదరుడిని మీ ఆశీర్వాదం కావాలి.. ఇఫ్తార్ విందులో సీఎం రేవంత్ రెడ్డి

4 శాతం రిజర్వేషన్లే కారణం అని సీఎం అన్నారు. ఇంటిగ్రేటెడ్ హాస్టల్స్ ద్వారా ప్రభుత్వం సహకరిస్తోందన్నారు. ప్రపంచంలో యుద్ధ పరిస్థితులు చూస్తున్నాం. భారత్‌లోని మన మధ్య విభేదాలు సృష్టించాలని చూస్తారు. ఆ మాయలో మనం పడవద్దని అందరం కలిసి తెలంగాణను దేశంలోనే అభివృద్ధి పథం వైపు నడిపే ప్రయత్నం చేద్దామన్నారు. మైనార్టీల కోసం ఈ ప్రభుత్వం ఎంత వరకు అండగా ఉండాలో అంత వరకు అండగా ఉంటామన్నారు. మైనార్టీ నేత అజారుద్దీన్ ను మంత్రి వర్గంలోకి తీసుకున్నామని, మైనార్టీలకు 4 శాతం రిజర్వేషన్లు అమలు చేయడంలో కీలక పాత్ర పోషించిన షబ్బీర్ అలీనీ ప్రభుత్వ సలహాదారుగా, 8 మంది మైనార్టీలను వివిధ కార్పొరేషన్లకు చైర్మన్లను నియమించుకున్నామని క్రీడాకారులు సిరాజ్, నిక్కత్ జరీన్ ను గౌరవించుకున్నామని చెప్పారు. ఈ ఇఫ్తార్ విందులో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ పుట్టా మహేశ్ యాదవ్ డ్రగ్స్ వ్యవహారం.. టీడీపీ సంచలన నిర్ణయం

డ్రగ్స్ కల్చర్‌పై ఉక్కుపాదం మోపుతున్న సమయంలో పూర్తి స్థాయిలో యాక్షన్ తీసుకోవాలని నిర్ణయించింది. ప్రస్తుతం పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంచాలని నిర్ణయించింది.ఈ మేరకు పుట్టా మహేశ్‌కు ఇంటిమేషన్ ఇచ్చింది. నోటీసులు ఇచ్చి వివరణ కోరాలని నిర్ణయించింది. చట్టపరంగా మరింత స్పష్టత వచ్చిన తర్వాత పార్టీకి సంబంధించి పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవాలని రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఎంపీ అయినా, ఎమ్మెల్యే అయినా సరే డ్రగ్స్ విషయంలో ఉపేక్షించమని ఆయన తెలిపినట్లు సమాచారం.

# నెతన్యాహును వెంటాడి చంపుతాం




నెతన్యాహు బతికి ఉన్నట్టే అయితే ఆయనను వెంటాడి మరీ అంతమొందిస్తామని హెచ్చరించింది. సోషల్ మీడియాలో ఈ మేరకు గట్టి వార్నింగ్ ఇచ్చింది. చిన్నారులను పొట్టనపెట్టుకున్న ఆయనను వదిలిపెట్టబోమని స్పష్టం చేసింది. ఇరాన్, ఇజ్రాయెల్-అమెరికా ఘర్షణలు మొదలై ఇప్పటికే రెండు వారాలు గడిచిపోయాయి. మరోవైపు, ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు కొన్ని రోజులుగా బహిరంగ ప్రదేశాల్లో కనిపించకపోవడంతో ఆయన ఆచూకీ విషయంలో రకరకాల వదంతులు వ్యాపించాయి. ఈ క్రమంలో ఇటీవల నెతన్యాహు పత్రికా సమావేశానికి సంబంధించిన వీడియో విడుదల కావడంతో అనుమానాలు మరింత బలపడ్డాయి. వీడియోలో నెతన్యాహు చేతికి ఏకంగా ఆరు వేళ్లు ఉండటం గమనించిన కొందరు అది ఏఐతో చేసిన వీడియో అని కామెంట్ చేశారు. ఈ క్రమంలో అమెరికా రాజకీయాల విశ్లేషకురాలు కాండిస్ ఓవెన్స్ కూడా నెతన్యాహు ఎక్కడ? అని ప్రశ్నించడం మరింత కలకలం రేపింది. ఈ నేపథ్యంలో ఇజ్రాయెల్ ప్రధాని కార్యాలయం కూడా స్పందించింది. ప్రధాని క్షేమంగా ఉన్నారని ఎక్స్ వేదికగా స్పష్టం చేసింది. నెట్టింట ప్రచారంలో ఉన్న వదంతులను కొట్టిపారేసింది. ఇక నెతన్యాహు తనయుడు కూడా కొన్ని రోజులుగా కనిపించట్లేదన్న వార్త కూడా ప్రస్తుతం కలకలం రేపుతోంది. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే ఆయన మార్చ్ 9 నుంచి ఎలాంటి పోస్టులు పెట్టకపోవడంతో ఆందోళన వ్యక్తమవుతోంది. ఇక ఈ యుద్ధంలో ఇప్పటివరకూ దాదాపు 2 వేల మంది మరణించగా వారిలో అధిక శాతం మంది ఇరాన్ పౌరులేనని అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి.

# ఎలక్షన్ నోటిఫికేషన్ కు ముందు మమత కీలక ప్రకటన- పురోహితులు, ముఅజ్జిన్‌ల గౌరవ వేతనం పెంపు

మొదటి పేజి తరువాయి

మమత కొనియాడారు. గౌరవ వేతనం కోసం పురోహితులు, ముఅజ్జిన్‌లు కొత్తగా సమర్పించిన అన్ని దరఖాస్తులనూ ఆమోదించామన్నారు. మత సామరస్యం, సంప్రదాయ వ్యవస్థలకు మద్దతు అనేవి తమ ప్రభుత్వానికి అత్యంత కీలకమైన అంశాలని ఆమె స్పష్టం చేశారు. ప్రతీ సామాజిక వర్గం, సంప్రదాయం వర్ధిల్లే అనుకూల వాతావరణాన్ని ఏర్పర్చేందుకు తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందన్నారు. సుసంపన్నమైన మన ఆధ్యాత్మిక వారసత్వానికి సంరక్షణకర్తలుగా వ్యవహరిస్తున్న పురోహితులు, ముఅజ్జిన్‌లు గౌరవ వేతనాలకు అర్హులని సీఎం మమత చెప్పారు.

## ఈనెల నుంచే ఉద్యోగులు, పెన్షనర్లకు డీఏ బకాయిలు

“మాది మా - మాటీ - మనుష్ ప్రభుత్వం. మేం ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాం. ప్రభుత్వ విద్యాసంస్థల లక్షలాది టీచర్లు, నాన్ టీచింగ్ సిబ్బంది, గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు, స్థానిక సంస్థల్లోని ఎయిడెడ్ విద్యా సంస్థల ఉద్యోగులు, పెన్షనర్లకు ఇచ్చిన వాగ్దానాలను కూడా



నిలబెట్టుకున్నాం. వాళ్లంతా ఆర్‌ఓపీఏ 2009 కరవు భత్యం (డీఏ) బకాయిలూ 2026 మార్చి నెల నుంచి అందుకుంటారు. రాష్ట్ర ఆర్థిక శాఖ విడుదల చేసిన నోటిఫికేషన్‌లోని మార్గదర్శకాల ప్రకారం ఉద్యోగులు, పెన్షనర్లు, రిటైర్డ్ ఉద్యోగులకు డీఏ బకాయిలు అందుతాయి“ అని సీఎం మమత వెల్లడించారు.

## సుప్రీం కోర్టు ఆదేశాల ఎఫెక్ట్

ఐదో వేతన సంఘం సిఫారసులకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్ల చెల్లింపులు, ప్రయోజనాలలో సవరణలు చేసేందుకు రూపొందించిన మార్గదర్శకాలనే రివిజన్ ఆఫ్ పే అండ్ అలవెన్స్ (ఆర్‌ఓపీఏ) అంటారు. వీటిని అమలు చేయకపోవడాన్ని వ్యతిరేకిస్తూ బెంగాల్‌కు చెందిన ఒక ప్రభుత్వ ఉద్యోగుల సంఘం గతంలో సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఆర్‌ఓపీఏ మార్గదర్శకాల ప్రకారం 2008 ఏప్రిల్ 1 నుంచి 2019 డిసెంబరు 31 వరకు పెండింగ్‌లో ఉన్న కరవు భత్యం బకాయిలను ఉద్యోగులు, పెన్షనర్లకు అందించాలని కోరింది. ఉద్యోగ సంఘం వాదనతో ఏకీభవించిన సుప్రీంకోర్టు ధర్మాసనం, 2026 మార్చి 31లోగా 25 శాతం డీఏ బకాయిలను విడుదల చేయాలని బెంగాల్ రాష్ట్ర ప్రభుత్వాన్ని 2025 మేలో ఆదేశించింది. మిగతా 75 శాతం డీఏ బకాయిలపై నిర్ణయాన్ని తీసుకోవడానికి నలుగురు రిటైర్డ్ జడ్జీలతో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయమని బెంగాల్ సర్కారుకు సుప్రీంకోర్టు నిర్దేశించింది. ఈనేపథ్యంలో డీఏ బకాయిలను ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు అందించాలని సీఎం మమత ఆదేశాలు జారీ చేశారు. ఈనెలలోనే వాళ్లందరికీ డీఏ బకాయిలు అందుతాయని వెల్లడించారు. సరిగ్గా అసెంబ్లీ ఎన్నికల వేళ ఉద్యోగులు, పెన్షనర్లను ప్రసన్నం చేసుకునేందుకే మమత ఈ నిర్ణయాన్ని తీసుకున్నారని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. బెంగాల్ ఎన్నికల షెడ్యూల్‌పై ఈసీ ప్రకటన తర్వాత ఆదివారం సాయంత్రం నుంచి రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లోకి రానుంది

# రాహుల్ గాంధీ భారత్‌ను, ప్రజాస్వామ్యాన్ని కించపరుస్తున్నారు

మొదటి పేజి తరువాయి

జరిగిన బహిరంగ సభ వేదికగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

**రాహుల్ క్షమాపణ చెప్పకపోగా, నిరసనకారులను పొగిడారు**

“భారతదేశాన్ని ఏఐ విభాగంలో బలోపేతం చేసే లక్ష్యంతో ఏఐ ఇంపాక్ట్ సదస్సును దిల్లీలో నిర్వహించాం. కానీ కాంగ్రెస్ నేతలు అక్కడికి వెళ్లిపోయి, అర్ధనగ్నంగా నిరసన తెలిపారు. వాళ్లలాగే మేం కూడా రాజకీయాల్లో ఉన్నాం. గతంలో ప్రతిపక్షంగా పనిచేసిన అనుభవం సైతం మాకుంది. కానీ ఇలాంటి నిరసన కార్యక్రమాలను మేం నిర్వహించలేదు. ఏఐ సదస్సు అనేది వ్యక్తిగత రాజకీయాలు చేసుకునే ప్రదేశం కాదు. యావత్ ప్రపంచం భారతదేశ ఏఐ టెక్నాలజీని, ఆవిష్కరణలను చూడటానికి, పెట్టుబడులు పెట్టడానికి ఆ సదస్సుకు వచ్చింది. దేశానికి ముఖ్యమైన ఆ సదస్సు దగ్గర కాంగ్రెస్ యువజన విభాగం నేతలు అర్ధనగ్నంగా నిరసన తెలిపినందుకు రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పకపోగా, ఆ నిరసనలో పాల్గొన్నవాళ్లను ధైర్యవంతులని పొగిడారు. దేశాన్ని అప్రతిష్టపాలు చేసేందుకే కాంగ్రెస్ ఆ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించింది.ఏ బాధ్యతాయుత రాజకీయ పార్టీ కూడా అలా వ్యవహరించదని నేను భావిస్తున్నాను“ అని అమిత్‌షా పేర్కొన్నారు.

## సత్తా ఉంటే బీజేపీని ఢీకొనండి

నిజంగా సత్తాయే ఉంటే నేరుగా ప్రజాక్షేత్రంలో బీజేపీని ఢీకొనాలని కాంగ్రెస్ పార్టీకి అమిత్‌షా సవాల్ విసిరారు. ఏఐ సదస్సు లాంటి అంతర్జాతీయ స్థాయి కార్యక్రమాల వద్ద నిరసనలకు దిగుతూ భారతీయ యువతకు అవకాశాలను కాంగ్రెస్ తగ్గిస్తోందన్నారు. అనవసరమైన చోట్ల ప్రతాపాన్ని చూపిస్తున్న రాహుల్ గాంధీ, పార్లమెంటు నుంచి మాత్రం పారిపోతున్నారని కేంద్ర హోంమంత్రి విమర్శించారు. ఇలా చేస్తున్నందుకు భారత ప్రజలు రాహుల్‌ను క్షమించరన్నారు.

## ఆరోగ్య రంగంలో అసోం స్వయం సమృద్ధి

“అసోంను ఆరోగ్య రంగంలో వికసిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు సీఎం హిమంత బిస్వ శర్మ చాలా శ్రమిస్తున్నారు. ఆయన శ్రమ వల్లే ఇప్పుడు అసోం ఆరోగ్య రంగంలో స్వయం సమృద్ధిని సాధించింది. అసోం ప్రజలు మెరుగైన వైద్యం కోసం రాష్ట్రం దాటి వెళ్లకుండా స్థానికంగానే వైద్య వసతులను కల్పించాలనేది తన లక్ష్యమని సీఎం హిమంత నాతో చెప్పారు. బెంగాల్, ఈశాన్య రాష్ట్రాల పేద రోగులకు



మెరుగైన వైద్యాన్ని అందించే స్థాయికి అసోంను తీసుకెళ్లాలనే విజన్‌తో హిమంత ఉన్నారు. గతంలో అసోం ప్రజలు క్యాన్సర్ చికిత్స కోసం చెన్నై, ముంబయి, కర్ణాటక, దిల్లీలకు వెళ్లేవారు. కానీ ఇప్పుడు సమీపంలోని ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే ఆ చికిత్సను పొందుతున్నారు“ అని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా తెలిపారు.

# ఉత్తర తెలంగాణలోని రాజకీయాల్లో వేడెక్కుతున్న సమీకరణాలు...

మొదటి పేజి తరువాయి

రాజకీయ పరిశీలకులు అంటున్నారు.ప్రత్యేకించి రాష్ట్ర రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తున్న ఒక ప్రముఖ మంత్రితో ఆ నియోజకవర్గానికి చెందిన ఎమ్మెల్యే మధ్య విభేదాలు రోజురోజుకు పెరుగుతున్నాయనే గుసగుసలు రాజకీయ వర్గాల్లో వినిపిస్తున్నాయి. మొదటి నుండి తమ కుటుంబం మొత్తం నమ్మిన పార్టీ జెండాను పట్టుకుని రాజకీయాల్లో ఎదిగిన ఆ మంత్రి తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లోనే కీలక స్థానాన్ని సంపాదించుకున్నారు. ప్రజల్లో కూడా ప్రత్యేకమైన గుర్తింపు పొందిన నాయకుడిగా ఆయనకు పేరు ఉంది.అయితే అదే జిల్లాకు చెందిన ఒక నియోజకవర్గంలో మాత్రం పరిస్థితులు భిన్నంగా ఉన్నాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా ఇటీవల జరిగిన కార్పొరేషన్ ఎన్నికల తర్వాత ఈ విభేదాలు బహిర్గతమయ్యాయనే చర్చలు జరుగుతున్నాయి.ఆ కార్పొరేషన్ ఎన్నికల్లో మంత్రికి అనుచరులుగా భావించే నాయకులకు పార్టీ టికెట్లు ఇవ్వలేదని రాజకీయ వర్గాల్లో ఆరోపణలు వినిపిస్తున్నాయి. అంతే కాకుండా పోటీ చేసిన అభ్యర్థులకు వ్యతిరేకంగా ఇతరులను ప్రోత్సహించడం జరిగిందనే విమర్శలు కూడా వినిపిస్తున్నాయి. ఈ పరిణామాలు పార్టీ అంతర్గత రాజకీయాల్లో పెద్ద చర్చకు దారి తీసినట్లు సమాచారం.ఇక ఇదే జిల్లాకు చెందిన మరో కీలక రాజకీయ నాయకుడి విషయానికి వస్తే పరిస్థితులు మరింత ఆసక్తికరంగా మారుతున్నాయని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. రాష్ట్ర రాజకీయాల్లోనే కాకుండా జాతీయ స్థాయిలో కూడా గుర్తింపు పొందిన ఒక దివంగత ప్రజానాయకుడి మనవడు ప్రస్తుతం ఆ జిల్లాకు ఎంపీగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. పేదల పక్షపాతిగా, ప్రజల కోసం పోరాడిన నాయకుడిగా గుర్తింపు పొందిన ఆ దివంగత నేతకు రాష్ట్ర రాజకీయాల్లో ప్రత్యేక స్థానం ఉంది.అలాంటి నాయకుడి కుటుంబానికి చెందిన యువ నాయకుడు ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజల ఆశీర్వాదంతో ఎంపీగా గెలిచారు. అయితే అదే జిల్లాలోని ఒక



కీలక నియోజకవర్గంలో మాత్రం ఆ ఎంపీ ప్రభావం కనిపించడం లేదనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.ప్రత్యేకించి కార్పొరేషన్ ఎన్నికల సమయంలో ఈ విషయం మరింత స్పష్టంగా కనిపించిందని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి. ఆ ఎన్నికల్లో ఎంపీ అనుచరులకు కూడా పార్టీ టికెట్లు దక్కలేదని ప్రచారం జరుగుతోంది. అంతేకాకుండా ఇండిపెండెంట్‌గా పోటీ చేసిన అభ్యర్థులకు వ్యతిరేకంగా ఇతరులను నిలబెట్టడం జరిగిందనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి.ఈ పరిణామాల కారణంగా ఆ నియోజకవర్గంలో రాజకీయ సమీకరణాలు ఎటు దిశగా సాగుతున్నాయో అర్థం కాని పరిస్థితి ఏర్పడిందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ఒకవైపు రాష్ట్ర స్థాయిలో కీలక మంత్రి, మరోవైపు అదే జిల్లాకు చెందిన ఎంపీ ఉండగా స్థానిక ఎమ్మెల్యే మాత్రం పూర్తిగా స్వతంత్రంగా వ్యవహరిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి.రాష్ట్ర స్థాయి నాయకులను పట్టించుకోకుండా తాను చెప్పిందే తుది నిర్ణయం అన్నట్లుగా వ్యవహరిస్తున్నారని కూడా రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ముఖ్యంగా కార్పొరేషన్ ఎన్నికల తర్వాత ఈ విమర్శలు మరింత గట్టిగా వినిపిస్తున్నాయి. ఇప్పటికే జరిగిన ఎన్నికల్లో మంత్రి, ఎంపీకి సంబంధించిన అనుచరుల్లో ఒక్కరు కూడా గెలవక పోవడం పలు అనుమానాలకు తావిస్తున్నట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఇది సాధారణ రాజకీయ పోటీనా లేక అంతర్గత విభేదాల ఫలితమా అన్న ప్రశ్నలు కూడా తలెత్తుతున్నాయి.ఆ నియోజక వర్గంలో ప్రస్తుతం జరుగుతున్న రాజకీయ పరిణామాలు చూస్తుంటే భవిష్యత్తులో మరింత ఆసక్తికరమైన రాజకీయ మార్పులకు వేదిక కావచ్చనే అభిప్రాయం కూడా వ్యక్తమవుతోంది. పార్టీ అంతర్గత సమీకరణాలు ఎలా మారుతాయో, నాయకుల మధ్య ఉన్న విభేదాలు ఎటు దారి తీస్తాయో అన్నది రాబోయే రోజుల్లో స్పష్టమయ్యే అవకాశముంది.మొత్తానికి ఉత్తర తెలంగాణలో రాజకీయంగా ఎప్పుడూ ఆసక్తిని కలిగించే ఆ నియోజకవర్గం మళ్లీ ఒకసారి రాజకీయ చర్చల కేంద్రంగా మారింది. మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యే మధ్య నెలకొన్నట్లు ప్రచారం జరుగుతున్న విభేదాలు రాబోయే రోజుల్లో మరింత రాజకీయ చర్చలకు దారి తీసే అవకాశముందని రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

# రణరంగంలో ఏఐ తంత్రం!

ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికాల ఉమ్మడి దాడి- కృత్రిమ మేధ, ఎనలిటిక్స్ కలగలిసి ఆధునిక రణతంత్రాన్ని ఎంతలా మార్చేశాయో తెలియజేస్తోంది. యుద్ధంలో ఏఐ పాటవం ప్రపంచ వ్యాప్తంగా భద్రతా నిపుణులనూ, అంతర్జాతీయ సంబంధాల నిర్వాహకులనూ విశేషంగా ఆకర్షిస్తోంది. ఇరాన్ అధినాయకుడు ఆయతుల్లా అలీ ఖమేనీ హత్యకు దారితీసిన దాడిని విజయవంతం చేయడంలో ఇజ్రాయెల్ గూఢచారి సంస్థ మొసాద్‌తో పాటు సైబర్ పోరాట విభాగమైన యూనిట్-8200 వంటి నిగూఢ సంస్థలూ కీలక పాత్ర పోషించాయి. ఇరానీ సైన్యాధికారులు, ప్రభుత్వాధికారులు, శాస్త్రవేత్తలు, మత నాయకులతోపాటు ఇతరత్రా ప్రముఖులపైనా 2000 సంవత్సరం నుంచే మొసాద్ నిఘా వేసి ఉంచింది. అక్కడి టెహ్రాన్, నటాంజ్, కోమ్, ఇస్ఫహాన్, షిరాజ్, తాబ్రిజ్ వంటి ప్రధాన నగరాల్లో ఎలక్ట్రానిక్ నిఘా, ఫోన్ సంభాషణలు, ట్రాఫిక్ కెమెరా ఫుటేజ్‌ల ద్వారా సమాచారాన్ని సేకరిస్తూ వస్తోంది. వాహన రిజిస్ట్రేషన్ నంబర్లు, డ్రైవర్ల గుర్తింపు, పార్కింగ్ స్థలాలు, నాయకుల అంగరక్షకుల డ్యూటీ వేళల వివరాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటోంది. చివరికి ఇరాన్ నేతల కదలికలను గోప్యంగా ఉంచడం కోసం వాహనాలను ఎప్పటికప్పుడు మారుస్తున్న సమాచారాన్ని సైతం దక్షిణ ఇజ్రాయెల్‌లోని సర్వర్‌లలో భద్రపరిచారు. ఇరాన్ నాయకుల భేటీ స్థలాలు, సమయాలు, అజెండా తదితర వివరాలనూ ఆ సర్వర్లలో ఉంచారు. ఇజ్రాయెలీలు దాడి చేయడానికి ముందు ఖమేనీ నివాసం సమీపంలోని మొబైల్ టవర్లను స్తంభింపజేశారు. దాడి విషయం భద్రతా సిబ్బందికి వెంటనే తెలియకుండా నిరోధించడానికే అలా చేశారు. ఆరోజు ఖమేనీ సమావేశ సమయం మారినా, వెంటనే పసిగట్టి దాడి సమయాన్ని మార్చేశారు. ‘మాకు జెరూసలేం గురించి ఎంత బాగా తెలుసో, టెహ్రాన్ గురించీ అంతే క్షుణ్నంగా తెలుసు’నని ఒక ఇజ్రాయెల్ అధికారి వ్యాఖ్యానించారంటే వారి నిఘా సత్తా ఎంతటిదో అర్థం చేసుకోవచ్చు.

## క్షణాల్లో విశ్లేషణ

గూఢచారులు, నేతల మధ్య సందేశాలు, సంభాషణలతో పాటు ఉపగ్రహాల ద్వారా ఇరాన్ గురించి ఇజ్రాయెల్ సేకరించిన అపారమైన డేటాను మానవ సిబ్బంది విశ్లేషించడం అసాధ్యం. అందుకని డేటాను ప్రాసెస్ చేసి, త్వరగా నిర్ణయాలు తీసుకోవడానికి కృత్రిమ మేధ(ఏఐ), అడ్వాన్స్‌డ్ డేటా అనలిటిక్స్‌ను ఇజ్రాయెల్ వినియోగించింది. గతంలో గాజా యుద్ధంలో గాస్పెల్, లావెండర్ వంటి ఏఐ వ్యవస్థలను ఉపయోగించిన ఇజ్రాయెల్- ఇరాన్ యుద్ధంలో మాత్రం అమెరికా సాయం తీసుకుంటోంది. అగ్రరాజ్యానికి చెందిన ‘పాలంటిర్స్ మావెన్’ అనే రహస్య వేదిక ద్వారా ఆంథ్రోపిక్ క్లాడ్ ఏఐని ఉపయోగించి ఇరాన్‌లోని వ్యక్తులు, స్థావరాలపై గురితప్పకుండా దాడులు చేసింది.



మానవశక్తికి సాధ్యంకాని రీతిలో ఈ ఏఐ సాధనాలు భారీ సమాచారాన్ని క్షణాల్లో విశ్లేషించగలవు. గూఢచారులు, ఉపగ్రహ చిత్రాలు, సిగ్నల్స్, కమ్యూనికేషన్ల ద్వారా సేకరించిన సమాచారాన్ని ‘ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ’ సమయంలో ఆంథ్రోపిక్ క్లాడ్ ఏఐ విశ్లేషించింది. దాంతో యుద్ధనిపుణులు సమాచార సేకరణ-కార్యాచరణ మధ్య ‘కిల్‌చైన్’ సమయాన్ని గణనీయంగా తగ్గించగలిగారు. ‘కిల్‌చైన్’ అనేది సైన్యం అనుసరించే దశలవారీ యుద్ధ ప్రక్రియ: శత్రు లక్ష్యాలను గుర్తించడం, ప్రత్యర్థి సమాచారాన్ని విశ్లేషించడం, దాడికి నిర్ణయం తీసుకోవడం, దాన్ని అమలు చేయడమనే అంచెలు ఇందులో ఉంటాయి. డేటా విశ్లేషణ, నిఘా సమాచార సేకరణ, వ్యూహాత్మక అంచనాలు, కమ్యూనికేషన్లకు అంతరాయం కలిగించడం వంటి అంశాల్లో ఏఐ ఎంత కీలకమో ప్రస్తుత యుద్ధం నిరూపించింది. సైనిక విశ్లేషకులకు వివిధ వర్గాలు, సాధనాల ద్వారా అందిన సమాచారాన్ని విశ్లేషించి, శత్రువుపై విరుచుకుపడేందుకు అధునాతన సాంకేతికతలు ఎంతో సాయపడ్డాయి. అమెరికా, ఇజ్రాయెల్‌లు విస్తృతంగా డేటాను మదింపు చేయడం ద్వారా ఇరాన్ సైనిక మౌలిక సదుపాయాల గురించి స్పష్టమైన చిత్రాన్ని రూపొందించుకున్నాయి. ఇజ్రాయెల్ నుంచి ఇరాన్‌కు క్షిపణి ప్రయాణించే సమయాన్ని సైతం లెక్కించి, గురితప్పకుండా దాడులు నిర్వహించేలా ప్రణాళికలు రూపొందించారు. ఈ అంచనాల ఆధారంగానే బంకర్-బస్టర్ బాంబులు కూర్చిన క్షిపణులను ప్రయోగించి ఇరాన్‌లో కీలక నేతలను మట్టుపెట్టగలిగారు.

## భారత్ ఎక్కడుంది?

అమెరికా, ఇజ్రాయెల్ తరహాలో ఆటోమేటిక్ దాడి నిర్ణయాల కోసంగానీ, ‘కిల్‌చైన్’ను వేగవంతం చేయడానికిగానీ ఇండియా ఏఐని ఉపయోగించిన సందర్భం లేదు. ప్రస్తుతం దేశ సైనిక కార్యకలాపాల్లో ఏఐ వినియోగం రక్షణ, విశ్లేషణ, అనుకరణ వంటి కొన్ని విభాగాలకే పరిమితమైంది. యుద్ధానికి సంబంధించిన తుది నిర్ణయాలన్నీ మనుషులే తీసుకుంటున్నారు. భారతీయ ‘సాక్షం’, ‘ఆకాశతీర్’ వంటి ఏఐ వేదికలు నిఘా, యుద్ధరంగ విశ్లేషణ, రక్షణ సమన్వయంపై దృష్టి పెడుతున్నాయి. డీఆర్‌డీవోకు చెందిన కృత్రిమమేధ, రోబోటిక్స్ కేంద్రం వంటి సంస్థలు ఉపగ్రహాలు, డ్రోన్ల ద్వారా సేకరించిన డేటాను విశ్లేషించే వ్యవస్థలను అభివృద్ధి చేస్తున్నాయి. డీసీఎక్స్ సిస్టమ్స్, అవాంటెల్, జెన్ టెక్నాలజీస్, సోలార్ వంటి ప్రైవేట్ సంస్థలు సైతం ముప్పును గుర్తించే సాధనాల రూపకల్పనలో సహకరిస్తున్నాయి. చైనా, పాకిస్థాన్‌ల నుంచి ఎదురయ్యే ముప్పుతో పాటు ఉగ్రవాద దాడులను సమర్థంగా ఎదుర్కోవడానికి స్వయంప్రతిపత్తి కలిగిన ఏఐ అప్లికేషన్లను ఇండియా వెంటనే అభివృద్ధి చేసుకోవాల్సి ఉంది. అమెరికా ‘ప్రాజెక్ట్ ఎథీనా’, ‘సెంటినెల్ సైబర్’ వంటి ఏఐ వ్యవస్థలను... ఇజ్రాయెల్ ఏమో ‘ఐరన్ విజన్’ వంటి వాటిని యుద్ధ రంగంలో వాడుతోంది. ఆత్మనిర్భర్ భారత్ కింద ఇండియా వీటిని అధ్యయనం చేసి, మెరుగైన స్వదేశీ సాంకేతికతను అభివృద్ధి చేసుకోవాలి. అమెరికా, ఇజ్రాయెల్- ఇరాన్ సంఘర్షణ... సమాచారాన్ని ఏఐతో విశ్లేషించడం ద్వారా సునిశితమైన దాడులను అత్యంత లాఘవంగా పూర్తిచేయవచ్చని నిరూపిస్తోంది. భారత్ కూడా మానవ నిఘాను అత్యాధునిక కృత్రిమ మేధ, అత్యంత కచ్చితత్వంతో దాడులు చేపట్టే వ్యవస్థలతో అనుసంధానించాల్సి ఉంది. అయితే, రాత్రికి రాత్రే ఇది ఏర్పాటు కాదు కాబట్టి, అందుకు ఇప్పటి నుంచే గట్టి కృషి జరగాలి.

# సంపాదకీయం

## భారత్ భావనకు 'విద్వేష' ఉపద్రవం

నూతన సంవత్సర శుభాకాంక్షలు. గతించిన సంవత్సరం (2025)లో మీ మనసుపై ముద్ర వేసిన ప్రభావం లేదా ఘటన ఏమిటి? శాశ్వతంగా నిలిచిపోయే దాని జ్ఞాపకాన్ని సువ్యక్తం చేసే పదం ఏమిటి? ఈ సువిశాల దేశంలో అత్యధిక ప్రజలను కదిలించిన మాట ఏమిటి? 2025 సంవత్సరం మనలో మిగిల్చిన మన్నికైన జ్ఞాపకం 'సిందూర్'. పహల్గాంలో అమానుష ఉగ్రవాద దాడికి పాల్పడింది ముగ్గురు పాకిస్థానీ చొరబాటుదారులు. ఈ పాకిస్థానీ దుండగులకు ఆశ్రయమిచ్చి, వారి ఘాతుకానికి సహకరించినది ఇద్దరు భారతీయులు అని నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ వెల్లడించింది. పహల్గాం హత్యాకాండకు భారత ప్రభుత్వ ప్రతిస్పందనే 'ఆపరేషన్ సిందూర్'. ఈ సైనిక చర్యలో భారత వాయుసేన, క్షిపణులు, డ్రోన్‌లు పాకిస్థాన్ సైనిక స్థావరాలకు తీవ్ర నష్టం కలిగించాయి. మన దేశానికీ కొంత నష్టం సంభవించింది (ఏ యుద్ధంలోనైనా ఇది అనివార్యం). ముగ్గురు పాకిస్థానీ చొరబాటుదారులు ఒక ఎన్‌కౌంటర్‌లో హతమయ్యారు. ఎన్‌ఐఏ అరెస్ట్ చేసిన ఇద్దరు భారతీయుల వివరాలు ఇంకా వెల్లడి కాలేదు. ఆపరేషన్ సిందూర్ నిర్వహణ, సాధించిన ఫలితాలపై ఇప్పటికీ పారదర్శకత కొరవడింది. కేవలం నాలుగు రోజులు మాత్రమే జరిగిన 'ఆపరేషన్ సిందూర్' దేశ ప్రజల మనసులపై శాశ్వత ప్రభావం కలిగించేంత సుదీర్ఘ యుద్ధం కాదు. 2025లో భారత్‌ను నిర్వచించేందుకు యుక్తమైన మరో పదం 'టారిఫ్'. ఆ సేతు హిమాచలం అశేష ప్రజల మాటామంతీ, పిచ్చాపాటీలో ప్రస్తావితమైన, ఇంకా ప్రస్తావితమవుతోన్న పదమది. దానికి దీటైన మరొక పదం 'ట్రంప్' మాత్రమే! ట్రంప్ టారిఫ్‌లు అనేక దేశాల ఆర్థిక వ్యవస్థలను సంక్లిష్ట సమస్యల్లోకి నెట్టివేశాయి. చాలా దేశాల్లో ఈ సమస్యలు ఇంకా ఒక కొలిక్కి రాలేదు. ఉదాహరణకు అమెరికాకు భారత్ ఎగుమతులపై ప్రతీకార సుంకాలు, రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నందుకు జరిమానా విధింపులు కొనసాగుతున్నాయి. అమెరికాకు భారత్ చేస్తున్న ఉక్కు, అల్యూమినియం, జౌళి ఉత్పత్తులు, ముత్యాలు, ఆభరణాలు, సముద్ర ఆహార ఉత్పత్తులు, రసాయనాల ఎగుమతులను ట్రంప్ సుంకాలు ప్రతికూలంగా ప్రభావితం చేస్తున్నాయి. అమెరికా, భారత్‌ల మధ్య ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం 'సమీప భవిష్యత్తు'లో కుదరనున్నదని 2025 ఏప్రిల్‌లో వాణిజ్య మంత్రి పీయూష్ గోయెల్ ప్రకటించారు. 2025 సంవత్సరం ముగిసిపోయింది. ఇప్పటికీ ఆ ఆశావహ ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం చాలా సుదూర విషయంగానే కనిపిస్తోంది మరి. జీఎస్టీ (వస్తుసేవల పన్ను) మరొక యుక్తమైన పదంగా చెప్పవచ్చు. ఎనిమిది సంవత్సరాల క్రితం ఈ పన్ను వ్యవస్థ ప్రారంభమయింది. వినియోగదారులకు, వ్యాపార వర్గాలకు అదొక ఉపద్రవం. సముచిత సలహాలు, సూచనలకు కేంద్ర ప్రభుత్వం ఆలస్యంగానే అయినప్పటికీ సానుకూలంగా ప్రతిస్పందించింది. చాలా సరుకులు, సేవలపై జీఎస్టీ రేట్లను హేతుబద్ధీకరించింది. అయినప్పటికీ వర్తకులు, వ్యాపారులు, వాణిజ్యవేత్తలకు పాలనా యంత్రాంగాల నుంచి వేధింపులు, చికాకులు తప్పడం లేదు. కొంతమంది వ్యాపారులు అయితే ఇప్పటికీ జీఎస్టీ విషయంలో తికమక పడుతూనే ఉన్నారు. జీఎస్టీ చట్టాలకు అనుగుణంగా వ్యవహరించడంలో తమకు ఎదురవుతున్న కష్ట నష్టాలకు వర్తకులు, వ్యాపారులు ఎంతో మంది గుండెలు బాదుకుంటూనే ఉన్నారు. కొన్ని ముఖ్యమైన సరుకులపై పన్ను రాయితీ కల్పించారు. అయితే వాటి వినియోగ పరిమాణంతో పోల్చితే ఆ రాయితీ చాలా స్వల్పమైనది మాత్రమే. జీఎస్టీపై ఇచ్చిన రాయితీలతో వినియోగం ఇతోధికంగా పెరుగుతుందని ప్రభుత్వం భావించింది. అయితే దేశ జనాభాలో అధిక ఆదాయమున్న పదిశాతం ప్రజల వినియోగం మాత్రమే పెరిగింది. చెప్పవచ్చిన దేమిటంటే జీఎస్టీ ఇప్పటికీ సామాన్య వినియోగదారులకు చికాకు కలిగిస్తూనే ఉన్నది. 2025 సంవత్సరం భారత ఆర్థిక వ్యవస్థకు '' (స్థిరమైన, మితమైన వృద్ధి, తక్కువ ద్రవ్యోల్బణం, తక్కువ నిరుద్యోగంతో ఆర్థిక వ్యవస్థ వర్ధిల్లిన అరుదైన సంవత్సరం) అని ప్రభుత్వం ఆర్భాటంగా చాటింది. అయితే ఈ ప్రచారార్భాటం చాలా త్వరితంగానే అంతరించిపోయింది. ఆ ఘనమైన మాటగోల్డిలాక్స్ ఇయర్' సూచించే విషయాలు విద్యాధికులకే అపరిచితమైనవి. దీనికి తోడు దేశ జాతీయ గణాంకాల విశ్వసనీయతను అంతర్జాతీయ ద్రవ్యనిధి (ఐఎమ్ఎఫ్) సంస్థ ప్రశ్నించింది. దేశ ఆర్థిక వ్యవస్థ బలహీనతల గురించి మాజీ ప్రధాన ఆర్థిక సలహాదారు మొదలు అర్థశాస్త్ర ఘనాపాఠీలు అయిన విశ్వవిద్యాలయాల ఆచార్యుల వరకూ ఎందరో మాట్లాడారు. అయితే ఉద్యోగాలకై యువజనులు చేసిన ఆందోళనలతో ప్రభుత్వ ప్రాయోజిత 'గోల్డిలాక్స్ ఇయర్' ప్రచారం నిలిచిపోయింది. నిజానికి ప్రధాన ఆర్థిక మాజీ సలహాదారు, తదితరులు చెబుతున్న వాటికంటే చాలా బలహీనతలు దేశ ఆర్థిక వ్యవస్థలో ఉన్నాయి. వాటిని అంగీకరించేందుకు ప్రభుత్వం తిరస్కరిస్తోంది. ఇంకా చెప్పాలంటే... బహుశా, ఆ బలహీనతలను అర్థం చేసుకునేందుకు సైతం ప్రభుత్వం నిరాకరిస్తోంది. సరే, ఒకప్పుడు అందరూ 'లౌకికవాదం' అనే పదాన్ని ప్రస్తావిస్తుండేవారు. లౌకికవాద విలువల గురించి మాట్లాడుతుండేవారు. అయితే ఇప్పుడు ఆ పదం ఎక్కడా విన్పించడం లేదు. తమనుతాము లౌకికవాదులుగా చెప్పుకునే వారి సంఖ్య అంతకంతకూ తగ్గిపోతోంది. రాజ్య వ్యవస్థ కార్యకలాపాల నుంచి మత ప్రమేయ వ్యవహారాలను వేరు చేయడమే లౌకికవాదం. అయితే మత సిద్ధాంతాలపై కాకుండా హేతువు, మానవతావాదంపై లౌకికవాది విలువలు ఆధారపడి ఉంటాయనే అర్థాన్ని ఆ పదం కాలక్రమేణా సంతరించుకున్నది. లౌకికవాద విలువల, విశ్వాసాల తిరోగమనం విద్వేషం ప్రబలిపోయేందుకు దారితీసింది. ప్రతి మతమూ గర్హించిన మానవ స్వభావమది. విద్వేష ప్రసంగాలు, విద్వేష రచనలుగా చెప్పదగినవాటిలో అత్యధికం మతం ఆధారితమైనవి.

# ప్రకృతి హెచ్చరిస్తోంది... వింటున్నారా?



భారతదేశంపై వాతావరణ మార్పుల ప్రభావం ఏడాదికేడాది ఉద్ధృతమవుతోంది. నిరుడు జనవరి నుంచి నవంబరు వరకు 334 రోజులు ఉంటే, వాటిలో 331 రోజులపాటు దేశంలో ఎక్కడో ఒకచోట తుపానులు, వరదలు, అధిక ఉష్ణోగ్రతలు, మట్టిపెళ్లలు విరిగిపడటం వంటివి ఎక్కువగా సంభవించాయి. వీటి దెబ్బకు మొత్తం 4,419 మంది ప్రాణాలు కోల్పోగా, 4.3 కోట్ల ఎకరాల్లో పంటలు నాశనమయ్యాయి. ఇలాంటి విపత్తుల కట్టడికి అంతర్జాతీయ సమాజంతో కలిసి భారత్ తక్షణమే గట్టి చర్యలకు పూనుకోవాలి. నిరుడు దేశవ్యాప్తంగా వడగాడ్పులు కల్లోలపరిచాయి. ఏప్రిల్-జూన్ మధ్య దిల్లీతోపాటు దేశంలో అనేక చోట్ల పగటి ఉష్ణోగ్రతలు 45 డిగ్రీల సెంటిగ్రేడ్ దాటాయి. ఆ సమయంలో, సహజంగా శీతల వాతావరణం ఉండే హిమాచల్‌ప్రదేశ్ సహా 19 రాష్ట్రాల్లో భానుడి భగభగలు 990 మంది ప్రాణాలను బలిగొన్నాయి. ఇది 2024లో సంభవించిన మరణాలకన్నా మూడు రెట్లు అధికం! వేసవి మండుటెండలు ముగిశాక వర్షాకాలంలో వరదలు, మట్టిపెళ్లలు విరిగిపడటం వల్ల 2,707 మంది మరణించారు. దేశమంతటా పిడుగుపాట్లు, ఉరుములూ మెరుపులతో కూడిన తుపానుల వల్ల మరో 1,500 మంది దుర్మరణం పాలయ్యారు. వాయవ్య భారతం నిరుడు 311 రోజులపాటు ప్రకృతి ప్రకోపాలకు లోనైంది. హిమాచల్‌ప్రదేశ్‌లో అత్యధికంగా 1,459 మరణాలు సంభవించాయి. దక్షిణ భారతంలో అత్యధికంగా ఏపీలో 608 మరణాలు చోటుచేసుకోగా, మధ్యప్రదేశ్‌లో 537, ఝార్ఖండ్‌లో 478 మంది చనిపోయారు. ప్రకృతి ఉత్పాతాల వల్ల మహారాష్ట్రలో 8.4లక్షల హెక్టార్లలో పంట నష్టం వాటిల్లింది. మొంథా వంటి తుపానులు ఆంధ్రప్రదేశ్‌కు రూ.5,300 కోట్ల నష్టం కలిగించాయి. ఉత్తరాఖండ్‌లో మెరుపు వరదలు 90 మందిని బలిగొన్నాయి. 50మంది గల్లంతయ్యారు. మొత్తంగా విపత్తుల వల్ల 1,81,459 ఇళ్లు నేలమట్టం కాగా, 77,189 పశువులు మరణించాయి.

### గతి తప్పిన రుతువులు

విపత్తుల వల్ల నిరుడు దేశంలో చాలామంది జీవనాధారం దెబ్బతినిపోయింది. అనేక కుటుంబాలు మానసిక కుంగుబాటుకు లోనయ్యాయి. ఈ నష్టం వెలకట్టలేనిది. బిహార్‌లో మెరుపులు, పిడుగుల వల్ల 250 మంది మరణించారు. ఆకస్మిక వరదల వల్ల పంటలు కోల్పోయిన 80శాతం వ్యవసాయ కుటుంబాలు జీవిక కోసం పంజాబ్, దిల్లీలకు వలసవెళ్లక తప్పలేదు. వీటికితోడు మాదక ద్రవ్యాల సేవనం, మనుషుల అక్రమ రవాణా వంటివీ సమాజాన్ని తీవ్రంగా దెబ్బతీశాయి. కలుషిత వరద నీరు వ్యాధులకు దారితీసి, ఆస్పత్రులు కిక్కిరిసిపోయాయి. 54లక్షల మంది నిర్వాసితులయ్యారు. వారిలో అత్యధికులు స్త్రీలూ పిల్లలే. 2050కల్లా 4.5 కోట్ల మంది ప్రకృతి ప్రకోపాల వల్ల నిర్వాసితులవుతారని అంచనా. భారతదేశానికి 1993 నుంచి 2022 వరకు 18వేల కోట్ల డాలర్ల నష్టం సంభవించింది. వాతావరణ మార్పుల వల్ల భారీగా నష్టపోయిన దేశాల్లో భారత్‌ది ఆరో స్థానం. సముద్ర జలాలు వేడెక్కడం వల్ల అరేబియా సముద్రంలో 40శాతం అధిక తీవ్రతతో తుపానులు పుట్టుకొచ్చాయి. వాటివల్ల భారీగా పంటనష్టం సంభవించింది. భవన నిర్మాణం కోసం చెరువులను పూడ్చేసిన నగరాల్లో వరదలు భారీ నష్టాన్ని మిగిల్చిన సంగతిని ప్రభుత్వాలు గుర్తించాలి. వాతావరణ మార్పులతో ఎండలు మండిపోవడం, చలి తీవ్రత పెరుగుతున్నాయి. వాయవ్య, మధ్య భారత రాష్ట్రాల్లో వసంత రుతువు కనుమరుగైంది. ఏప్రిల్‌లో అకాల వర్షాలకు జమ్మూకశ్మీర్, సిక్కింలలో మట్టిపెళ్లలు విరిగిపడ్డాయి. శీతాకాలంలోనూ ఉష్ణతాపం కొనసాగడంతో నేల నెర్రెలు చాస్తోంది. సముద్రాలు వేడెక్కి దక్షిణ సముద్ర తీరం దెబ్బతింటోంది. మహాసముద్రాలు దశాబ్దానికి 0.12 సెంటిగ్రేడ్ మేర వేడెక్కుతున్నాయి. సముద్ర మట్టాలు ఏటా 3.3 మిల్లీమీటర్ల చొప్పున పెరుగుతున్నాయి. నిరుడు జనవరి-సెప్టెంబరు మధ్యకాలంలో 270 రోజులపాటు ప్రకృతి చిర్రుబుర్రులాడింది. 2024లో అలాంటి రోజులు 255 కాగా, 2022లో అవి 241 రోజులే! అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వాతావరణ మార్పులు బూటకమంటూ చమురు, బొగ్గుల తవ్వకాలను మరింత ముమ్మరం చేస్తున్నారు. దీనివల్ల వాతావరణ వైపరీత్యాలు మరింత తీవ్రం కానున్నాయి. భారత్ ఎదుర్కొంటున్న సమస్యలే ఇతర వర్ధమాన దేశాలనూ పీడిస్తున్నాయి. కాబట్టి, వాతావరణ మార్పులను తట్టుకోవడానికి సంపన్న దేశాలు ఇస్తామన్న నిధులూ సాంకేతికతలను వర్ధమాన దేశాలు రాబట్టుకోవాలి.

### ఉదాసీనంగా ఉంటే అంతే!

ప్రకృతి ఉత్పాతాలను తప్పించుకోవాలంటే- ముందు బొగ్గు, చమురు వంటి శిలాజ ఇంధనాల వాడకాన్ని కట్టిపెట్టి పూర్తిగా పునరుత్పాదక ఇంధనాలకు మారాలి. 2030కల్లా కర్బన ఉద్గారాలను కనీసం 45శాతం మేర తగ్గించుకోవాలి. పునరుత్పాదక ఇంధన వనరుల ద్వారానే 50శాతం విద్యుత్తును ఉత్పత్తి చేయడం, వాతావరణం నుంచి కర్బనాన్ని విడగొట్టే సాంకేతికతలను చేపట్టడం వంటివి విధిగా జరగాలి. అడవుల నరికివేత, చెరువుల పూడ్చివేత వంటి అకృత్యాలను అరికట్టి తీరాలి. ముఖ్యంగా ఈశాన్య భారత అడవులను కాపాడుకోవాలి. హిమనీనదాలు కరిగిపోకుండా జాగ్రత్తపడాల్సి ఉంది. దుర్భిక్షాన్నీ అతివృష్టినీ తట్టుకునే పంటల సాగును ప్రోత్సహించడంతో పాటు, ప్రకృతి ప్రకోపాల గురించి రైతులను ముందుగానే అప్రమత్తం చేసే సాంకేతికతలనూ విరివిగా వినియోగించాలి. అన్నదాతలు, వలసదారులు, నిర్వాసితుల సంక్షేమానికి ప్రభుత్వాలు పెద్దపీట వేయాలి. ప్రకృతి వైపరీత్యాలకు అలవాటుపడటం తప్ప, మనం చేసేదేమీ లేదనే ఉదాసీనతను వదిలించుకోవాలి. 'కాప్-30' శిఖరాగ్ర సభ హరిత వాతావరణ నిధిని ఏర్పాటు చేయాలని నిశ్చయించింది. దాని కింద ప్రతి దేశం వాతావరణ మార్పుల నిరోధ విధానాన్ని రూపొందించి, పక్కాగా అమలు చేయాలి. ఈ విషయంలో భారత్ ఇతర దేశాలకు మార్గదర్శిగా నిలవాలి.

# రెండు పార్టీల కనికట్టు.. నీటిహక్కుల తాకట్టు



నీరు ప్రాథమిక అవసరం. జీవ మనుగడకు మూలం. ప్రతి పౌరుడికీ అందివ్వడం పాలకుల ప్రాథమిక బాధ్యత. అది రాజ్యాంగ హక్కు. దేశంలోని రాష్ట్రాలన్నీ అందుకోసమే తహతహలాడుతున్నాయి. చుక్క చుక్కను ఒడిసిపట్టేందుకు ప్రణాళికలను రూపొందించుకొని ముందుకుసాగుతున్నాయి. రాజకీయాలకతీతంగా, పార్టీలకతీతంగా రాష్ట్ర జలహక్కుల రక్షణ, ప్రజల ప్రయోజనాల పరిరక్షణే ప్రథమ లక్ష్యంగా చేసుకుని ప్రజాప్రతినిధులు, మేధావి వర్గాలు కలిసికట్టుగా అడుగులు వేస్తున్నాయి. ప్రాజెక్టుల నిర్మాణానికి వడి వడిగా పరుగులు తీస్తున్నాయి. నీటిహక్కుల రక్షణకు మూకుమ్మడిగానే కాలుదువ్వుతున్నాయి. అదే సమయంలో భేషజాలకు పోకుండా నీటి వినియోగ సామర్థ్యాలను అంతకంతకూ రెట్టింపు చేసుకుంటున్నాయి. పొరుగున ఉన్న కర్ణాటక సర్కారు అందుకు నిలువెత్తు నిదర్శనం. అప్పర్‌తుంగా, అప్పర్‌భద్ర ప్రాజెక్టులను చేపట్టేందుకు ఆ రాష్ట్రం సిద్ధమైంది. ఆల్మట్టి ఎత్తు పెంపునకు, దానికి సమాంతరంగా నావలి రిజర్వాయర్ నిర్మాణానికి పూనుకుంటున్నది. అవిగాక చిన్నపాటి చెక్‌డ్యామ్‌లను చేపడుతున్నది. మరోవైపు చిన్న రాష్ట్రమైన ఛత్తీస్‌గఢ్ మరో సజీవ సాక్ష్యం. గోదావరిలో ఆ రాష్ట్ర వాటాకు చెందిన 148 టీఎంసీల జలాలను తాత్కాలికంగానే కావేరికి తరలిస్తామని కేంద్రం చెప్తున్నా ఒప్పుకోబోయేది లేదని తెగేసి చెప్తున్నది. హడావుడిగా బోధ్‌ఘాట్ ప్రాజెక్టును తెరమీదికి తీసుకువచ్చింది. కేంద్రంలో, ఛత్తీస్‌గఢ్‌లో ఉన్నది బీజేపీ ప్రభుత్వాలే కావడం గమనార్హం. ఇక మహారాష్ట్ర సైతం అనేక ఇంట్రారివర్ లింకు ప్రాజెక్టులను చేపట్టేందుకు సిద్ధమైంది. ఇక తెలంగాణ పొరుగునే ఉన్న ఏపీ సైతం మరో ప్రబల సాక్ష్యం. అనుమతులతో పనిలేకుండా, అవార్డులను పట్టించుకోకుండా, పొరుగు రాష్ట్రాల అభ్యంతరాలను పట్టించుకోకుండా కృష్ణా, గోదావరిపై ఇబ్బడి ముబ్బడిగా ప్రాజెక్టులను అనాదిగా చేపడుతున్నది. తాజాగా పోలవరం-నల్లమలసాగర్‌ను చేపట్టేందుకు వడి వడిగా పావులు కదుపుతున్నది. సూటిగా చెప్పాలంటే ఒడిషా, తమిళనాడు ఏ రాష్ట్రంలోనూ సాగునీటి ప్రాజెక్టులపై రాజకీయపార్టీలు పరస్పర కక్ష సాధింపులకు దిగిన దాఖలా లేదు. రాజకీయ ఆరోపణలకు, లేదంటే విధానపరమైన విమర్శలకు పరిమితమయ్యాయే తప్ప కేసులు వేసి, కమీషన్లను పెట్టి, రచ్చకీడ్చి ప్రాజెక్టులను పడావు పెట్టిన చరిత్ర కనబడదు. నీటి వనరులను ఒడిసిపట్టడమే ఏకైక లక్ష్యంగా ఆయా రాష్ట్రాల్లో పార్టీలు విజ్ఞతతో పురోగమిస్తున్నాయి. పొరుగు రాష్ట్రాలతో పోల్చితే తెలంగాణ ప్రస్తుత రాజకీయ ఏలికల ఆలోచనా సరళి అత్యంత హేయంగా ఉన్నది. వారు అనుసరిస్తున్న విధానాల్లో రాజకీయ ప్రయోజనాలు తప్ప రాష్ట్ర ప్రయోజనాలు పూర్తిగా మృగ్యం. ఉమ్మడి రాష్ట్రంలో.. ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు అనంతరం ప్రతిపక్ష హోదాలో.. నేడు అధికారపక్షంగానూ అవలంబిస్తున్న, అమలుచేస్తున్న ప్రణాళికలే ఇందుకు నిదర్శనం. ఇంకా అదే ఉమ్మడి పాలనలో నాటి భావదారిద్ర్యం. నాడు వలసాంధ్ర పాలకులు చేసిన జలకుట్రలను ఏనాడూ అవగాహన చేసుకోలేదు. ప్రశ్నించలేదు. నదీ జలాలు దక్కకూడదనే దురాలోచనతో నీళ్లురాని చోట, కనీస నీటి నిల్వ సామర్థ్యం లేకుండా తెలంగాణ ప్రాజెక్టులను ప్రతిపాదించినా నిలదీయలేదు. సీమాంధ్ర ప్రాజెక్టులకు నిధుల వరదపారిస్తూ.. తెలంగాణ ప్రాంత ప్రాజెక్టులకు నిధులివ్వకుండా.. అంతర్రాష్ట్ర వివాదాల్లోకి నెట్టి పడావుబెట్టినా పట్టించుకోలేదు. దౌర్జన్యంగా ఆర్డీఎస్‌ను బద్దలుకొట్టి.. పోతిరెడ్డిపాడును విస్తరించి నీళ్లను దోచుకెళ్లినా కిక్కురుమనలేదు. నోరు విప్పలేదు. పదవులకు, కాల్వల కాంట్రాక్టుల పనులకు కమీషన్లను దండుకునేందుకు పోటీపడ్డ నేతలే తప్ప న్యాయమైన నీళ్ల వాటా కోసం నిక్కచ్చిగా నిలబడ్డదీ లేదు. ఒక్కరూ కలబడిందీ లేదు. కాంగ్రెస్ నేతల ఆ పాపఫలమే కదా కృష్ణమ్మ, గోదారమ్మ ఏండ్లుగా తెలంగాణ బీళ్లను తడపకుండానే, ఈ గడ్డపై నిలువకుండానే దిగువకు పరుగుపెట్టాయి. తుంగభద్ర నడిగడ్డను కన్నెత్తిచూడకుండానే తరలిపోయింది. భీమా ఏ ధీమాను ఇవ్వలేకపోయింది. వెరసి కరువులకు, ఆకలికి, వలసలకు తెలంగాణ నిలయమైంది. తెలంగాణ వాకిలి పొక్కిలైంది. జీవన విధ్వంసానికి గురైంది. కన్నీడు నీళ్లకు సైతం తండ్లాడింది. ఇదేమీ యుగాల కిందటి చరిత్ర కాదు. పన్నెండేండ్ల కిందటి తెలంగాణ బతుకుచిత్రం, చేదు వాస్తవం. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు అనంతరమైనా కాంగ్రెస్ నేతల తీరు మారింది లేదు. రాజకీయాలే తప్ప విశాల తెలంగాణ ప్రయోజనాలను పట్టించుకున్న పాపాన పోలేదు. ఉమ్మడి పాలకులు జల కుట్రలను ఛేదించేందుకు అకుంఠిత దీక్షతో కేసీఆర్ పూనుకుంటే, పొరుగు రాష్ట్రాలకు వంతపాడుతూ, రాష్ట్ర నీటి హక్కులను పణంగా పెడుతూ అడుగడుగునా అడ్డునిలిచే ప్రయత్నమే చేశారు. తెలంగాణ సోయితో.. భావి తెలంగాణ నీటి అవసరాలపై కచ్చితమైన అంచనాలతో.. కృష్ణా, గోదావరిలో న్యాయమైన వాటాల మేరకు జలాలను వినియోగించుకోవాలనే లక్ష్యంతో.. చుక్క చుక్కను ఒడిసిపట్టి.. తెలంగాణ మూలమూలకూ పారించాలనే సదాశయంతో ప్రాజెక్టుల రీడిజైన్‌ను చేపడితే నిందలేశారు. నీళ్లు లేని చోట ప్రతిపాదించిన ప్రాజెక్టులను సమృద్ధిగా నీళ్లున్న చోటుకు మార్చితే తప్పుబట్టారు. వరద వచ్చిన సమయంలోనే, అతితక్కువ కాలంలోనే ఎక్కువ నీళ్లను ఎత్తిపోసుకునేందుకు వీలుగా పెద్ద పంపులను పెడితే కమీషన్లను అంటగట్టేందుకు యత్నించారు. తెలంగాణ భౌగోళిక అవసరాలకనుగుణంగా, నీటిరంగ నిపుణుల సూచనల మేరకు నీటినిల్వ సామర్థ్యాన్ని పెంచేందుకు భారీ రిజర్వాయర్లను నిర్మిస్తే రైతులను ఎగదోసి అడ్డుకునేందుకూ యత్నించి విఫలమయ్యారు. చచ్చినోళ్ల పేరిట ప్రాజెక్టులపై కేసులు వేసి అభాసుపాలయ్యారు. ప్రతిపక్షంగా ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తిచేయాలని డిమాండ్ చేయడం మాని, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం.. సీతమ్మసాగర్, డిండి, గౌరవెల్లి, మల్లన్నసాగర్ పనులను అడ్డుకునేందుకు కోర్టుల్లో దావాలు వేసి తెలంగాణను దగా చేసేందుకు సైతం తెగించారు. చెరువులు తవ్వినా, పూడిక తీసినా, చెక్‌డ్యామ్‌ల నిర్మాణం తలపెట్టినా రాద్ధాంతం. కాళ్లలో కట్టెలు పెట్టే రాజకీయం. ఇదే కాంగ్రెస్ అనుసరించిన విధానం. దశాబ్దాల పెండింగ్ ప్రాజెక్టులను రన్నింగ్ ప్రాజెక్టులుగా మార్చిన కేసీఆర్‌ను పదేండ్లలో ఏనాడూ మాటవరుసకైనా ప్రశంసించిన పాపాన పోలేదు కాంగ్రెస్ నేతలు. సూటిగా చెప్పాలంటే పొరుగు రాష్ట్రాల కన్నా ఎక్కువగా రాష్ట్ర ప్రాజెక్టులను తెలంగాణ కాంగ్రెస్ నేతలే బద్నాం చేయ పూనుకోవడం అత్యంత విచారకరం. తెలంగాణకు విషాదకరం. పార్టీ ఏదైనా కానీ, అధికారంలోకి వచ్చాక తీరు మారాలె. రాజకీయాలు వేరు. ప్రభుత్వం వేరు. రాష్ట్ర ప్రయోజనాలు, భవిష్యత్ తరాల బాధ్యత మోస్తున్నామనే భావనతో మెలగాలె. విజ్ఞతను ప్రదర్శించాలె. వివేకంతో వ్యవహరించాలె. వివేచనతో అడుగులు వేయాలె. కాలం మారినా కాంగ్రెస్‌లో ఇప్పటికీ ఆ సోయి కానరాకపోవడమే విషాదకరం. ఉమ్మడి పాలకుల కుట్రపూరిత ప్రణాళికలే భేష్ అంటూ కీర్తించడమే కాదు, వాటినే అనుసరిస్తుండటమే కాంగ్రెస్‌కు తెలంగాణ సోయి లేదనే సత్యాన్ని పట్టిచూపుతుంది. కాంగ్రెస్ భావదారిద్ర్యానికి, వదిలిపోని బానిస తత్వానికి అద్దం పడుతుంది. రేవంత్ సర్కారు గత రెండేండ్లుగా అనుసరిస్తున్న విధానాలు, సాగునీటి ప్రణాళికలే అందుకు నిలువెత్తు నిదర్శనం. అధికార పగ్గాలను చేతబట్టిన వెంటనే కాళేశ్వరంపై కక్షసాధింపులు మొదలయ్యాయి. శ్వేతపత్రాల పేరిట రాద్ధాంతాలు, కమిషన్లు, విజిలెన్స్ ఎంక్వయిరీలు.. నివేదికల పేరిట తెలంగాణ కల్పతరువైన ప్రాజెక్టును మూలకునెట్టింది. ఎదురెక్కిన గోదావరిని మళ్లీ ఏపీకి సద్దికడుతున్నది. దిగువకు పారకం పెడుతున్నది. మరోవైపు ఏపీ జల దోపిడీకి అడ్డుచక్రం వేసేందుకు.. తెలంగాణకు నీటిభరోసా కల్పించేందుకు చేపట్టిన పాలమూరు లిఫ్ట్‌నూ నిర్లక్ష్యం చేస్తున్నది. పనులను పూర్తిచేసి కృష్ణమ్మను ఒడిసిపట్టే అవకాశం ఉన్నా రెండేండ్లుగా పడావు పెడుతున్నది. కృష్ణా జలాల దోపిడికి కొమ్ముకాస్తున్నది. ప్రాజెక్టు కాల్వల టెండర్ల రద్దు, భీమా నీటి కోటాలో కోతలు, గ్రావిటీని కాదని.. ఎక్కువ ఆయకట్టుకు నీరందించే ప్రణాళికలన్నీ తారుమారు చేశారు. ఆయకట్టు కుదింపులు, తొలగింపులు, చెక్‌డ్యామ్‌ల పేల్చివేతలు యథేచ్ఛగా జరుగుతున్నాయి. ఉన్న ఆయకట్టుకే నీరివ్వలేని జూరాలపై కొడంగల్ లిఫ్ట్ పేరిట అదనపు భారం మోపే అనాలోచిత నిర్ణయాలే ఉదాహరణలు. తెలంగాణ ప్రాజెక్టులకు అనుమతులే లేవని ప్రభుత్వ పెద్దలే కోడై కూస్తూ కుట్రలకు అస్త్రాలు అందించడమే కాంగ్రెస్ సోయిలేని తనానికి దర్పణం. తెలంగాణ దౌర్భాగ్యం. ఇక రాష్ట్రంలో బీజేపీ నేతలదీ అదే తీరు. 'మీ అందరికీ ఒకటే విజ్ఞప్తి.

# ఉప్పు కయ్యల్లో సిరుల సాగు



ఉప్పు అనగానే సాధారణంగా వంటలే గుర్తొస్తాయి. అయితే, పారిశ్రామికంగానూ ఉప్పు వినియోగం పెరుగుతోంది. ఈ క్రమంలో ఇండియా పెద్దమొత్తంలో విదేశాలకు ఉప్పును ఎగుమతి చేస్తోంది. అదే సమయంలో సంబంధిత పరిశ్రమలో పనిచేస్తున్నవారి సంరక్షణకూ పలు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. చైనా, అమెరికాల తరవాత ఉప్పు ఉత్పత్తిలో భారత్ ప్రపంచంలో మూడో స్థానంలో నిలుస్తోంది. 1947లో దేశంలో ఉప్పు ఉత్పత్తి 19 లక్షల టన్నులుంటే, 2022-23 నాటికి అది 3.91 కోట్ల టన్నులకు పెరిగింది. స్వాతంత్ర్యం వచ్చేనాటికి దేశీయ అవసరాలకు యునైటెడ్ కింగ్‌డమ్ నుంచి ఉప్పును దిగుమతి చేసుకునేవాళ్లం. నేడు ఉప్పు ఉత్పత్తిలో ఇండియా స్వయంసమృద్ధి సాధించడమే కాకుండా మిగులు ఉప్పును విదేశాలకు ఎగుమతి చేస్తోంది. 2023-24లో దాదాపు 44 కోట్ల డాలర్ల విలువైన 1.44 కోట్ల టన్నుల ఉప్పును విదేశాలకు పంపించింది. ప్రపంచ ఉప్పు ఎగుమతుల్లో మన వాటా సుమారు పది శాతం. 2030 నాటికి విశ్వవ్యాప్తంగా ఉప్పు మార్కెట్ విలువ 4,860 కోట్ల డాలర్లకు చేరుకుంటుందని అంచనా. ఈ క్రమంలో రాబోయే రోజుల్లో అందివచ్చే ఎగుమతి అవకాశాలను ఇండియా అందిపుచ్చుకోవాలి.

ప్రపంచవ్యాప్తంగా పెరిగిన గిరాకీ

భారత్‌లో సముద్రపు నీరు, ఉప్పునీటి సరస్సులు, భూగర్భ, రాతి నిక్షేపాలు ఉప్పు ఉత్పత్తికి ప్రధాన వనరులు. దేశవ్యాప్తంగా దాదాపు 7.47 లక్షల ఎకరాల్లో ఉప్పు సాగవుతోంది. వేల సంఖ్యలో ఉత్పత్తిదారులున్నారు. దేశీయ ఉప్పు ఉత్పత్తిలో గుజరాత్ 87.4శాతం వాటాతో అగ్రభాగాన నిలుస్తోంది. తమిళనాడు (4.7శాతం), రాజస్థాన్ (6.7శాతం)లు తరవాతి స్థానాల్లో ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిశా, కర్ణాటక, పశ్చిమ్ బెంగాల్, గోవా, హిమాచల్‌ప్రదేశ్, డామన్ దయ్యూలలోనూ ఉప్పు ఉత్పత్తి అవుతోంది. దేశంలో ఏటా మానవ వినియోగానికి సగటున 74 లక్షల టన్నులు, పారిశ్రామిక వినియోగానికి సుమారు 125 లక్షల టన్నుల ఉప్పు అవసరమవుతోంది. పారిశ్రామికంగా పెరిగిన డిమాండు దృష్ట్యా చైనా, జపాన్, ఆగ్నేయ ఆసియా దేశాలకు మన ఉప్పు ఎక్కువగా ఎగుమతి అవుతోంది. మొత్తం వంద దేశాలకు మన ఉప్పు వెళ్తోంది. అయొడైజ్డ్ ఉప్పు, రాతి ఉప్పు, హిమాలయన్ పింక్ సాల్ట్‌లను సహజంగా వంటల్లో వాడతారు. అంతే కాకుండా రసాయన, తోలు, గాజు, ప్లాస్టిక్ పరిశ్రమల్లో, క్లోరిన్, సోడాయాష్, కాస్టిక్ సోడా తయారీలోనూ ఉప్పును వినియోగిస్తారు. రహదారులపై మంచును కరిగించడానికీ ఉప్పు తోడ్పడుతుంది. ఈ క్రమంలో శీతల దేశాలకూ ఉప్పు ఎగుమతి అవుతోంది. ఆక్వా పరిశ్రమలోనూ దాని వినియోగం అధికమైంది. ఆంధ్రప్రదేశ్‌లోని 974 కిలోమీటర్ల తీర ప్రాంతంలో దాదాపు 20 వేల ఉప్పు కొఠారులు ఉన్నాయి. రాష్ట్రంలో ప్రధానంగా నౌపడ, చినగంజాం, ఇస్కపల్లి, కాకినాడ, కృష్ణపట్నం తదితర ప్రాంతాల్లో ఉప్పు ఎక్కువగా ఉత్పత్తి అవుతోంది. జనవరి నుంచి జూన్ వరకు పంటకాలం ఉంటుంది. 'ఆంధ్రప్రదేశ్ ఉప్పుగిన్నె'గా శ్రీకాకుళం జిల్లాలోని నౌపడ ప్రసిద్ధి చెందింది.

సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

ఆంధ్రప్రదేశ్‌తో పాటు దేశవ్యాప్తంగా ఉప్పు పరిశ్రమలో వేలాది మంది ఉపాధి పొందుతున్నారు. అయితే, ఉప్పు కొఠారులకు వెళ్లడానికి సక్రమమైన రహదారులే చాలా చోట్ల కనిపించవు.

# ఒక్క ఏడాదిలోనే ఎన్ని లక్షల ట్రాక్టర్లు అమ్ముడయ్యాయో తెలుసా కంపెనీలతో పాటే దేశానికి లాభమేంటంటే



2025లో గ్రామీణ భారత్‌లో రికార్డు స్థాయిలో ట్రాక్టర్ అమ్మకాలు జరిగాయి, ఇది బలమైన ఆర్థిక వ్యవస్థను సూచిస్తుంది. వ్యవసాయ ఆదాయం పెరగడం, మంచి పంటలు రైతుల కొనుగోలు శక్తిని పెంచాయి. మహీంద్రా వంటి కంపెనీలు అధిక లాభాలు పొందాయి. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.. గ్రామీణ భారత్ గ్రాఫ్ వేగంగా మారుతోంది, దాని ప్రత్యక్ష ప్రభావం ట్రాక్టర్ మార్కెట్‌లో స్పష్టంగా కనిపిస్తుంది. 2025లో రికార్డు స్థాయిలో ట్రాక్టర్ అమ్మకాలు గ్రామీణ ఆర్థిక వ్యవస్థ గతంలో కంటే బలంగా మారుతున్నాయని సూచిస్తున్నాయి. వ్యవసాయ ఆదాయం, మెరుగైన పంటలు, నగదు ప్రవాహం రైతుల విశ్వాసాన్ని పెంచడమే కాకుండా ట్రాక్టర్ కంపెనీలకు, వాటి అనుబంధ స్టాక్‌లకు కూడా ప్రోత్సాహాన్ని అందించాయి. ఖీూణూ డేటా ప్రకారం.. 2025 క్యాలెండర్ సంవత్సరంలో దేశవ్యాప్తంగా సుమారు 9.97 లక్షల ట్రాక్టర్లు అమ్ముడయ్యాయి. ఈ సంఖ్య 2024తో పోలిస్తే 11 శాతానికి పైగా పెరుగుదలను సూచిస్తుంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో పంట పరిస్థితులు మెరుగుపడుతున్న సమయంలో రైతుల కొనుగోలు శక్తి పెరిగిన సమయంలో ఈ అమ్మకాలు జరిగాయి. ట్రాక్టర్లకు డిమాండ్ పెరగడానికి అతిపెద్ద కారణం గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక పరిస్థితి బలోపేతం కావడం. ఖరీఫ్ పంట బాగా ఉండటం, వాతావరణం అనుకూలంగా ఉండటం, జలాశయాల్లో నీరు పుష్కలంగా ఉండటం వల్ల రబీ పంటలు నాటడానికి ప్రోత్సాహం లభించింది. దీనివల్ల రైతులకు నగదు అందింది, పెద్ద వ్యవసాయ పరికరాల కొనుగోలు పెరిగింది. అందుకే ట్రాక్టర్ మార్కెట్లో డిమాండ్ సంవత్సరం చివరి నాటికి మరింత పెరిగింది. మహీంద్రా అండ్ మహీంద్రా ట్రాక్టర్ మార్కెట్లో తన నాయకత్వాన్ని మరింత బలోపేతం చేసుకుంది. 2025లో కంపెనీ అత్యధిక ట్రాక్టర్లను విక్రయించి, దాదాపు 24 శాతం మార్కెట్ వాటాను చేరుకుంది. స్వరాజ్ ట్రాక్టర్లు, ఇంటర్నేషనల్ ట్రాక్టర్లు కూడా అగ్రశ్రేణి ఆటగాళ్లలో ఉన్నాయి. ూాఖీజు, ఎస్కార్ట్స్ కుబోటా, జాన్ డీర్ ఇండియా, ఐషర్ ట్రాక్టర్లు కూడా బలమైన అమ్మకాలను నమోదు చేశాయి.

### స్టాక్ మార్కెట్ కూడా లాభపడుతోంది

ట్రాక్టర్ అమ్మకాలు స్టాక్ మార్కెట్‌లో కూడా ప్రతిబింబిస్తున్నాయి. గ్రామీణ భారతదేశంలో బలమైన ఉనికిని కలిగి ఉన్న కంపెనీల షేర్లపై పెట్టుబడిదారులు ఆసక్తిని పెంచుకున్నారు. బలమైన అమ్మకాలు, మెరుగైన మార్జిన్లు, భవిష్యత్ వృద్ధి అంచనాలు ఈ స్టాక్‌లకు మద్దతు ఇచ్చాయి. గత మూడు నెలల్లో కంపెనీ పనితీరును పరిశీలిస్తే, దాని షేర్లు 6.14 శాతం లాభపడ్డాయి. ప్రస్తుతం కంపెనీ షేర్లు రూ.3,724 వద్ద ట్రేడవుతున్నాయి. ఇంకా గత మూడు నెలల్లో ఐషర్ మోటార్స్ స్టాక్ 8.5 శాతం రాబడిని ఇచ్చింది. ప్రస్తుతం కంపెనీ షేర్లు రూ.7,551 వద్ద ట్రేడవుతున్నాయి.

# నీళ్లు, పాల కంటే పెట్రోల్ వెరీ చీప్.. లీటర్ వాటర్ బాటిల్ ఎంతో తెలిస్తే అవాక్కవడం పక్కా.. ఎక్కడంటే..

ప్రపంచంలోనే అత్యధిక చమురు నిల్వలు ఉన్న దేశం.. కానీ అక్కడ లీటరు పెట్రోల్ కంటే లీటరు తాగునీటి ధర ఐదు రెట్లు ఎక్కువ. ఒకప్పుడు సిరిసంపదలతో తులతూగిన దేశం, నేడు తిండి కోసం చెత్తకుప్పలను వెతుక్కునే స్థితికి ఎలా చేరింది..? అసలు వెనిజులా ఎందుకు కుప్పకూలింది? మదురో పతనం వెనుక ఉన్న అసలు కారణాలేంటి అనేది తెలుసుకుందాం.. ప్రపంచంలోనే అత్యధిక చమురు నిల్వలు కలిగిన దేశం, ఒకప్పుడు లాటిన్ అమెరికాలోనే అత్యంత సంపన్నమైన దేశంగా వెలుగొందిన వెనిజులా నేడు తీవ్ర సంక్షభంలో ఉంది. అధ్యక్షుడు నికోలస్ మదురో అరెస్టుతో ఆ దేశంలో 13 ఏళ్ల సుదీర్ఘ పాలన అకస్మాత్తుగా ముగిసింది. అయితే ఈ రాజకీయ మార్పు వెనుక దశాబ్దాల కాలపు ఆర్థిక విధ్వంసం, ఆకలి కేకలు, అణచివేత దాగి ఉన్నాయి. వెనిజులా ఆర్థిక పరిస్థితి ఎంత దారుణంగా ఉందంటే.. అక్కడ నిత్యావసర వస్తువుల ధరలు సామాన్యుడికి అందనంత ఎత్తులో ఉన్నాయి. ఆశ్చర్యకరంగా.. లీటరు పెట్రోల్ ధర కంటే లీటరు తాగునీటి ధర ఐదు రెట్లు ఎక్కువగా ఉంది.




### రేట్లు ఇలా

**పెట్రోల్ 1 లీటరు రూ. 45.10**
**పాలు 1 లీటరు రూ. 160.60**
**వాటర్ బాలిట్ ఉ రూ. 223.70**
**వంట నూనె ఉ రూ. 315 ఉ 405**

చమురు నిల్వలు పుష్కలంగా ఉన్నా.. అమెరికా ఆంక్షలు, సరఫరా గొలుసు దెబ్బతినడంతో స్వచ్ఛమైన తాగునీరు అక్కడ ఒక విలాసవంతమైన వస్తువుగా మారిపోయింది.

### ఆర్థిక పతనానికి కారణాలేంటి?

నికోలస్ మదురో నాయకత్వంలో వెనిజులా ఆర్థిక వ్యవస్థ కుప్పకూలడానికి ప్రధానంగా మూడు కారణాలు కనిపిస్తున్నాయి: చమురుపై అతిగా ఆధారపడటం: వ్యవసాయం, తయారీ రంగాలను విస్మరించి కేవలం చమురుపైనే దేశం ఆధారపడింది. 2010లో చమురు ధరలు పడిపోవడంతో ఆదాయం ఒక్కసారిగా ఆగిపోయింది. పతనం: ప్రభుత్వ చమురు సంస్థ ూణఖూా రాజకీయీకరణకు గురైంది. నైపుణ్యం లేని విధేయులకు పదవులు ఇవ్వడం, నిర్వహణ లోపం వల్ల ఉత్పత్తి భారీగా క్షణించింది. అధిక ద్రవ్యోల్బణం: ఆదాయం లేక ప్రభుత్వం విచ్చలవిడిగా కరెన్సీని ముద్రించింది. దీనివల్ల బొలివర్ కరెన్సీ విలువ సున్నాకి పడిపోయింది. 2021లో ప్రభుత్వం కరెన్సీ నోట్లపై ఏకంగా ఆరు సున్నాలను తొలగించాల్సి వచ్చింది. ఒక కిలో చికెన్ కొనాలన్నా సంచులతో డబ్బులు తీసుకెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది.

### ఆకలి చావులు ఉ సామూహిక వలసలు

2021 నాటి నివేదికల ప్రకారం.. వెనిజులాలో 94శాతం జనాభా దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నారు. ఆహారం దొరకక ప్రజలు చెత్త కుప్పల్లో వెతుక్కునే దుస్థితి నెలకొంది. ఈ కష్టాలు భరించలేక దాదాపు 60 లక్షల మంది ప్రజలు కొలంబియా, బ్రెజిల్ వంటి పొరుగు దేశాలకు వలస వెళ్ళిపోయారు. ఇది ఆధునిక చరిత్రలోనే అతిపెద్ద మానవతా సంక్షభాలలో ఒకటిగా నిలిచింది.

### వివాదాలు.. అణచివేత

2013లో హ్యూగో చావెజ్ మరణం తర్వాత పగ్గాలు చేపట్టిన మదురో, అధికారాన్ని నిలబెట్టుకోవడానికి ప్రజాస్వామ్య విలువలని తుంగలో తొక్కారనే విమర్శలు ఉన్నాయి. 2018, 2024 ఎన్నికల్లో అక్రమాలు జరిగాయని అంతర్జాతీయ సమాజం మదురో ప్రభుత్వాన్ని గుర్తించడానికి నిరాకరించింది. ప్రతిపక్షలను అణచివేయడం, మీడియాపై ఆంక్షలు విధించడం ఆయన పాలనలో సర్వసాధారణంగా మారాయి. అమెరికా దళాల చేతిలో మదురో చిక్కడంతో వెనిజులాలో ఒక చీకటి అధ్యాయం ముగిసిందని విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే ధ్వంసమైన ఆర్థిక వ్యవస్థను పునర్నిర్మించడం, ప్రజల ఆకలి తీర్చడం ఇప్పుడు రాబోయే నాయకత్వానికి ఉన్న అతిపెద్ద సవాలు.

# దేశ +ఖూ వృద్ధి రేటు అంచనాపై SBI సంచలన రిపోర్ట్..! 2026లో ఎలా ఉంటుందో చెప్పేసింది..!




ప్రభుత్వం కొత్త బేస్ ఇయర్‌ను (2022-23) ఆమోదిస్తే,‾26లో భారతదేశ ఆర్థిక వృద్ధి ప్రస్తుత 7.4 శాతం అంచనాలను మించవచ్చు. ూదీ× ప్రకారం, కొత్త బేస్ ఇయర్‌తో ఇది 7.5 శాతం పైన ఉండవచ్చు. సేవా రంగం ప్రధాన చోదక శక్తిగా నిలుస్తుంది. ప్రభుత్వం కొత్త +ఖూ బేస్ సంవత్సరాన్ని ఆమోదించినప్పుడు, 2026 ఆర్థిక సంవత్సరంలో భారతదేశ ఆర్థిక వృద్ధి ప్రస్తుత అధికారిక అంచనాల కంటే ఎక్కువగా ఉండవచ్చు. ప్రస్తుతం జాతీయ గణాంక కార్యాలయం అంచనా 26కి వాస్తవ +ఖూ వృద్ధి 7.4 శాతంగా ఉంది. ఇదే‾25లో 6.5 శాతంగా ఉంది. అంచనాలు స్థూల విలువ ఆధారిత వృద్ధిని 7.3 శాతంగా అంచనా వేస్తుండగా, నామమాత్రపు +ఖూ వృద్ధిని 8 శాతంగా అంచనా వేస్తున్నాయి. బేస్ ఇయర్‌ను 2022-23కి మార్చిన తర్వాత వృద్ధి వేగం వేగవంతం కావచ్చని ూదీ× అంచనా వేసింది. 26లో +ఖూ వృద్ధి 7.5 శాతానికి దగ్గరగా ఉండవచ్చని, కొత్త బేస్ ఇయర్ ప్రవేశపెట్టిన తర్వాత మరింత పెరిగే అవకాశం ఉందని నివేదిక పేర్కొంది. మరిన్ని డేటా, మార్పులను కలిగి ఉన్న రెండవ ముందస్తు అంచనాను ఫిబ్రవరి 27, 2026న విడుదల చేయనున్నట్లు బ్యాంక్ పేర్కొంది. బేస్ ఇయర్‌లో మార్పు కారణంగా వచ్చిన మార్పులను ఈ అంచనాలు ప్రతిబింబిస్తాయని భావిస్తున్నారు. గత ధోరణులను ప్రస్తావిస్తూ, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (చీూా) +ఖూ వృద్ధి అంచనాల మధ్య వ్యత్యాసం ఎల్లప్పుడూ 20-30 బేసిస్ పాయింట్ల ఇరుకైన పరిధిలో ఉందని నివేదిక పేర్కొంది. ఈ నేపథ్యంలో ప్రకారం.. చీూా ప్రస్తుత వృద్ధి అంచనా 26కి 7.4 శాతం సహేతుకంగా కనిపిస్తుందని, చాలా అంచనాలకు అనుగుణంగా ఉందని పేర్కొంది. ఆదాయ స్థాయిలలో మెరుగుదలలను కూడా నివేదిక హైలైట్ చేసింది, తలసరి జాతీయ ఆదాయం 26లో సంవత్సరానికి రూ.16,025 పెరిగి రూ.247,487కి చేరుకుంటుందని అంచనా వేయబడింది, ఇది వృద్ధి అంచనా వేగాన్ని ప్రతిబింబిస్తుంది. రంగాల వారీగా అంచనాలు వ్యవసాయం, అనుబంధ కార్యకలాపాలలో మందగమనాన్ని సూచిస్తున్నాయి, గత సంవత్సరం 4.6 శాతంతో పోలిస్తే‾26లో వృద్ధి 3.1 శాతంగా అంచనా వేయబడింది. సేవల రంగం మొత్తం వృద్ధిని నడిపిస్తుందని అంచనా వేయబడింది, 26లో వృద్ధి 9.1 శాతంగా అంచనా వేయబడింది, ఇది గత సంవత్సరం 7.2 శాతం కంటే గణనీయంగా ఎక్కువ.

# 75 శాతం సంపద సమాజానికే..! కొడుకు మరణంతో వేదాంత గ్రూప్ అధినేత సంచలన నిర్ణయం!



వేదాంత గ్రూప్ ఛైర్మన్ అనిల్ అగర్వాల్ కుమారుడు అగ్నివేష్ అగర్వాల్ 49 ఏళ్ల వయస్సులో కన్నుమూశారు. స్కీయింగ్ ప్రమాదం తర్వాత కోలుకుంటుండగా గుండెపోటు రావడంతో ఆయన మరణించారు. అనిల్ అగర్వాల్ ఈ విషాద వార్తను పంచుకుంటూ, తన 75 శాతం సంపదను సమాజ సేవకు అంకితం చేస్తానని ప్రకటించారు. వేదాంత గ్రూప్ ఛైర్మన్ అనిల్ అగర్వాల్ కుమారుడు అగ్నివేష్ కన్నుమూసిన విషయం తెలిసిందే. అనిల్ అగర్వాల్ స్వయంగా తన కొడుకు మరణ వార్తను పంచుకున్నారు. ఒక పోస్ట్‌లో నా ప్రియమైన కుమారుడు అగ్నివేష్ చాలా త్వరగా మమ్మల్ని విడిచిపెట్టాడు. అతనికి కేవలం 49 సంవత్సరాలే, ఆరోగ్యంగా, జీవితం, కలలతో నిండి ఉంది. యునైటెడ్ స్టేట్స్‌లో స్కీయింగ్ ప్రమాదం తర్వాత న్యూయార్క్‌లోని మౌంట్ సినాయ్ ఆసుపత్రిలో కోలుకుంటూ ఉండగా గుండెపోటు రావడంతో అగ్నివేష్ మరణించినట్లు ఆయన తెలిపారు.

### 75 శాతం సంపాదన సమాజానికి..

ఏ బిడ్డ ఆకలితో నిద్రపోకూడదని, ఏ బిడ్డ విద్యకు దూరం కాకూడదని, ప్రతి స్త్రీ తన కాళ్లపై నిలబడాలని, దేశంలోని ప్రతి యువతకు అర్థవంతమైన పని ఉండాలని మేం కలలు కన్నాం. మనం సంపాదించే ప్రతిదానిలో 75 శాతం కంటే ఎక్కువ సమాజానికి ఇస్తామని నేను హామీ ఇచ్చాను. ఈ రోజు నేను ఆ వాగ్దానాన్ని పునరుద్ఘాటిస్తున్నాను అని అనిల్ అగర్వాల్ అన్నారు. అనిల్ అగర్వాల్‌కు అగ్నివేశ్‌తో పాటు కుమార్తె ప్రియ ఉన్నారు. ఆమె వేదాంతా లిమిటెడ్ బోర్డు మెంబర్. హిందుస్థాన్ జింక్ లిమిటెడ్‌కు ఛైర్‌పర్సన్‌గా వ్యవహరిస్తున్నారు. వేదాంతా అనుబంధ సంస్థ తల్వండి సోబో పవర్ లిమిటెడ్‌కు అగ్నివేశ్ ఛైర్మన్. అనిల్ అగర్వాల్ నికర సంపద 330 కోట్ల డాలర్లు.

# 2026-27 బడ్జెట్‌కు డేట్ ఫిక్స్! ఈ సారి బడ్జెట్‌తో చరిత్ర సృష్టించనున్న ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్




2026-27 కేంద్ర బడ్జెట్ తేదీలు ఖరారయ్యాయి. ఫిబ్రవరి 1న లోక్‌సభలో ప్రవేశపెడతారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ రికార్డు స్థాయిలో తొమ్మిదోసారి బడ్జెట్‌ను సమర్పిస్తారు. జనవరి 28న రాష్ట్రపతి ప్రసంగంతో పార్లమెంటు సమావేశాలు మొదలవుతాయి. ఈ బడ్జెట్‌లో బీమా రంగం గురించి కీలక అంశాలు ఉండొచ్చు. 2026ఉ27 ఆర్థిక సంవత్సరానికి కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టడానికి డేట్ ఫిక్స్ అయింది. వచ్చే నెల అంటే ఫిబ్రవరి 1న బడ్జెట్‌ను లోక్‌సభలో ప్రవేశపెట్టనున్నారు. జనవరి 29న ఆర్థిక సర్వేను ప్రవేశపెట్టనున్నారు. ఈ బడ్జెట్‌తో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ రికార్డు స్థాయిలో తొమ్మిదోసారి కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. జనవరి 28న సెంట్రల్ హాల్‌లో ఉభయ సభల సంయుక్త సమావేశాన్ని ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగించడంతో పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు ప్రారంభమవుతాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, ఇతర అగ్ర మంత్రులు, పార్లమెంటు సభ్యులు రాష్ట్రపతి ప్రసంగానికి హాజరు కానున్నారు. ఆదివారం కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం ఇది రెండోసారి మాత్రమే. గతంలో ఫిబ్రవరి 28, 1999న అప్పటి ఆర్థిక మంత్రి యశ్వంత్ సిన్హా 1999ఉ2000 సంవత్సరానికి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు.

### బీమా రంగం..

2026 కేంద్ర బడ్జెట్ దగ్గర పడుతున్న కొద్దీ బీమా రంగం కూడా అధిక కేటాయింపులు లేదా పన్ను ప్రోత్సాహకాలు వంటి స్వల్పకాలిక చర్యలకు మించి తన అంచనాలను మారుస్తోంది. దీర్ఘకాలిక వృద్ధిని నడిపించే నిర్మాణాత్మక సంస్కరణల కోసం చూస్తోంది. బీమా వ్యాప్తిని విస్తరించడం, పదవీ విరమణ భద్రతను బలోపేతం చేయడం, అన్ని విభాగాలలో రిస్క్ రక్షణను మెరుగుపరచడంపై ప్రభుత్వం తీసుకుంటున్న వైఖరిని పరిశ్రమ వాటాదారులు ఆసక్తిగా గమనిస్తున్నారు.

# పండగ వేళ అందనంత స్థాయికి నాటుకోడి ధరలు.. కేజీ ఎంతో తెలిస్తే షాక్.. రూ.వేలు ఖర్చు పెట్టాల్సిందే



చికెన్ ధరలు తగ్గనంటున్నాయి. ఇప్పటికే బాయిలర్ చికెన్ ధరలు ఆమాంతం పెరిగాయి. కేజీ చికెన్ ధర రూ.320 వరకు పెరిగాయి. వీటికి పోటీగా నాటుకోళ్ల ధరలు కూడా ఆకాశాన్నంటున్నాయి. పండుగ వేళ ఏకంగా కేజీ నాటుకోడి రూ.2,500 వరకు పెరిగింది. సంక్రాంతి పండుగ వస్తుండటంతో తెలుగు రాష్ట్రాల్లో నాటుగోళ్లకు ఫుల్ డిమాండ్ పెరిగింది. పండుగ సందర్భంగా ప్రజలు మాంసం ఎక్కువ తింటూ ఉంటారు. బాయిలర్ చికెన్ కంటే నాటుకోడి చికెన్ తినేందుకు ఆసక్తి చూపిస్తారు. అలాగే పండుగ సందర్భంగా కనుమ రోజు గ్రామ దేవతలకు నాటుకోళ్లను మొక్కులుగా చెల్లిస్తారు. అలాగే ఇంటికొచ్చే అతిథులకు నాటుకోళ్లతో రకరకాల వంటకలు వడ్డిస్తారు. దీంతో ప్రతీసారి సంక్రాంతి పండుగ సమయంలో నాటుకోళ్లకు బాగా డిమాండ్ ఉండటంతో వీటి ధరలు విపరీతంగా పెరుగుతూ ఉంటాయి. సాధారణ రోజుల్లో కేజీ రూ.వెయ్యి ఉండే నాటుకోడి ధర.. పండుగ సమయాల్లో రూ.వెయ్యి నుంచి రూ.1500 వరకు ఉంటుంది. ఈ సారి చికెన్ రేట్లు పెరగడం, నాటుకోళ్లను పెంచేవారు గ్రామాల్లో తగ్గిపోవడంతో వీటి ధర మరింతగా పెరిగింది.

### కేజీ నాటుకోడి రూ.2 వేలు

ప్రస్తుతం సంక్రాంతి డిమాండ్ దృష్ట్యా కేజీ నాటుకోడి ధర రూ.2 వేల నుంచి రూ.2,500 వరకు పలుకుతోంది. నాటుకోళ్లను పెంచేవాళ్లు తగ్గిపోవడంతో వీటి ఉత్పత్తి తగ్గిపోయింది. దీని వల్ల డిమాండ్ ఎక్కువగా ఉండటంతో నాటుకోళ్ల ధర భారీగా పలుకుతోంది. కేజీ మటన్ రూ.800 పలుకుతుండగా.. దానికి మించి నాటుకోళ్ల ధర ఉండటం విశేషం. పండక్కి నాటుకోడి మాంసం తినడం ఒక సంప్రదాయంగా భావిస్తారు. ఇక గ్రామాల్లోనే కాదు పట్టణాల్లో కూడా నాటుకోడి ధరలు పెరిగాయి. కేజీ రూ.వెయ్యి వరకు చేరుకుంది. గ్రామాల్లో నాటుకోళ్లు దొరక్కపోవడంతో ఎక్కడ దొరుకుతాయో అని తెలిసినవారిని ఆరా తీస్తున్నారు. పుంజు కంటే పెట్టలను కొనుగోలు చేసేందుకు పోటీ పడుతున్నారు.

### వైరస్ ప్రభావంతో ఎఫెక్ట్

ఇటీవల కోళ్లు వైరస్ బారిన పడి మరణిస్తున్నాయి. నాటుకోళ్లకు కూడా ఈ వైరస్‌లు సోకి మృత్యువాత పడుతున్నాయి. దీంతో పల్లెల్లో కోళ్లను పెంచేందుకు ఎవరూ ఆసక్తి చూపడం లేదు. దీని వల్ల కూడా వాటి రేట్లు పెరుగుతున్నాయి. అటు పండుగ కారణంగా సరఫరా ఎక్కువగా ఉండటంతో బాయిలర్ చికెన్ ధరలు కూడా పెరుగుతున్నాయి. ప్రస్తుతం కేజీ స్కిన్‌లెస్ ధర రూ.320గా ఉంది. పండుగ సమయాల్లో రూ.350 వరకు కూడా చేరుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# 5 స్టాక్స్‌తో రూ. 4 కోట్లు..! ఉద్యోగంతో పన్లేదిక.. దెబ్బకు తలరాతే మారుతుంది..



స్టాక్ మార్కెట్‌లో ఎక్కువగా నష్టాలే వస్తాయి. అస్సలు దాని జోలికి వెళ్లకపోవడమే మంచిదని అంటుంటారు. అయితే 90 శాతం మంది నష్టపోవడానికి ట్రేడింగ్ వర్సెస్ ఇన్వెస్టింగ్‌పై అవగాహన లేకపోవడం, మల్టీబ్యాగర్ స్టాక్స్‌ను గుర్తించడం, స్టాప్ లాస్ మరవడం లాంటివి ప్రధాన కారణాలు.. స్టాక్ మార్కెట్ అంటేనే చాలామందికి డబ్బు పోతుందనే భయం ఉంటుంది. అయితే లక్ష రూపాయలతో స్టాక్ మార్కెట్‌లో ఇన్వెస్ట్‌మెంట్ మొదలుపెట్టి.. సరైన అవగాహనతో లక్షలు, కోట్లు సంపాదించవచ్చునని బిజినెస్ నిపుణులు అంటున్నారు. స్టాక్ మార్కెట్‌లో 90 శాతం మంది డబ్బు కోల్పోవడం వెనుక చాలా కారణాలు ఉన్నాయి. మార్కెట్‌ను సరిగ్గా అర్థం చేసుకోకపోవడం, సరైన జ్ఞానం లేకపోవడం ఇందుకు ప్రధాన కారణాలని బిజినెస్ నిపుణుడు గణేష్ కుమార్ అట్లూరి అన్నాడు. స్టాక్ మార్కెట్ అంటే వ్యాపారంపై వ్యాపారం చేయడమని, కంపెనీల వ్యాపారాన్ని మనం అర్థం చేసుకోవాలని సూచించాడు. చాలామంది పెట్టుబడిదారులు దీర్ఘకాలిక ఆలోచనతో వచ్చినా, తక్కువ సమయంలోనే రోజువారీ ట్రేడింగ్‌కు మారి భావోద్వేగాలకు లోనవుతారని వివరించాడు. స్టాక్ మార్కెట్‌లో దీర్ఘకాలిక పెట్టుబడులు చాలా ఎక్కువగా ఉంటాయని.. మీరు ఏ పొలిటికల్ లీడర్ లేదా పలువురు సెలబ్రిటీల పోర్ట్‌ఫోలియోలు చూసినా.. అలాగే ఏస్ ఇన్వెస్టర్లను గమనించినా.. వారంతా ఇప్పుడు ధనవంతులుగా మారారు. 20-30 సంవత్సరాల క్రితం కొన్న స్టాక్స్‌ను అట్టిపెట్టుకోవడం ద్వారా ఈ సంపదను సంపాదించారని చెప్పుకొచ్చాడు. ఎణఖీజ బ్యాంక్, ఇన్ఫోసిస్, ఎజూ, టైటాన్, రిలయన్స్, బజాజ్ ఫైనాన్స్, విప్రో లాంటి స్టాక్స్ కూడా ఒకప్పుడు తక్కువ ధరలో ఉండి, కాలక్రమేణా భారీగా పెరిగాయని చెప్పాడు. స్టాక్ కొనే ముందు, ఆ కంపెనీ, అది పనిచేసే రంగం వృద్ధి సామర్థ్యాన్ని అర్థం చేసుకోవాలని సూచించాడు. బ్యాంకింగ్ రంగం వంటి పెద్ద సెక్టార్లలో వృద్ధికి ఎక్కువ అవకాశం ఉంటుందని అన్నాడు. కోవిడ్ సమయంలో తన కుమార్తె డీమ్యాట్ ఖాతాలోని రూ. 2.75 లక్షల విలువైన స్టాక్స్‌ను(డిక్సన్ టెక్నాలజీస్, లారస్ ల్యాబ్స్ లాంటివి) అమ్మేయడంతో ఇప్పుడు రూ. 75 లక్షల విలువైన పోర్ట్‌ఫోలియోను కోల్పోయానని అతడు తెలిపాడు. మంచి స్టాక్స్‌ను కొన్నప్పుడు పానిక్ అవ్వకూడదనేది కచ్చితంగా నేర్చుకోవాల్సిన పాఠం అని చెప్పుకొచ్చాడు.

# ఫ్యామిలీతో కలిసి అస్సలు చూడలేం రా బాబూ.. 8 ఏళ్ల క్రితం అట్టర్ ఫ్లాప్.. ఇప్పుడు ఓటీటీలో ట్రెండింగ్..




8 సంవత్సరాల క్రితం విడుదలైన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ డిజాస్టర్ అయ్యింది. ×వీణఎ రేటింగ్ 2.2. చాలా బోల్డ్ సన్నివేశాలు ఉన్నాయి. ఇది ఇప్పుడు ఓటీటీలో ట్రెండింగ్?లో ఉంది. ప్రస్తుతం ఈ మూవీకి విపరీతమైన రెస్పాన్స్ వస్తుంది. అంతేకాదండోయ్.. ఫ్యామిలీతో కలిసి ఈ సినిమాను అస్సలు చూడలేం. గత కొన్ని సంవత్సరాలుగా ప్రేక్షకుల విషయంలో భారీ మార్పు వచ్చింది. గతంలో కొన్ని సినిమాల విజయం లేదా వైఫల్యం బాక్సాఫీస్ వద్ద మాత్రమే నిర్ణయించబడేది, కానీ ఇప్పుడు ఓటీటీ ప్లాట్?ఫారమ్?లు చాలా ఫ్లాప్ చిత్రాలకు రెండవ జీవితాన్ని ఇస్తున్నాయి. అంటే.. అప్పట్లో థియేటర్లలో అట్టర్ ఫ్లాప్ అయిన సినిమాలు.. ఇప్పుడు ఓటీటీలో దూసుకుపోతున్నాయి. రోజు రోజుకీ అడియన్స్ సినిమాలు చూసే విధానం మారుతుంది. ఇప్పుడు మనం మాట్లాడుకుంటున్న ఓ సినిమా దాదాపు 8 సంవత్సరాల క్రితం విడుదలైంది. భారీ అంచనాల మధ్య విడుదలై చివరకు అట్టర్ ఫ్లాప్ అయ్యింది. కానీ ఇప్పుడు అదే సినిమా ఓటీటీలో తెగ దూసుకుపోతుంది. ఆ మూవీ పేరు దీూ పాస్ 2. 2017లో విడుదలైన ఈ మూవీ పరాజయం పాలైంది. కానీ అది ఇప్పుడు ఓటీటీలో ట్రెండింగ్?లో ఉంది. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద కేవలం 99 లక్షలు మాత్రమే వసూలు చేసింది. ఈ సినిమా బడ్జెట్ దాదాపు 5 కోట్లు. ఈ సినిమాలో చాలా బోల్డ్ సన్నివేశాలు ఉన్నప్పటికీ, ఈ సినిమా పరాజయం పాలైంది. ఈ సినిమా ×వీణఎ రేటింగ్ 2.2. పొందింది. ఇందులో కృతికా సచ్?దేవా, సతీష్ సారథి సషో, సంఘమిత్ర హితైషి , ఇంద్రానిల్ సేన్?గుప్తా ప్రధాన పాత్రల్లో నటించారు. ఈ సినిమా కథ సున్నితమైనదే అయినప్పటికీ, విడుదలైన తర్వాత ప్రేక్షకుల నుండి పెద్దగా స్పందన రాలేదు. థియేటర్లలో భారీ డిజాస్టర్?గా నిలిచిన ఈ చిత్రం ఇప్పుడు ఓటీటీలో సంచలనం సృష్టిస్తోంది. 'దీూ పాస్ 2' ఇటీవల జియో హాట్?స్టార్?లో విడుదలైంది. ప్రస్తుతం చిత్రానికి విపరీతమైన రెస్పాన్స్ వస్తుంది. అలాగే ప్రస్తుతం టాప్ 10 ట్రెండింగ్ జాబితాలో 7వ స్థానంలో ఉంది.

# వరుస హత్యలతో ఊరు వల్లకాడు.. ఓటీటీలో కాంతార, శంభాల లాంటి సినిమా.. అద్దిరిపోయే ట్విస్టులు



ఆ మధ్యన వచ్చిన కాంతార, కాంతార ఛాప్టర్ 1, శంభాల సినిమాలు ఎంత పెద్ద హిట్ అయ్యాయో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఇప్పుడు అలాంటి ఒక మూవీనే ఓటీటీలో ట్రెండ్ అవుతోంది. జానపద కథల నేపథ్యానికి హారర్, థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ జోడించి ఈ మూవీని రూపొందించారు. అయినా, ఓటీటీలైనా ఇప్పుడు డివోషనల్ అండ్ హారర్ మూవీస్ దే హవా. ఆ మధ్యన వచ్చిన కాంతారా సిరీస్ సినిమాలు కానీ , ఇటీవల తెలుగులో వచ్చిన శంభాల సినిమా ఆడియెన్స్ ను బాగా ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా ఇటీవల వచ్చిన శంభాల సినిమాలోని . గ్రామీణ నేపథ్యం, దట్టమైన అడవులతో కూడిన విజువల్స్ ఓటీటీ ఆడియెన్స్ కు మంచి థ్రిల్లింగ్ అందించాయి. ఇప్పుడు అలాంటి ఓ హారర్ థ్రిల్లర్ సినిమానే ఓటీటీలో ఉంది. ఈ సినిమా గతేడాది థియేటర్లలో విడుదలై మంచి విజయం సాధించింది. బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లను రాబట్టింది. హారర్, థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ పుష్కలంగా ఉండడంతో ఈ మూవీ ఆడియెన్స్ కు మంచి థ్రిల్ అందించింది. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. కర్ణాటకలోని కొల్లూరు అనే ఒక గ్రామం చుట్టూ ఈ మూవీ తిరుగుతుంది. అక్కడ ఏటా 'కోన' అనే పేరిట ఒక ఆచారం జరుగుతుంటుంది. ఈ ఆచారంలో భాగంగా అక్కడి ప్రజలు ఒక దున్నపోతును బలి ఇస్తుంటారు. గ్రామంలో దుష్టశక్తులు ప్రవేశించకుండా ఉండేందుకు ఏటా కచ్చితంగా ఇలా దున్నపోతును బలి ఇవ్వాలని ఆ గ్రామస్తులు గట్టిగా నమ్ముతుంటారు. అయితే ఒకానొక సందర్భంలో ఊరిలో ఈ కోన ఆచారం ఆగిపోతుంది. దీంతో గ్రామంలో భయంకరమైన సంఘటనలు జరుగుతాయి. వరుస హత్యలు గ్రామాన్ని అతలాకుతలం చేస్తాయి. మరి ఈ హత్యలు ఆగాయా? లేదా? అసలు ఈ హత్యలకు కారణమేంటి? ఎవరు చేస్తున్నారు? అన్నప్రశ్నలకు సమాధానాలు తెలుసుకోవాలంటే ఈ సినిమా చూడాల్సిందే. హారర్, థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ తో పాటు అంతర్లీనంగా కామెడీ కూడా ఉండే ఈ సూపర్ హిట్ సినిమా పేరు కోన. ఇదొక కన్నడ సినిమా. హరి కృష్ణ తెరకెక్కించిన ఈ మూవీలో కోమల్ కుమార్, తనీషా కుప్పండ, నమ్రత గౌడ మరియు విజయ్ చెందూర్ ప్రధాన పాత్రలు పోషించారు. గతేడాది అక్టోబర్ 31న థియేటర్లలో విడుదలైన ఈ సినిమా సూపర్ హిట్ గా నిలిచింది. ఇటీవలే ఓటీటీ స్ట్రీమింగ్ కు వచ్చింది. ప్రస్తుతం ఈ మూవీ జీ5తో పాటు ాాఅతీవశ్రీ శరతీముఎ ాశ్రీుఎ ఓటీటీ ప్లాట్ ఫామ్స్ లో అందుబాటులో ఉంది. తెలుగు వెర్షన్ లేదు కానీ ఇంగ్లిష్ సబ్ టైటిల్స్ తో మూవీని ఎంజాయ్ చేయవచ్చు. మంచి హారర్ థ్రిల్లర్ మూవీ చూడాలనుకునేవారికి కోన సినిమా ఒక మంచి ఛాయిస్ అని చెప్పవచ్చు.



# రణబాలిగా విజయ్ దేవరకొండ.. గూస్ బంప్స్ తెప్పించేలా గ్లింప్స్.. అదిరిపోయింది..

టాలీవుడ్ రౌడీ హీరో విజయ్ దేవరకొండ ఫాలోయింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఇటీవలే కింగ్డమ్ సినిమాతో అడియన్స్ ముందుకు వచ్చిన విజయ్.. ఇప్పుడు తన నెక్స్ట్ ప్రాజెక్ట్స్ విషయంలో బిజీగా ఉన్నారు. ఇప్పుడు రణబాలి సినిమాలో నటిస్తున్నారు. తాజాగా ఈ మూవీ గ్లింప్స్ విడుదలైంది. ఇంతకీ ఈ సినిమా విషయాలు ఏంటో తెలుసుకుందామా. రౌడీ హీరో విజయ్ దేవరకొండ క్రేజ్ గురించి తెలిసిందే. అర్జున్ రెడ్డి, గీత గోవిందం వంటి సూపర్ హిట్ చిత్రాలతో భారీ ఫాలోయింగ్ సంపాదించుకున్నారు. ఆ తర్వాత విభిన్న కంటెంట్ చిత్రాలతో అలరించారు. విజయ్ దేవరకొండ యాక్టింగ్, స్టైల్ మేనరిజంకు అడియన్స్ ఫిదా అయ్యారు. ఇప్పుడు ఫ్యాన్స్ విజయ్ దేవరకొండకు హిట్టిచ్చే మూవీ కోసం వెయిట్ చేస్తున్నారు. తాజాగా రెండు సినిమాలతో అడియన్స్ ముందుకు రాబోతున్నారు. ప్రస్తుతం విజయ్ నటిస్తోన్న లేటెస్ట్ మూవీ రణబాలి. డైరెక్టర్ రాహుల్ సాంకృత్యాన్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఇన్నాళ్లు వీడీ 14 వర్కింగ్ టైటిల్ తో రూపొందించగా.. ఇప్పుడు రిపబ్లిక్ డే సందర్భంగా ఈ సినిమా టైటిల్ గ్లింప్స్ షేర్ చేశారు మేకర్స్. ఈ సినిమాకు రణబాలి పేరును ఫిక్స్ చేశారు. టైటిల్ రివీల్ చేస్తూ ఓ కాన్సెప్ట్ వీడియోను విడుదల చేశారు. 1878లో జరిగిన కథను ఇందులో చూపించనున్నారు. బ్రిటిష్ వారు భారతీయులను ఎంతగా చిత్రహింసలు పెట్టారు.. కనీసం భోజనం లేకుండా ఎలా దోచుకున్నారు అనేది ఇందులో చూపించారు. స్వాతంత్ర్య ఉద్యమానికి ముందు జరిగిన చీకటి రహస్యాలను.. చరిత్రలో లేని రహస్యాలను ఆవిష్కరించే ప్రయత్నం చేస్తున్నారు. ఇందులో రణబాలిగా విజయ్.. జయమ్మగా రష్మిక మందన్నా కనిపించనున్నారు. ఇప్పుడు గ్లింప్స్ లో చివరగా గుర్రంపై స్వారీ చేస్తూ ఓ బ్రిటీష్ అధికారిని లాక్కుంటూ విజయ్ రైలు పట్టాలపై నుంచి విజయ్ ఎంట్రీ ఇచ్చిన తీరు మాత్రం వేరేలెవల్. మొత్తానికి ఈ సినిమాలో విజయ్ దేవరకొండ నటవిశ్వరూపం చూపించనున్నట్లు తెలుస్తోంది. ఈ చిత్రాన్ని ఈ ఏడాది సెప్టెంబర్ 11న ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నారు.

# మెగాస్టార్ 'మన శంకర వరప్రసాద్ గారు' రూ.350 కోట్ల జర్నీ చూశారా? వీడియో అద్దిరిపోయిందంతే




మెగాస్టార్ చిరంజీవి, అనిల్ రావిపూడి కాంబినేషన్?లో వచ్చిన సినిమా 'మన శంకర వరప్రసాద్ గారు'. సంక్రాంతికి రిలీజైన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద రికార్డుల సునామీ సృష్టిస్తోంది. ఈ మెగా మూవీ ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా రూ. 350 కోట్ల గ్రాస్ వసూళ్లను సాధించి ఆల్ టైమ్ ఇండస్ట్రీ రికార్డు సృష్టించింది. ఈ నేపథ్యంలో చిత్ర బృందం ఒక స్పెషల్ వీడియోను రిలీజ్ చేసింది. మెగాస్టార్ చిరంజీవి హీరోగా నటించిన లేటెస్ట్ సినిమా 'మన శంకర వరప్రసాద్ గారు'. సంక్రాంతి కానుకగా జనవరి 12న రిలీజైన ఈ సినిమా బాక్సాఫీస్ రికార్డులను బద్దలు కొడుతోంది. రిలీజై సుమారు రెండు వారాలు గడుస్తున్నప్పటికీ ఈ మెగా మూవీకి భారీ కలెక్షన్లు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఆదివారం (జనవరి 25) మన శంకరవరప్రసాద్ ఆల్ టైమ్ ఇండస్ట్రీ హిట్ సక్సెస్ సెలబ్రేషన్స్ పేరుతో సక్సెస్ మీట్ కూడా నిర్వహించింది చిత్ర బృందం. కాగా 'మన శంకర వరప్రసాద్? గారు' సినిమా ఫస్ట్ వీక్ లోనే రూ.292 కోట్ల గ్రాస్ వసూలు చేసినట్లు చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. అయితే ఆ తర్వాత మరో కలెక్షన్ పోస్టర్ రాలేదు. రీజనల్ సినిమాల్లో ఆల్ టైమ్ ఇండస్ట్రీ హిట్ అని చెప్పారు కానీ.. ఎన్ని కోట్లు కలెక్ట్ చేసిందనేది వెల్లడించలేదు. ఈ క్రమంలో 14 రోజుల కలెక్షన్స్ ను అధికారికంగా అనౌన్స్ చేసింది. 'మన శంకర వరప్రసాద్ గారు ప్రపంచ వ్యాప్తంగా రూ.350 కోట్లకు పైగా వసూళ్లు వచ్చినట్లు తెలిపింది. ఈ సందర్భంగా ఓ స్పెషల్ వీడియోని కూడా రిలీజ్ చేసింది. ఇందులో సినిమా ప్రారంభం నుంచి థియేటర్లలో విడుదలై వరకు బ్లాక్ బస్టర్ సక్సెస్ సాధించడం వరకూ జరిగిన మధుర జ్ఞాపకాలను చూపించారు సుమారు 7 నిమిషాల 30 సెకండ్ల నిడివితో రూపొందించిన ఈ వీడియోలో టైటిల్ అనౌన్స్ మెంట్స్, ఫస్ట్ లుక్, నయనతార ప్రమోషన్స్, సాంగ్స్ లాంచ్ ఈవెంట్స్, ప్రెస్ మీట్స్, చిరంజీవి, వెంకటేష్ ల ప్రచారం.. ఇలా సినిమాకు సంబంధించిన స్పెషల్? మూమెంట్స్? ను పొందుపరిచారు. ఇక వీడియో చివర్లో ఈ సినిమా ఆల్ టైం ఇండస్ట్రీ హిట్ రికార్డ్ క్రియేట్ చేసిందని పేర్కొంటూ రూ.350 కోట్ల కలెక్షన్ పోస్టర్ ను పంచుకున్నారు. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట వైరల్ గా మారింది. షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్?టైన్?మెంట్స్ బ్యానర్?లపై సాహు గారపాటి, సుస్మిత కొణిదెల సంయుక్తంగా మన శంకరవరప్రసాద్ గారు సినిమాను నిర్మించారు. చిరంజీవికి జోడిగా లేడీ సూపర్ స్టార్ నయనతార నటించింది. అలాగే విక్టరీ వెంకటేష్ స్పెషల్ క్యామియో రోల్ లో అదరగొట్టగా క్యాథరీన్ థెరీసా, అభినవ్ గోమఠం, జరీనా వాహబ్, సచిన్ ఖేడ్కర్, హర్షవర్ధన్ ఇలా చాలా మంది స్టార్స్ ఈ మూవీలో వివిధ పాత్రలు పోషించారు. ఇక భీమ్స్ అందించిన పాటలు మెగాభిమానులను ఉర్రూతలూగిస్తున్నాయి.

# ఆ సినిమా తర్వాతే నా లైఫ్ మారిపోయింది.. ఎక్కువ పారితోషికం వచ్చింది.. ఆఫర్స్ క్యూ కట్టాయి.. నటుడు అజయ్



టాలీవుడ్ ఇండస్ట్రీలో విలన్ గా, నటుడిగా మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు అజయ్. కొన్నాళ్లపాటు విలన్ పాత్రలతో భయపెట్టిన అజయ్.. ఆ తర్వాత తన కామెడీ టైమింగ్ తో ప్రేక్షకులను నవ్వించాడు. ప్రస్తుతం వరుస సినిమా అవకాశాలతో బిజీగా ఉంటున్నారు. ఇటీవల తన సినీప్రయాణంపై ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. టాలీవుడ్ నటుడు అజయ్ గురించి ప్రత్యేకంగా పరిచయం చెప్పక్కర్లేదు. తెలుగు సినిమాల్లో నటుడిగా, విలన్ గా ఎన్నో వైవిధ్యమైన పాత్రలు పోషించి తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. అటు భయంకరమైన విలన్ గా నటిస్తూనే.. ఇటు తన కామెడీ టైమింగ్ తో ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించారు. ఇప్పుడు చేతినిండా సినిమాలతో బిజీగా ఉంటున్నారు. అయితే మాస్ మహరాజా రవితేజ నటించిన విక్రమార్కుడు సినిమా తన జీవితాన్ని మార్చేసిందని ఇటీవల ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. విక్రమార్కుడు సినిమా భారీ విజయం సాధించిన తర్వాత తనకు మరిన్ని అవకాశాలు వచ్చాయని అన్నారు. ఆ మూవీ విడుదలైన తర్వాత తనకు నాలుగైదేళ్లు భారీగానే పారితోషికాలు ఇచ్చారని గుర్తుచేసుకున్నారు. బయటి ఉద్యోగాలతో పోలిస్తే సినీరంగంలో విజయం సాధిస్తే రాత్రికి రాత్రే భారీగా సంపాదించవచ్చని తాను భావించానని అన్నారు. సినీరంగంలో నిలదొక్కుకోవాలంటే సహనం, ఓపిక అవసరమని అన్నారు. మొదటి పదేళ్లు ఎలాంటి ఫలితాలు కనిపించకపోవచ్చని.. కానీ విజయం సాధించే శాతం చాలా తక్కువగా ఉంటుందని అన్నారు. బయట ఉన్నవాళ్లకు కోట్ల పారితోషికాలు ఎక్కువగా అనిపించినా.. సినిమా కోసం పడే కష్టాలు, పోరాటాలు, సహనం, ఎదురుచూపులు, అలాగే విఫలమైతే ఎదురయ్యే పరిస్థితులు వారికి కనిపించవని అజయ్ అన్నారు. తన కెరీర్ మలుపు తిప్పిన సినిమా విక్రమార్కుడు అని.. ఆ మూవీ తనకు పేరు తెచ్చిపెట్టిందని అన్నారు. ఆ సినిమా తర్వాత తనకు దాదాపు పది నుంచి ఇరవై వరకు అవకాశాలు వచ్చాయని అన్నారు. లక్ష్మీ కళ్యాణం, ఆర్య 2, ఇష్క్, బృందావనం సినిమాలలోని పాత్రలు తనకు ఇష్టమని వెల్లడించారు.

# క్లైమాక్స్ చెప్పగానే నవ్వేశారు కట్ చేస్తే సినిమా బ్లాక్ బస్టర్ హిట్ డైరెక్టర్ కామెంట్స్



సాధారణంగా ఒక్కో సినిమా క్లైమాక్స్ ఒక్కోలా ఉంటుంది. కొన్ని సందర్భాల్లో క్లైమాక్స్ మీదనే సినిమా రిజల్ట్ ఆధారపడి ఉంటుంది. ఎమోషనల్ సీన్స్ తో సినిమా పూర్తి కావడం.. లేదా సంతోష క్షణాలతో ఎండ్ కావడం చేస్తూంటాం. కానీ ఒక సినిమా క్లైమాక్స్ ప్రేక్షకులను కన్నీళ్లు పెట్టించింది. అయినా ఆ మూవీ మాత్రం బ్లాక్ బస్టర్ హిట్ అయ్యింది. టాలీవుడ్ చిత్రపరిశ్రమలో ఎన్నో ప్రేమకథలు సక్సెస్ అయ్యాయి. అలాగే థియేటర్లలో మరెన్నో బ్రేకప్ స్టోరీలు ప్రేక్షకులను కంటతడి పెట్టించాయి. కానీ ఓ సినిమా క్లైమాక్స్ మాత్రం ప్రేక్షకులను గుక్కపెట్టి ఏడ్చేలా చేసింది. తాము ఎంతో ఇష్టపడే హీరో మరణించే సీన్ చూసి ప్రతి ఒక్కరి గుండె తరుక్కుపోయింది. అయినప్పటికీ సినిమా మాత్రం బ్లాక్ బస్టర్ హిట్ అయ్యింది. ఆ మూవీ పేరు ప్రియసి రావే. ఈ సినిమా క్లైమాక్స్ షూటింగ్ సమయంలో డైరెక్టర్ చంద్ర మహేష్ తీవ్ర ఒత్తిడిని, సవాళ్లను ఎదుర్కొన్నట్లు ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. సినిమా ప్రయాణంలో ఎన్నో సవాళ్లు ఎదురైనప్పటికీ క్లైమాక్స్ మాత్రం తనను తీవ్రంగా వేధించిందని అన్నారు. నిర్మాత రామానాయకుడికి ఈ మూవీ కథ చెప్పినప్పుడు చాలా నచ్చిందని.. ముఖ్యంగా ప్రతీ ఒక్కరికి క్లైమాక్స్ గురించే వివరించేవారని అన్నారు. కానీ ప్రముఖ డాక్టర్ రాజు కథ విని.. క్లైమాక్స్ విషయంలో అభ్యంతరం చెప్పినట్లు గుర్తుచేసుకున్నారు. ఎవడో ట్రైన్ కింద చచ్చిపోతే వాడి హార్ట్ ఆపరేషన్ ఎలా చేస్తారయ్యా ? హార్ట్ ఆపరేషన్ కు కొన్ని ఫండమెంటల్స్ ఉంటాయి. బ్లడ్ గ్రూప్ ఉండాలి అంటూ వృత్తిపరమైన డౌట్స్ ఎత్తిచూపారని అన్నారు. తర్వాత రెండు రోజులుకు ఆర్.బీ. చౌదరి.. రామానాయుడిని కలవడానికి వచ్చారని.. కథ చెప్పగానే బాగుంది.. కానీ క్లైమాక్స్ మార్చాలని సలహా ఇచ్చారని అన్నారు. అప్పటికే శ్రీకాంత్ వరుస ఫ్లాపులలో ఉన్నారని.. అతడు చనిపోతే ప్రేక్షకులు పట్టించుకోరని.. వెంకటేశ్ లాంటి హీరో నాలుక కోసుకుంటేనే జనం పట్టించుకోలేదని.. శ్రీకాంత్ గుండె ఆపరేషన్ గురించి ఆలోచించరని ఆయన అన్నారు. దీంతో రామానాయుడు ఆలోచించి.. మహేష్ మనం అనుకున్న క్లైమాక్స్ కరెక్ట్ కాదు.. అందరూ నెగిటివ్ అంటున్నారు అని అన్నారు. వెంటనే నేను క్లైమాక్స్ వదులుకోవడానికి ఇష్టపడలేదు. శ్రీకాంత్ చనిపోవద్దు.. మార్చాలి కాదా.. సరే ఆలోచిస్తాను అని చెప్పారు. కానీ నాకు ఏ ఆలోచన రాలేదు. వెంటనే రామానాయుడు కాళ్ల మీద పిడ.. ఈ సినిమా నచ్చిందని అన్నారు. క్లైమాక్స్ మార్చమన్నారు. కానీ దానికి మించిన క్లైమాక్స్ నాకు రావడం లేదని చెప్పాను. నాకు ఒక్క అవకాశం ఇవ్వండి అన్నాను. మీరు అనుకున్న దానికంటే నాలుగైదు రోజులు ముందే సినిమా తీశాను. ఒక్క రోజు కేటాయించండి.. ఈ క్లైమాక్స్ నచ్చకపోతే వేరేది చూద్దాం అని చెప్పాను. ఆయన ఒప్పుకున్నారు. చివరకు సినిమా బ్లాక్ బస్టర్ హిట్ అయ్యింది అంటూ గుర్తుచేసుకున్నారు.

# మహేష్ బాబు సూపర్ హిట్ సినిమా ఒక్క సీన్ తేడా జరిగితే నన్ను చంపేసేవాళ్లు డైరెక్టర్ కృష్ణవంశీ



మహేష్ బాబు సినిమాలకు తెలుగులో ప్రత్యేకమైన ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంటుంది. ముఖ్యంగా మురారి సినిమాకు ఉండే క్రేజ్ గురించి తెలిసిందే. ఇందులో మహేష్ అల్లరి, యాక్టింగ్, లుక్స్ అన్నీ ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఇందులోని సాంగ్స్ సైతం సూపర్ హిట్ అయిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ మూవీ గురించి డైరెక్టర్ కృష్ణవంశీ ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. డైరెక్టర్ కృష్ణవంశీ దర్శకత్వంలో సూపర్ స్టార్ మహేష్ బాబు నటించిన సినిమా మురారి. 2001లో విడుదలైన ఈ మూవీ భారీ విజయాన్ని అందుకుంది. అందులో మహేష్ నటన, అల్లరి, లుక్స్ అన్నీ ప్రేక్షకులను ఫిదా చేశాయి. అలాగే డైరెక్టర్ కృష్ణవంశీ టేకింగ్, మణిశర్మ పాటలు సినిమాకు మరో హైలెట్ అయ్యాయి. ఇప్పటికీ ఈ సినిమాకు ప్రత్యేక ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. తాజాగా ఈ సినిమా క్లైమాక్స్ గురించి డైరెక్టర్ కృష్ణవంశీ ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. మురారి సినిమాలో ఒక్క సీన్ తేడా జరిగితే ఖచ్చితంగా తనను చంపేసేవాళ్లని అన్నారు. మురారి షూటింగ్ వేగంగా జరిగిందని.. కానీ పతాక సన్నివేశం ఎలా అనేది తెగడం లేదని అన్నారు. "మనసులో, మైండ్ లో అలజడి కలిగిందని.. క్లైమాక్స్ అస్పష్టంగానే ఉన్నప్పటికీ.. ఒక ఫైట్ తో సినిమాను ముగించాలని లేదని అన్నారు. అద్భుతం జరగాలి.. సరే అని తెగించి ఒక ఆలోచనను పట్టుకున్నా.. తనే చచ్చిపోతున్నానని మురారికి తెలిసిపోయిన తర్వాత తన చావుకీ... బామ్మ మాటకీ ఎదురు వెళ్తాడు.. దైవశక్తికి స్వశక్తికి అడ్డం వేస్తాడు.. కానీ బుల్లిగాడు గునపం దించేశాడు.. బొట్టు బొట్టులో ప్రాణం జారిపోతుంది. అది చూసి వసు స్పృహ తప్పి పడిపోయింది. బుల్లి రక్తం చూసి కంగారొచ్చేసి పారిపోయాడు.... విశాలమైన పొలాల మధ్య లో కనుచూపు మేరలో ఎవరూ లేరు..... తిరిగొస్తానని బామ్మకి మాటిచ్చాడు... స్పృహ లో లేని వసుని అక్కడినుంచి తీసుకెళ్ళి పోవాలి..... ఏ సహాయం లేదు.. రాదు... శరీరం సహకరించడం లేదు... ప్రాణం పోతూపోతూ వుంది... నాకు నేనే .... కూడగట్టుకోవాలి... నేను ఏ తప్పు చేయునప్పుడు నేనెందుకు లొంగాలి చావైనా సరే నేను తగ్గను అంటూ. అనుకుంటూ నాకు నేనె వున్నానని .... గొప్పగా అనిపించింది కాన్సెప్ట్ అంతా.... ఇక మొత్తం మహేష్ కి ఎక్కించా..... చుట్టూ పంచభూతాలు తప్ప ఎవరూ వుండరు ఏమీ వుండదు.... ప్రాణం పోతున్న నొప్పి, ఎవరూ లేని అసహాయత ,ఏమీ చేయలేని నిస్సహాయ స్థితి,వసూని తీసుకెళ్ళి పోవాలి... బామ్మ ఆఖరి పూజకి అందుకోవాలి.... చావకూడదు... బతకాలి.. వసూని పెళ్లి చేసుకోవాలి.... తల నిండా చిత్రమైన మంచీ చెడూ ఆలోచనలు... నవ్వొస్తూంది... ఏడుపొస్తొంది... నవ్వాలి.....ఏడవాలి....గంతులెయ్యాలి ... డాన్స్ చేయాలి నొప్పి తో..... నొప్పి ని ఆపుకోవడానికి పాటపాడాలి....అరవాలి... గుర్తొచ్చి మట్టి తో గాయంమీద రాసుకోవాలి...పిచ్చిపిచ్చిగా ...తిక్కతిక్కగా అటూఇటూ తిరగాలి......అమ్మ గుర్తొస్తోంది.. అందరూ గుర్తొస్తున్నారు.... మొత్తానికి వెళ్ళాలి వెళ్ళి తీరాలి... సంకల్పం అంతే..మొత్తం అర్థమయేలా మహేష్ కి వివరించా.... గునపం గుచ్చుకున్న దగ్గర నుంచి ఎక్కడ ఎక్కడ ఏం చేయాలో చిన్న గుర్తులతో చెప్పా... రిహార్సల్ వద్దన్నా... డైరెక్ట్ టేక్ అన్నా.... ఒక సెకన్ నన్ను సూటిగా చూసి రెడీ సార్ అన్నాడు... ఈసీన్ కోసమే రామలింగేశ్వరరావు గారికి మూడు కెమెరాలు కావాలి అడిగా.... ఓకే సార్ అన్నారు... మూడు కెమెరాలు, లైటింగ్ అమరుస్తూ మహేష్ ఒక్కడ్నీ పది నిమిషాలు వదిలేసా.... ఆఖరులో కుండలో నీళ్ళు మొహం మీద ఒంపుకొని దాన్ని విసిరేస్తూ అదుపుతప్పి కింద పడిపోగానే కట్ చెప్పాను .... ఒక్క సారిగా అక్కడున్న వాళ్ళందరూ యూనిట్ అంతా కూడా చప్పట్లహోరు.... ఆగకుండా పదినిమిషాలు...... కొట్టేశాం అని అర్థం అయింది.... ఆర్నెల్ల ఆత్రత,అలజడి కుదుటపడింది..... దటీజ్ మహేష్... ముందు రోజు రాత్రి షూటింగ్ అరటితోట ఫైట్ అయినతరువాత మరుసటిరోజు ఈసీను షూటింగ్.... అప్పటినుండి షూట్ అయ్యేంతవరకు ఏమీ తినొద్దు., మంచి నీళ్ళు,కాఫీ తప్ప... నాకు అప్పటికే రెండవరోజు.... సరే సార్ డైరెక్టర్ గారూ అని రామలింగేశ్వరరావు గారింటి నుంచి వచ్చిన డిన్నర్ క్యారేజీ ని అసిస్టెంట్ లకి పంపించేసాడు.... పస్తున్నాడు ఎఫెక్ట్ కోసం .... చాలా ఎత్తు కి ఎదుగుతాడు... కృష్ణ గారి పేరు ఇంకా పైకెత్తుతాడు అని కనపడి

# మీ గట్ హెల్త్ బాగుండాలా- ఆహారంలో వీటిని చేర్చుకుంటే మేలంటున్న నిపుణులు!

**జీర్ణ సంబంధిత సమస్యలు దూరం చేసుకోవాలా - ఫైబర్ ఉన్న ఆహారాలు మేలు చేస్తాయట! ఎందుకో వివరిస్తోన్న నిపుణులు!**



మంచి జీర్ణక్రియ, రోగనిరోధక శక్తి, మానసిక స్థితి, మెటబాలిజం వంటి అంశాలలో గట్ హెల్త్ కీలక పాత్ర పోషిస్తుంది. అది ఆరోగ్యంగా ఉండాలంటే తాజా పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు తినాల్సిందే. అయితే వీటితో పాటు కొంచెం పీచు పదార్థాలు తింటే గట్ ఆరోగ్యం మరింత బాగుంటుందంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో ఎలాంటి ఆహార పదార్థాలు తీసుకుంటే గట్ హెల్త్ కు మంచిదో ఇప్పుడు తెలుసుకుందాం!

దోరగా ఉన్న అరటిపండ్లు :

అరటిపండ్లు, ముఖ్యంగా కొంచెం పచ్చగా ఉన్నవి, 'రెసిస్టెంట్ స్టార్చ్' అనే పీచు పదార్థాన్ని కలిగి ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. ఇది ఒక ప్రీ బయోటిక్ వలె పనిచేస్తుందని తెలియజేస్తున్నారు. అంటే, ఇది జీర్ణవ్యవస్థలోని మంచి బ్యాక్టీరియాకు ఆహారాన్ని అందిస్తుందని పేర్కొంటున్నారు. అలాగే, రక్తంలోని చక్కెర స్థాయిలను స్థిరంగా ఉంచడానికి, కడుపు నిండుగా ఉన్న అనుభూతిని కలిగించడానికి, జీర్ణక్రియ సజావుగా సాగడానికి సహాయపడుతుందని వివరిస్తున్నారు.

చియా గింజలు :

చియా గింజలు పరిమాణంలో చిన్నవైనప్పటికీ, పోషకాల పరంగా చాలా శక్తివంతమైనవి. వీటిలో కరిగే పీచు పదార్థం అధికంగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఇది పేగుల్లో జెల్ వంటి పదార్థాన్ని ఏర్పరుస్తుందంటున్నారు. తద్వారా జీర్ణక్రియను నెమ్మదింపజేయడానికి, రక్తంలోని చక్కెర స్థాయిలను స్థిరంగా ఉంచడానికి సహాయపడుతుందని తెలియజేస్తున్నారు. ఈ క్రమంలో రోజుకు ఒకటి లేదా రెండు టేబుల్ స్పూన్ల చియా గింజలను పెరుగులో కలుపుకొని గానీ, రాత్రంతా నానబెట్టి గానీ లేదా స్మూతీస్‌లో కలిపి గానీ తీసుకోవడం వల్ల జీర్ణక్రియ సామర్థ్యం మెరుగుపడుతుందట.

పప్పుధాన్యాలు, లెగ్యూమ్స్ :

మన శరీరానికి కరిగే, కరగని పీచు పదార్థాలతో పాటు మొక్కల నుంచి లభించే ప్రోటీన్‌ను కూడా పప్పు దినుసులు అందిస్తాయంటున్నారు నిపుణులు. పప్పుధాన్యాలు, లెగ్యూమ్స్ విరేచనం సాఫీగా అయ్యేలా నియంత్రించడమే కాకుండా, పేగుల్లోని సూక్ష్మజీవులకు శక్తిని ఇస్తుందని చెబుతున్నారు. ఇవి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి, రక్తంలోని చక్కెర స్థాయిలను అదుపులో ఉంచడానికి కూడా తోడ్పడతాయని వివరిస్తున్నారు. ఈ క్రమంలో రోజువారీ ఆహారంలో అర కప్పు నుంచి ఒక కప్పు వరకు వండిన పప్పుధాన్యాలను చేర్చుకోవడం వల్ల శరీరానికి కావలసిన పీచు పదార్థం అందుతుందని పేర్కొంటున్నారు. లిమా బీన్స్, పచ్చి బఠానీలు, శనగలు, కిడ్నీ బీన్స్ లో ఫైబర్ ఎక్కువగా ఉంటుందని అధ్యయనం పేర్కొంది.

బెర్రీలు :

బెర్రీలు, ముఖ్యంగా బ్లూ బెర్రీలు, రాస్ప్‌బెర్రీలలో పీచు పదార్థంతో పాటు పాలీఫెనాల్స్ పుష్కలంగా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. ఈ పాలీఫెనాల్స్ పేగుల్లోని సూక్ష్మజీవుల వైవిధ్యాన్ని పెంచడానికి, జీర్ణవ్యవస్థలో వాపును తగ్గించడానికి సహాయపడతాయంటున్నారు. సమతుల్య ఆహారంలో భాగంగా ప్రతిరోజూ అర కప్పు నుంచి ఒక కప్పు వరకు బెర్రీలను తీసుకోవాలని సూచిస్తున్నారు.

నట్స్ :

వాల్‌నట్స్, పిస్తా, జీడిపప్పు, బాదం పప్పులోని పీచు పదార్థం కడుపు నిండుగా ఉన్న అనుభూతిని ఇవ్వడమే కాకుండా, మెటబాలిక్ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయంటున్నారు నిపుణులు. ప్రతిరోజూ పావుకప్పు నట్స్ తీసుకోవడం వల్ల పేగుల్లోని సూక్ష్మజీవుల వైవిధ్యం పెరుగుతుందని చెబుతున్నారు. అంతేకాకుండా, వీటిని ఎక్కడికైనా సులభంగా తీసుకెళ్లవచ్చు, రోజువారీ ఆహారంలో చాలా తేలికగా చేర్చుకోవచ్చట. పిస్తా, జీడిపప్పు, బాదం.. మన గట్ మైక్రోబయోమ్‌కు ప్రత్యేకంగా సహాయపడతాయని ఎవ్వతీష్ట్రముశ్రీష్ట్ర.జఱఎ.స్త్రశీజ.ఖబ అధ్యయనం పేర్కొంది.

పేగు ఆరోగ్యానికి పీచు పదార్థం ఎందుకు అవసరం :

జీర్ణవ్యవస్థలో సమతుల్యతను కాపాడటంలో పీచు పదార్థం కీలక పాత్ర పోషిస్తుంది. ఇది మలబద్ధకాన్ని తగ్గించడానికి, విరేచనం సాఫీగా అయ్యేలా నియంత్రించడానికి, గుండె జబ్బులు, పేగు క్యాన్సర్, టైప్ 2 డయాబెటిస్ వంటి వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడానికి సహాయపడుతుందని నిపుణులు చెబుతున్నారు. గట్ మైక్రోబయోటా వైవిధ్యాన్ని నిర్వహించడానికి ఆహారంలో ఫైబర్ కీలకమైన పోషకమని చీఫ్‌ఱశీఖశ్రీ ాఱఎతీఖతీఎ శీట వీవసఱఱఎఱఅవ అధ్యయనం పేర్కొంది. ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. కానీ, వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# మొండి పుండ్లకు జెల్ చికిత్స! - తాజా అధ్యయనంలో కీలక విషయాలు!

**పుండు మానడంలో ఆక్సిజన్‌ది కీలక పాత్ర**

**పరిశోధకులు ఏం చెప్తున్నారంటే!**



ఎంతకీ మానని మొండి పుండ్లు పెద్ద సమస్య. వీటికి చికిత్స చేయటం చాలా కష్టం. ఒకవేళ పుండ్లు మానకపోతే పాదాలు, వేళ్లు తొలగించాల్సిన పరిస్థితి తలెత్తుతుంది. రోజు రోజుకీ వృద్ధులు, డయాబెటిస్ బాధితుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో మొండి పుండ్ల కొత్త చికిత్సలకు ప్రాధాన్యం ఏర్పడుతోంది. దీని విషయంలో యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా, రివర్‌సైడ్ (ఖజ=) రూపొందించిన జెల్ పట్టీ వ్యవస్థ కొత్త ఆశలు రేపుతోంది. గాయమైన చోట లేదా పుండ్లు ఉన్న చోట నిరంతరం ఆక్సిజన్ సరఫరా చేయటం ద్వారా పుండ్లు మానేలా చేయటం దీని ప్రత్యేకత. మరి, అదెలాగో ఇప్పుడు తెలుసుకుందాం!

ఆక్సిజన్ పాత్ర :

మాములుగా నాలుగు వారాల్లోపు నయం కాని పుండ్లను మొండిపుండ్లుగా భావిస్తుంటారు. ఈ రకం పుండ్లు నెలల కొద్దీ మానకుండా వేధిస్తుంటాయి. వీటితో ఇన్ఫెక్షన్ ఎక్కువ కావటం, హాస్పిటల్ లో చేరాల్సి రావటం వంటివి జరుగుతుంటాయి. కొన్ని సార్లు కాళ్లు, చేతులు వంటివి తొలగించాల్సిన పరిస్థితి కూడా ఏర్పడుతుంది. ప్రపంచ వ్యాప్తంగా ఏటా సుమారు 1.2 కోట్ల మంది మొండి పుండ్ల బారినపడుతున్నారని నిపుణులు అంచనా వేస్తున్నారు. వీటిలో సుమారు 20 శాతం మందికి పాదాలు, వేళ్ల వంటివి తొలగించాల్సిన పరిస్థితి తలెత్తుతుందని పేర్కొన్నారు. పుండ్లు మానకపోవటానికి ఒక ప్రధాన కారణం.. ఆ భాగానికి తగినంత, స్థిరంగా ఆక్సిజన్ అందకపోవటమే అంటున్నారు నిపుణులు. సాధారణంగా పుండు 4 దశల ద్వారా మానుతుందంటున్నారు నిపుణులు. ముందు వాపు ప్రక్రియ తలెత్తుతుంది, ఆ తర్వాత కొత్త రక్తనాళాలు పుట్టుకొస్తాయని పేర్కొంటున్నారు. అనంతరం కణజాలం తిరిగి కుదురుకుంటుందని తెలియజేస్తున్నారు. ఆఖరికి కొత్త కణజాలం ఏర్పడుతుందని వివరిస్తున్నారు. ఈ క్రమంలో అన్ని దశల్లోనూ ఆక్సిజన్ పాత్ర కీలకమంటున్నారు. ఆక్సిజన్ తగినంత అందకపోతే వాపు ప్రక్రియ ఎక్కువ కాలం కొనసాగుతుందని చెబుతున్నారు. ఇది బ్యాక్టీరియా వృద్ధి చెందటానికి, ఇన్ఫెక్షన్ తలెత్తటానికి అనువైన వాతావరణం కల్పిస్తుందని తెలియజేస్తున్నారు. మరోవైపు కణజాలం తిరిగి కోలుకునే ప్రక్రియ కూడా నిలిచిపోతుందని వెల్లడిస్తున్నారు. దెబ్బతిన్న కణజాలం లోతుల్లోకి ఆక్సిజన్ చేరకపోతే మరింత సమస్యంగా మారుతుందని హెచ్చరిస్తున్నారు. దీన్ని పరిష్కరించటానికే ఖజ= పరిశోధకులు కొత్త జెల్ వ్యవస్థను రూపొందించారు. మెత్తగా, మృదువుగా ఉండే ఇది గాయమైన భాగం వద్దే నిరంతరం నేరుగా ఆక్సిజన్‌ను సృష్టిస్తుందంటున్నారు పరిశోధకులు.

ఎలా పనిచేస్తుందంటే :

జెల్ పట్టీలో నీరు, కొలిన్ ఆధారిత ద్రవం ఉంటుందని పరిశోధకులు చెబుతున్నారు. యాంటీ బ్యాక్టీరియా గుణం గల కొలిన్ ఆధారిత ద్రవం సురక్షితమైనది, తనకు తానే క్షీణిస్తుందని అంటున్నారు. వినికిడి సాధనాల్లో ఉండేలాంటి చిన్న బ్యాటరీతో అనుసంధానమైనప్పుడు ఈ వ్యవస్థ చిన్న విద్యుత్ రసాయన పరికరంగా మారుతుందని పేర్కొంటున్నారు. అప్పుడు నీటి అణువులు విడిపోయి నెమ్మదిగా, అవసరమైనంత మేరకు ఆక్సిజన్ పుట్టుకొస్తు ఉంటుందని వివరిస్తున్నారు. ద్రవాలను పీల్చుకునే లేదా యాంటీ మైక్రోబియల్ పదార్థాలతో కూడిన సంప్రదాయ పుండ్ల పట్టీల మాదిరిగా కాకుండా ఇది ఆక్సిజన్ లేమి సమస్యను పరిష్కరించటం ద్వారా పనిచేస్తుందని తెలియజేస్తున్నారు. ముందుగా పుండు ఆకారాన్ని కచ్చితంగా మార్చి, ఆక్సిజన్ మోతాదులు తక్కువగా ఉన్నచోట పగుళ్లను పూడ్చివేస్తుందని చెబుతున్నారు. దీంతో ఇన్ఫెక్షన్ ముప్పు గణనీయంగా తగ్గుతుందని అంటున్నారు. నిరంతరం ఆక్సిజన్ సరఫరా కావటం వల్ల రక్తనాళాలూ త్వరగా పుట్టుకొస్తాయని, ఫలితంగా పుండు వేగంగా మానుతుందని సూచిస్తున్నారు.

ఆశాజనక ఫలితాలు :

వినూత్న జెల్ పట్టీని డయాబెటిస్ గల, వృద్ధ ఎలుకల మీద ప్రయోగించి, పరిశీలించారు పరిశోధకులు. ఎందుకంటే, వీటి పుండ్లు వృద్ధుల్లో తలెత్తే దీర్ఘకాల పుండ్లనే పోలి ఉన్నాయంటున్నారు. చికిత్స చేయకపోతే పుండు మానదని, ప్రాణాంతకంగానూ పరిణమిస్తుందని హెచ్చరిస్తున్నారు. అందుకే, ఎలుకలకు వారానికి ఒకసారి పట్టీని మార్చుతూ, సుమారు 23 రోజుల పాటు చికిత్స చేశారని వివరిస్తున్నారు. అన్నీ జీవించి ఉన్నాయని తెలియజేస్తున్నారు. తద్వారా పట్టీ మంచి ఫలితం చూపుతున్నట్టు దీని ద్వారా రుజువైందని భావిస్తున్నారు. ల్యాబ్ లో కణజాలాలు, అవయవాలను వృద్ధి చేయటంలోనూ ఆక్సిజన్, పోషకాలు అందేలా చూడటం కీలకమంటున్నారు. ఇలాంటి వాటికీ జెల్ పట్టీ ఉపయోగపడగలదని భావిస్తున్నారు. ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. కానీ, వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# జడ్చర్లలో ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి డిమాండ్...

**అసెంబ్లీలో ఎమ్మెల్యేలందరికీ డ్రగ్ టెస్టులు చేయించాలి...**



జడ్చర్ల//మార్చి 15 **(ఆకాంక్ష) :** ప్రజా ప్రతినిధులు బాధ్యతాయుతంగా ఉండి సమాజానికి ఆదర్శంగా నిలవాలని, అందుకే అసెంబ్లీకి హాజరయ్యే ఎమ్మెల్యేలు అందరికీ తప్పనిసరిగా డ్రగ్ టెస్టులు నిర్వహించాలని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. డ్రగ్ పరీక్షల విషయంలో ముందుగా తానే రక్త పరీక్ష చేయించుకునేందుకు సిద్ధమని ఆయన ప్రకటించారు. డ్రగ్స్ వినియోగం చేస్తున్నవారు ఎవరైనా తేలితే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మోయినాబాద్‌లో మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డికి చెందిన ఫామ్ హౌస్‌లో డ్రగ్స్ పార్టీ జరిగిన ఘటన నేపథ్యంలో ఆదివారం జడ్చర్లలో మీడియాతో మాట్లాడిన ఆయన, డ్రగ్స్ పరీక్షల్లో పాజిటివ్‌గా తేలిన వారిని కఠినంగా శిక్షించాలని అన్నారు. ఆ శిక్షను చూసి భవిష్యత్తులో ఎవరికైనా డ్రగ్స్ తీసుకోవాలనే ఆలోచన కూడా రాకూడదని పేర్కొన్నారు.ప్రజా ప్రతినిధులే డ్రగ్స్‌కు బానిసలైతే సమాజానికి తప్పు సందేశం వెళ్తుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. సిగరెట్ ప్యాకెట్లపై వాటిని కాలిస్తే ఊపిరితిత్తులు దెబ్బతింటాయని, మద్యం బాటిళ్లపై వాటి సేవనం ఆరోగ్యానికి హానికరమని హెచ్చరికలు ఉన్నా ప్రజలు పట్టించుకోవడం లేదని అన్నారు. మొయినాబాద్ ఫామ్ హౌస్ ఘటనలో డ్రగ్స్ వినియోగం పాజిటివ్‌గా తేలిన వారిలో ప్రజా ప్రతినిధులు ఉండడం తీవ్ర ఆందోళన కలిగించిందన్నారు.ఇతరుల పేర్లపై ఉన్న లైసెన్స్ గన్నును తీసుకొని కాల్పులు జరపడం చూస్తే నిందితులకు చట్టం పట్ల ఎలాంటి భయం లేదని అర్థమవుతోందన్నారు. డ్రగ్స్ వినియోగం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులతో పాటు న్యాయవ్యవస్థకు విజ్ఞప్తి చేశారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఆదివారం జడ్చర్ల మున్సిపాలిటీలోని ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించిన పారిశుద్ధ్య కార్యక్రమంలో రాష్ట్ర క్రీడా, పాడి పరిశ్రమాభివృద్ధి, పశు సంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆసుపత్రి పరిసరాల్లో నిర్వహించిన పరిశుభ్రత కార్యక్రమాన్ని ప్రారంభించి పరిశీలించారు. ఆసుపత్రి ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచి రోగులకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. రోగులు, వారి కుటుంబ సభ్యులు ఇబ్బందులు పడకుండా మెరుగైన సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.జడ్చర్ల నియోజక వర్గంలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేలా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని తెలిపారు. ఆసుపత్రుల్లో పారిశుద్ధ్యాన్ని కచ్చితంగా పాటిస్తూ రోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సేవలు అందించాలని సూచించారు. నియోజకవర్గ అభివృద్ధి మరియు ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి తెలిపారు.

# కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన మిడ్జిల్ ఎమ్మార్వో స్వప్న...



జడ్చర్ల//మార్చి 15 (ఆకాంక్ష) : మహబూబ్‌నగర్ జిల్లా మిడ్జిల్ మండల పరిధిలోని బోయినపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన విద్యుత్ సబ్‌స్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్‌ను మిడ్జిల్ మండల తహసీల్దార్ (ఎమ్మార్వో) స్వప్న మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు పూల గుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. బోయినపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన సబ్‌స్టేషన్ ప్రారంభోత్సవానికి జిల్లా కలెక్టర్ విచ్చేయడంతో స్థానిక అధికారులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో భాగంగా ఎమ్మార్వో స్వప్న కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి మండల పరిధిలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల అమలు గురించి వివరించినట్లు తెలిసింది.ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను మెరుగుపరచడం లక్ష్యంగా ఈ సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయడం జరిగిందని అధికారులు తెలిపారు.బోయినపల్లి ప్రాంతానికి ఈ సబ్‌స్టేషన్ ప్రారంభం కావడం వల్ల విద్యుత్ సరఫరా మరింత స్థిరంగా ఉండటంతో పాటు రైతులు, స్థానిక ప్రజలకు ఎంతో మేలు కలగనుందని అధికారులు పేర్కొన్నారు. కార్యక్రమం అనంతరం అధికారులు సబ్‌స్టేషన్ పనితీరును పరిశీలించి అవసరమైన సూచనలు చేశారు.

# నాగర్ కర్నూల్ జిల్లాలో రోడ్డు ప్రమాదం...

**గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి...**



నాగర్ కర్నూల్ టౌన్//**మార్చి 15 (ఆకాంక్ష) :**నాగర్ కర్నూల్ జిల్లాలో విషాదకర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. జిల్లాలోని బిజినేపల్లి మండల పరిధిలో గల వట్టెం గ్రామంలోని పట్టు పరిశ్రమ సమీపంలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందాడు. గ్రామస్తుల వివరాల ప్రకారం మృతుడు రామచంద్రయ్యగా గుర్తించారు. స్థానికుల కథనం ప్రకారం రామచంద్రయ్య రోడ్డుపై వెళ్తుండగా వేగంగా వచ్చిన గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో అతను తీవ్రంగా గాయపడ్డాడు. ప్రమాదం జరిగిన వెంటనే అక్కడి ప్రజలు అతన్ని గమనించినప్పటికీ అప్పటికే అతను ప్రాణాలు కోల్పోయినట్లు తెలిసింది. ఈ ఘటనతో వట్టెం గ్రామంలో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ప్రమాదానికి కారణమైన గుర్తు తెలియని వాహనాన్ని గుర్తించేందుకు పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.ఈ ఘటనతో మృతుడి కుటుంబ సభ్యులు, గ్రామస్థులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. ప్రమాదాల నివారణకు రహదారులపై వాహనదారులు జాగ్రత్తగా నడపాలని స్థానికులు కోరుతున్నారు.

# రైతు భరోసా నిధుల విడుదలతో రైతులకు ఊరట...

**సీఎం రేవంత్ రెడ్డికి జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ధన్యవాదాలు...**



జడ్చర్ల//**మార్చి 15 (ఆకాంక్ష) :** రాష్ట్ర రైతుల సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటూ రైతు భరోసా నిధులను విడుదల చేయాలని నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. రైతుల ఆర్థిక భరోసా కోసం ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం రాష్ట్రవ్యాప్తంగా రైతులకు ఊరటనిచ్చేదిగా ఉందని ఆయన పేర్కొన్నారు.ఈ నెల 22న నార్మత్త నుండి రైతు భరోసా పథకం కింద తొలి విడత నిధులను విడుదల చేయడం రాష్ట్ర రైతులకు ఎంతో ఉపశమనం కలిగించే నిర్ణయమని తెలిపారు. రైతు భరోసా నిధుల విడుదలపై ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క , మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మరియు ఉన్నతాధికారులతో కలిసి ముఖ్యమంత్రి సమగ్రంగా చర్చించి తీసుకున్న నిర్ణయం రైతు సంక్షేమంపై ప్రభుత్వ నిబద్ధతను చాటుతోందని అన్నారు.తొలి విడతగా సుమారు 70 లక్షల మంది రైతుల ఖాతాల్లోకి ఒక ఎకరం వరకు రైతు భరోసా కింద రూ.3,590 కోట్లను జమ చేయడం ద్వారా వ్యవసాయానికి కీలక సమయంలో ఆర్థిక భరోసా లభిస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం మరో 20 రోజుల వ్యవధిలో రెండో విడతగా రూ.2,650 కోట్లను విడుదల చేయనున్నట్లు తెలిపారు.ఏప్రిల్ నెలాఖరులోపు మూడో విడతగా మిగిలిన నిధులను విడుదల చేసి మూడు విడతల్లో కలిపి రైతుల ఖాతాల్లోకి సుమారు రూ.9 వేల కోట్ల రైతు భరోసా నిధులు జమ కానున్నాయని వెల్లడించారు. రైతులకు అవసరమైన సమయంలో ఈ నిధులు అందడం ద్వారా సాగు పనులు సజావుగా సాగేందుకు సహాయపడుతాయని ఆయన అభిప్రాయపడ్డారు.రైతుల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో వ్యవసాయ రంగం మరింత బలోపేతం అవుతుందని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర రైతుల తరపున ముఖ్యమంత్రికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# గోదావరిఖని బొగ్గు గనుల్లో భద్రతా అవగాహన కార్యక్రమం...




గోదావరిఖని//**మార్చి 15 (ఆకాంక్ష) :** బొగ్గు గనుల్లో ప్రమాదాలను నివారిస్తూ సున్నా ప్రమాదాల లక్ష్యాన్ని సాధించేందుకు భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని అధికారులు సూచించారు. ఈ మేరకు భూగర్భ గనులు, ఉపరితల గనులు మరియు వివిధ విభాగాలకు చెందిన సూపర్‌వైజర్లకు భద్రతపై అవగాహన కల్పించేందుకు ఆదివారం ఆర్.జీ-1 ఏరియాలోని స్థానిక ఇల్లందు గెస్ట్ హౌస్‌లో ప్రత్యేక భద్రతా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్.జీ-1 ఏరియా జీఎం డి. లలిత్ కుమార్ అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జీఎం రెస్క్యూ కె. శ్రీనివాస్ రెడ్డి, ఏరియా సీఎంఓ మరియు ఏఐ ప్రెసిడెంట్ బి. మల్లేశం, ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ మడ్డి ఎల్లా గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా గనుల్లో ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు.ప్రత్యేకంగా గని మరియు ఓపెన్‌కాస్ట్ హాల్ రోడ్లలో భద్రతా ప్రమాణాల అమలు, బ్లాస్టింగ్ ఆపరేషన్ల సమయంలో జాగ్రత్తలు, డంపర్లు, గ్రేడర్లు, వోల్వోలు వంటి భారీ యంత్రాల కదలికల సమయంలో పాటించాల్సిన నియమాలు, విద్యుత్ మంటలు సంభవించకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. భూగర్భ గనుల్లో పైకప్పు మరియు సైడ్ ఫాల్స్ ప్రమాదాలను నివారించేందుకు తీసుకోవాల్సిన చర్యలు, గనుల్లో వ్యక్తులు లేదా వస్తువులు పడిపోకుండా చేపట్టాల్సిన భద్రతా చర్యలు, గనుల నిర్వహణలో అనుసరించాల్సిన నియమాలు వంటి అంశాలపై అధికారులు సమగ్రంగా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు జీఎం కె. చంద్రశేఖర్, ఏరియా ఇంజనీర్ రామ్మోహన్, ఏజెంట్లు, మేనేజర్లు, డిప్యూటీ మేనేజర్లు, ఎన్విరాన్మెంట్ ఆఫీసర్లు, గని సూపర్‌వైజర్లు, మైనింగ్, ఎలక్ట్రికల్, మెకానికల్, సివిల్ విభాగాల గ్రూప్ ఇంజనీర్లు, పిట్ ఇంజనీర్లు, గని భద్రతా మరియు విద్యుత్ భద్రతా అధికారులు పాల్గొన్నారు.కార్యక్రమంలో భద్రతా ప్రమాణాలను కచ్చితంగా అమలు చేసి గనుల్లో ప్రమాదాలను తగ్గించేందుకు అందరూ సమన్వయంతో పనిచేయాలని అధికారులు పిలుపునిచ్చారు.

# ఏడుపాయల అభివృద్ధికి రూ.147 కోట్ల మాస్టర్ ప్లాన్...



మెదక్//**మార్చి 15 (ఆకాంక్ష) :** తెలంగాణ రాష్ట్రంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయలను ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం భారీ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఈ మేరకు రూ.147 కోట్ల వ్యయంతో సమగ్ర మాస్టర్ ప్లాన్ రూపొందించబడుతోంది. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం, ఆలయ పరిసరాలను అభివృద్ధి చేయడం లక్ష్యంగా ఈ ప్రణాళికను అమలు చేయనున్నారు.ఈ నేపథ్యంలో హైదరాబాద్‌కు చెందిన తనికెళ్ళ ఇంటిగ్రేటెడ్ కన్సల్టెన్సీ సభ్యులు ఏడుపాయల ఆలయ ప్రాంగణం మరియు పరిసర ప్రాంతాలను పరిశీలించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాలపై సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.మాస్టర్ ప్లాన్‌లో భాగంగా భక్తుల కోసం ఆధునిక కాటేజీలు, సౌకర్యవంతమైన క్యూలైన్లు, ఒడి బియ్యం కౌంటర్, బోనాల మంటపం, అద్దాల మేడ వంటి నిర్మాణాలను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. అదే విధంగా ఆలయానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు లేకుండా రహదారులు, పార్కింగ్ సదుపాయాలు, తాగునీరు, విశ్రాంతి స్థలాలు వంటి సౌకర్యాలను కూడా అభివృద్ధి చేయనున్నారు.ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏడుపాయల ఆలయానికి వెళ్లే రహదారి నిర్మాణం కోసం రూ.35 కోట్లు మంజూరు చేసిన విషయం తెలిసిందే. రహదారి పనులు పూర్తయితే భక్తులకు ప్రయాణం మరింత సౌకర్యవంతంగా మారనుంది.ఈ మాస్టర్ ప్లాన్ అమలులోకి వస్తే ఏడుపాయల పుణ్యక్షేత్రం ఆధ్యాత్మిక కేంద్రంగా మాత్రమే కాకుండా ప్రముఖ పర్యాటక కేంద్రముగా కూడా అభివృద్ధి చెందుతుందని అధికారులు తెలిపారు. భవిష్యత్తులో భక్తుల సంఖ్య మరింత పెరగనున్న నేపథ్యంలో అవసరమైన సదుపాయాలన్నీ అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.

# ఓదెలలో గ్రామ పంచాయతీ సిబ్బందికి ఘన సన్మానం...

**ఆరు నెలల నిత్యావసర వస్తువుల పంపిణీ...**




ఓదెల//**మార్చి 15 (ఆకాంక్ష) :** ప్రజాపాలన ప్రగతి చక్రం 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఓదెల గ్రామంలో గ్రామ పంచాయతీ సిబ్బందికి ఘనంగా సన్మానం నిర్వహించారు. గ్రామ అభివృద్ధి మరియు పారిశుద్ధ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్న పంచాయతీ సిబ్బందికి కృతజ్ఞతగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ సిబ్బందికి ఆరు నెలలకు సరిపడా నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. ఇందులో సబ్బులు, కొబ్బరి నూనె, బెల్లం, శానిటేషన్ లిక్విడ్ వంటి వస్తువులను అందజేశారు. గ్రామ పారిశుధ్యాన్ని కాపాడటంలో శ్రమిస్తున్న కార్మికుల సేవలను గుర్తిస్తూ వారిని శాలువాలతో సత్కరించారు.ఈ సందర్భంగా ఓదెల గ్రామ సర్పంచ్ కనికిరెడ్డి సతీష్ మాట్లాడుతూ గ్రామంలో పరిశుభ్రతను కాపాడటంలో పంచాయతీ సిబ్బంది మరియు పారిశుద్ధ్య కార్మికులు చేస్తున్న సేవలు అమూల్యమని పేర్కొన్నారు. గ్రామ ప్రజల ఆరోగ్య రక్షణలో వారి పాత్ర అత్యంత ముఖ్యమని అన్నారు. పంచాయతీ సిబ్బంది ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకొని త్వరలోనే వారికి ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.పంచాయతీ సిబ్బందిని కుటుంబ సభ్యుల్లా భావిస్తూ వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని సర్పంచ్ స్పష్టం చేశారు. గ్రామాభివృద్ధి కార్యక్రమాలలో వారు మరింత ఉత్సాహంతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కనికిరెడ్డి సతీష్, గ్రామ కార్యదర్శి సతీష్, గ్రామ పంచాయతీ సిబ్బంది మరియు పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

# శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ అభివృద్ధిపై

# మంత్రి కొండా సురేఖతో సమావేశం...



కొమురవెల్లి//**మార్చి 15 (ఆకాంక్ష) :** సిద్ధిపేట జిల్లా కొమురవెల్లిలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ మల్లికార్జున స్వామి ఆలయానికి ఆదివారం దేవాదాయ, అటవీ మరియు పర్యావరణ శాఖల మంత్రి కొండా సురేఖ విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు మంత్రికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.ఈ సందర్భంగా కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్ మరియు ఆలయ చైర్మన్ గంగం నర్సింహా రెడ్డి మంత్రిని మర్యాద పూర్వకంగా కలిసి ఆలయానికి సంబంధించిన పలు అభివృద్ధి పనులపై చర్చించారు.ఆలయ పరిసరాల్లో భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం, మౌలిక వసతులను అభివృద్ధి చేయడం, రహదారి సౌకర్యాలను మెరుగుపరచడం, తాగునీటి మరియు పారిశుద్ధ్య వసతులను విస్తరించడం వంటి అంశాలపై వారు మంత్రికి వివరించారు.అలాగే ప్రతి సంవత్సరం భారీగా తరలివచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందని, భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు భక్తులు పాల్గొన్నారు.

## విశాఖపట్నం జిల్లా గాజువాకలో లారీ బీభత్సం...

### ఇద్దరు మృతి, మరొకరికి తీవ్ర గాయాలు...




అమరావతి//మార్చి 15 (ఆకాంక్ష) : ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. జిల్లా పరిధిలోని గాజువాక ప్రాంతంలోని బీహెచ్‌పీవీ కూడలి వద్ద ఆదివారం లారీ ట్రాలర్ బీభత్సం సృష్టించింది. అదుపు తప్పిన లారీ ట్రాలర్ రెండు కార్లు, మూడు బైకులను ఢీకొట్టడంతో తీవ్ర విషాదం చోటుచేసుకుంది.ఈ ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందగా మరో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు వెంటనే స్పందించి గాయపడిన వ్యక్తిని సమీప ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అతని పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు.అతి వేగం, నిర్లక్ష్యంగా వాహనం నడపడం వల్లే ఈ ప్రమాదం జరిగినట్లు ప్రాథమికంగా పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి పూర్తి స్థాయి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.ఈ ప్రమాదంతో గాజువాక ప్రాంతంలో విషాద వాతావరణం నెలకొంది. స్థానికులు రహదారి భద్రతపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## అన్నమయ్య జిల్లా పుంగనూరులో ఘోరం...

### బైక్ పొగ పీల్చి తాత, మనమడు, కవల మనుమరాళ్లు మృతి...



అన్నమయ్య//మార్చి 15 (ఆకాంక్ష) : అన్నమయ్య జిల్లా పుంగనూరులో ఆదివారం తెల్లవారుజామున తీవ్ర విషాదకర ఘటన చోటుచేసుకుంది. మెకానిక్ ఇచ్చిన అనాలోచిత సలహా కారణంగా రాత్రంతా ఇంట్లో బైక్ ఇంజిన్‌ను ఆన్‌లో ఉంచడంతో వచ్చిన పొగ పీల్చి ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృతి చెందారు. ఈ ఘటనతో త్యాగరాజు వీధిలో విషాద ఛాయలు అలుముకున్నాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పుంగనూరులోని త్యాగరాజు వీధికి చెందిన మురళి రేవతి దంపతులు కుటుంబంతో కలిసి నివసిస్తున్నారు. వీరితో పాటు మురళి తండ్రి రామచంద్రయ్య, కుమారుడు కార్తీక్, కవల కుమార్తెలు చరిత, చందన కూడా అదే ఇంట్లో ఉంటున్నారు. శనివారం మురళి తన ద్విచక్రవాహనాన్ని మెకానిక్ వద్ద మరమ్మతులు చేయించాడు. బైక్ ఇంజిన్‌లో సమస్య ఉండటంతో బోర్ చేయించి తిరిగి ఇంటికి తీసుకొచ్చాడు.అయితే ఇంజిన్ సరిగా పనిచేయాలంటే రాత్రంతా బైక్‌ను స్టార్టింగ్‌లో ఉంచాలని మెకానిక్ సూచించినట్లు తెలుస్తోంది. దీంతో మురళి ఆ సలహాను నమ్మి శనివారం రాత్రి ఇంట్లోనే బైక్‌ను ఆన్‌లో ఉంచి తలుపులు మూసేశాడు. ఇల్లు చిన్నగా ఉండటంతో పాటు గాలి బయటకు వెళ్లే అవకాశం లేకపోవడంతో బైక్ నుంచి వచ్చిన పొగ ఇంటంతా వ్యాపించింది.ఆ సమయంలో రామచంద్రయ్యతో పాటు మనుమడు కార్తీక్, కవల మనుమరాళ్లు చరిత, చందన కింద గదిలో నిద్రిస్తుండగా మురళి, రేవతి ఇంటి పై అంతస్తులోని గదిలో పడుకున్నారు. రాత్రంతా బైక్ నుంచి వెలువడిన పొగ గదిలో నిండి పోవడంతో కింద గదిలో నిద్రిస్తున్న నలుగురు ఆ పొగ పీల్చి అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.ఉదయం కుటుంబ సభ్యులు లేవకపోవడంతో అనుమానం వచ్చిన పొరుగువారు ఇంట్లోకి వెళ్లి చూడగా నలుగురు అపస్మారక స్థితిలో పడి ఉండటం గమనించారు. వెంటనే స్థానికులకు సమాచారం అందించగా పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. అయితే అప్పటికే రామచంద్రయ్య, కార్తీక్, చరిత, చందన మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.ఈ ఘటనతో ప్రాంతంలో తీవ్ర విషాద వాతావరణం నెలకొంది. ఒకే కుటుంబానికి చెందిన తాత, మనమడు, కవల మనుమరాళ్లు ప్రాణాలు కోల్పోవడం స్థానికులను కలచివేసింది. కేసు నమోదు చేసిన పోలీసులు ఘటనపై దర్యాప్తు చేపట్టారు.

## యాదాద్రి భువనగిరి జిల్లాలో దారుణం...

### కన్నకూతురిని గొంతు కోసి హతమార్చిన తల్లి...



యాదాద్రి//మార్చి 15 (ఆకాంక్ష) : యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలంలో హృదయ విదారక ఘటన చోటు చేసుకుంది. కన్నకూతురిని తల్లి గొంతు కోసి హతమార్చిన ఈ దారుణం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. భువనగిరి మండలం తుక్కాపురం గ్రామంలో ఈ విషాద సంఘటన వెలుగులోకి వచ్చింది.గ్రామానికి చెందిన బెజ్జంగి రత్నకళ అనే మహిళ తన కుమార్తె కీర్తన రెడ్డి (14)పై కత్తితో దాడి చేసి గొంతు కోసి హత్య చేసింది. ఇంట్లో జరిగిన ఈ ఘటనతో గ్రామంలో ఒక్కసారిగా విషాద వాతావరణం నెలకొంది. చిన్న వయసులోనే బాలిక ప్రాణాలు కోల్పోవడంతో కుటుంబ సభ్యులు, గ్రామస్థులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు.ఇదే సమయంలో తన కుమారుడు బెజ్జంగి అంశాంత్ రెడ్డి పై కూడా రత్నకళ కత్తితో దాడి చేయడానికి ప్రయత్నించింది. అయితే ప్రమాదాన్ని గమనించిన బాలుడు వెంటనే అక్కడి నుంచి తప్పించుకుని బయటకు పరుగెత్తుతూ కేకలు వేయడంతో స్థానికులు అప్రమత్తమయ్యారు. దీంతో అతడు ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నాడు.ఈ ఘటన అనంతరం రత్నకళ ఇంట్లోనే ఉరి వేసుకుని ఆత్మహత్యకు యత్నించినట్లు సమాచారం. దీనిని గమనించిన స్థానికులు వెంటనే ఆమెను కాపాడి సమీప ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ దారుణానికి గల కారణాలపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు.కన్నబిడ్డను తల్లి హతమార్చిన ఈ విషాద ఘటన యాదాద్రి భువనగిరి జిల్లాలో సంచలనం సృష్టించింది. అసలు ఈ ఘటనకు కారణం ఏమిటన్న దానిపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలంలో విషాదం...

### వ్యవసాయ బావిలో క్రేన్ పడిపడి ముగ్గురు కూలీలు మృతి...



భూపాలపల్లి//మార్చి 15 (ఆకాంక్ష) : జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మొగుళ్ళపల్లి మండలంలో విషాదకర ఘటన చోటు చేసుకుంది. మండల పరిధిలోని కోర్కిశాల గ్రామంలో వ్యవసాయ బావి పూడిక తీసే పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు క్రేన్ బావిలో పడిపోవడంతో ముగ్గురు కూలీలు దుర్మరణం చెందారు. ఈ ఘటన గ్రామంలో తీవ్ర విషాదాన్ని మిగిల్చింది.గ్రామానికి చెందిన రైతు పొలంలో ఉన్న వ్యవసాయ బావిని శుభ్రం చేయడానికి కూలీలతో కలిసి పనులు చేపట్టారు. బావిలో పేరుకుపోయిన పూడికను తొలగించేందుకు క్రేన్ సహాయంతో మట్టిని బయటకు తీసే పనులు జరుగుతున్నాయి. ఈ క్రమంలో క్రేన్ సమతుల్యం కోల్పోయి ఒక్కసారిగా బావిలో పడిపోయింది. ఆ సమయంలో బావిలో పనిచేస్తున్న కూలీలు తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందారు.ఈ ప్రమాదంలో సుకినే వాసుదేవరావు (48), బండారి అభిలాష్ (16), పైడయ్య (53) ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో అభిలాష్ పదవ తరగతి పరీక్షలు రాసి ఇటీవలే పూర్తిచేసుకుని కుటుంబానికి తోడ్పడాలనే ఉద్దేశంతో కూలి పనికి వచ్చాడని గ్రామస్తులు తెలిపారు. అయితే ఆ బాలుడు ఇలా దురదృష్టకరంగా ప్రాణాలు కోల్పోవడంతో గ్రామస్థులు,కుటుంబ సభ్యులు విషాదంలో మునిగి పోయారు. ఘటన సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే అక్కడికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. స్థానికుల సహాయంతో మృతదేహాలను బావి నుంచి బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ప్రమాదానికి సంబంధించిన కారణాలపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.ఈ ఘటనతో కోర్కిశాల గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి. ఒకే ప్రమాదంలో ముగ్గురు కూలీలు ప్రాణాలు కోల్పోవడంతో గ్రామస్తులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. మృతుల కుటుంబాలను పరామర్శించిన గ్రామ పెద్దలు ప్రభుత్వం నుంచి తగిన సహాయం అందించాలని కోరారు.

## శీర్షిక: ప్రజా ఐక్యత గీతం



మార్చి 15 (ఆకాంక్ష) : పర్వత శిఖరములపై పలికిన కవితా నాదమది పృథ్వీ గర్భమంతట పరిమళించి విరజిల్లె; భాషల గోడలన్నియు భగ్నమగునని బోధించి భావాల సేతువై మానవ హృదయములను కలిపె. కులమత భేదముల కలుషిత చీకటిలో కరుణా కాంతిరేఖలై కవిత వెలుగె; విభేద వలయముల విరిచి సమత్వ మార్గమున సామరస్య సుగంధమై సమాజమున పరచె. పేదవాని నిశ్వాసము, ధనవాని గర్వగీతము ఒకే రాగమై కలిసిన క్షణమున మానత్వ సత్యమై సమాజ గర్భమందు స్నేహ స్వరమై సర్వలోకమున మార్మోగె. సరిహద్దు రేఖలతో భూమిని చీల్చిన చేతులకన్నా స్నేహసూత్రమే శాశ్వతమని కాలమే చెప్పుంది; మనసుల నదులన్నియు ఒకే సముద్రమై చేరగా మానవత్వమే జగతికి మహాసంగీతమవుతుంది. కావున కవిత కేవలం పదాల అలంకారముకాదు ప్రజల హృదయాలను కలిపే పవిత్ర జ్యోతి అది; ప్రపంచ కవితా స్వరమై మార్మోగిన వేళ ప్రజల ఐక్యత రాగమే భూమికి శాశ్వత గీతమవుతుంది. రచన: మంజుల పత్తిపాటి యాదాద్రి భువనగిరి జిల్లాతెలంగాణ రాష్ట్రం చరవాణి 9347042218

# హైదరాబాద్‌లో గ్యాస్ కొరత ప్రభావం

### హోటల్ రంగంపై తీవ్ర ప్రభావం...

హైదరాబాద్//మార్చి 15 (ఆకాంక్ష) : పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధ పరిస్థితుల ప్రభావంతో దేశవ్యాప్తంగా గ్యాస్ సిలిండర్ల కొరత నెలకొనగా, దాని ప్రభావం హైదరాబాద్ నగరంలోని హోటల్ మరియు రెస్టారెంట్ రంగంపై తీవ్రంగా పడుతోంది.ముఖ్యంగా వాణిజ్య గ్యాస్ సిలిండర్ల సరఫరా తగ్గిపోవడంతో హోటళ్లు, రెస్టారెంట్లు, హాస్టళ్ల నిర్వాహకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.సాధారణంగా హోటళ్లలో వంటకాలు పూర్తిగా గ్యాస్‌పై ఆధారపడి తయారవుతుంటాయి. అయితే ప్రస్తుతం గ్యాస్ సిలిండర్ల సరఫరా తగ్గిపోవడంతో చాలా హోటల్ యజమానులు ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తున్నారు. కొన్ని హోటళ్లలో ఇండక్షన్ స్టౌలను ఉపయోగించడం ప్రారంభించగా, మరికొన్ని రెస్టారెంట్లు పాతకాలపు విధానమైన కట్టెల పొయ్యిలను మళ్లీ వినియోగంలోకి తీసుకువస్తున్నాయి. గ్యాస్ కొరత కారణంగా కొంతమంది హోటల్ నిర్వాహకులు తమ మెనూలో కూడా మార్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఎక్కువ గ్యాస్ అవసరమయ్యే దోశలు, చపాతీలు వంటి వంటకాలను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు చెబుతున్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే ఆహార పదార్థాల ధరలు పెరిగే అవకాశముందని ఫుడ్ వ్యాపారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొంత మంది హోటల్ యజమానులు గ్యాస్ సమస్య త్వరగా పరిష్కారం కాకపోతే కొన్ని హోటళ్లు తాత్కాలికంగా మూతపడే పరిస్థితి కూడా తలెత్తవచ్చని పేర్కొంటున్నారు.ఇదిలా ఉండగా ఈ గ్యాస్ కొరత ప్రభావం ప్రముఖుల నిర్వహిస్తున్న రెస్టారెంట్లపైనా పడింది. యంగ్ హీరో నాగశౌర్య తల్లి,



నిర్మాత ఉషా ముల్పూరి నిర్వహిస్తున్న రెస్టారెంట్ కూడా ఈ సమస్యను ఎదుర్కొంటోంది. హైదరాబాద్‌లో ఆమె నడుపుతున్న 'ఉషా ముల్పూరి కిచెన్' ఇప్పటికే ఫుడ్ లవర్స్‌కు ప్రముఖ హాట్‌స్పాట్‌గా గుర్తింపు పొందింది. ఇంటి వంటల రుచిని గుర్తు చేసే ఆంధ్రా వంటకాలు, మటన్ కుక్కర్ పులావ్ వంటి ప్రత్యేక వంటకాలతో ఈ రెస్టారెంట్ మంచి పేరు సంపాదించింది.అయితే నగరంలో గ్యాస్ కొరత కారణంగా తమ రెస్టారెంట్‌లో వంటలను కట్టెల పొయ్యిపై చేయాల్సిన పరిస్థితి వచ్చిందని ఉషా ముల్పూరి ఒక వీడియో ద్వారా వెల్లడించారు.ఉదయం నుంచే తమ సిబ్బంది పొగ మధ్యలో పని చేయాల్సి వస్తోందని ఆమె తెలిపారు.గ్యాస్ అందుబాటులో లేకపోవడంతో మేము కట్టెల పొయ్యిపై వంట చేయాల్సి వస్తోంది. ఉదయం ఆరు గంటల నుంచే మా సిబ్బంది పని ప్రారంభిస్తున్నారు. ఒకవైపు ఎండ, మరో వైపు పొగ ఉండటంతో పని చాలా కష్టంగా ఉంది. అయినప్పటికీ మా వద్దకు వచ్చే కస్టమర్లను నిరాశపరచకూడదనే ఉద్దేశంతో వంట ఆపకుండా కొనసాగిస్తున్నామని ఆమె చెప్పారు.గ్యాస్ కొరత ఉన్నప్పటికీ కొన్ని వంటకాలను ప్రతిరోజూ అందుబాటులో ఉంచేందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు. తమ రెస్టారెంట్‌కు వచ్చే అతిథులు ఆకలితో వెనుదిరగకూడదనే ఉద్దేశంతోనే కష్టపడి వంట చేస్తున్నామని పేర్కొన్నారు. కట్టెల పొయ్యిపై వండిన వంటకాలు మరింత రుచిగా ఉంటాయని కూడా ఆమె అభిప్రాయం వ్యక్తం చేశారు.

## 14 ఏండ్ల బాలికలకు ఉచిత హెచ్‌పీవీ టీకా...

### నాగర్ కర్నూల్ జిల్లా జనరల్ ఆసుపత్రిలో ప్రత్యేక శిబిరం...



నాగర్ కర్నూల్//మార్చి 15 (ఆకాంక్ష) : నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో 14 ఏండ్ల వయసు గల ఆడపిల్లలకు గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్‌ను నివారించేందుకు ఉచితంగా హెచ్‌పీవీ (హ్యూ) టీకా అందిస్తున్నట్లు వైద్యులు తెలిపారు. ఆసుపత్రిలోని గది నెంబర్22లో ఉన్న పీపీ యూనిట్ ఆధ్వర్యంలో ఈ ప్రత్యేక టీకా శిబిరం నిర్వహిస్తున్నట్లు పీపీ యూనిట్ వైద్యాధికారి డాక్టర్ పి.సృజన వెల్లడించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2011 ఏప్రిల్ 1 నుంచి 2012 మార్చి 31 మధ్య జన్మించిన 14 సంవత్సరాల వయస్సు గల ఆడపిల్లలకు ఈ టీకాను ఉచితంగా వేస్తున్నట్లు తెలిపారు. గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ నుంచి రక్షణ కల్పించే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ టీకా కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు చెప్పారు.ప్రతి సోమవారం నుంచి శనివారం వరకు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు టీకాలు వేస్తున్నట్లు పేర్కొన్నారు. అర్హులైన బాలికలు టీకా కోసం ఆసుపత్రికి వచ్చే సమయంలో ఆధార్ కార్డు జిరాక్స్ కాపీతో పాటు తల్లి దండ్రులు లేదా సంరక్షకులను వెంట తీసుకొని రావాలని సూచించారు.ఈ టీకా వల్ల ఎలాంటి దుష్ప్రభావాలు ఉండవని, బాలికల ఆరోగ్య రక్షణ కోసం ప్రతి అర్హులు తప్పనిసరిగా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని డాక్టర్ సృజన పిలుపునిచ్చారు. మరిన్ని వివరాల కోసం ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి హెల్ప్ డెస్క్ ఇంచార్జ్ టీ. యాదగిరిని నేరుగా లేదా సెల్ నెంబర్ 9014932408 ను సంప్రదించాలని తెలిపారు.

### క్లాస్మేట్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు...



నాగర్‌కర్నూల్//మార్చి 15 (ఆకాంక్ష) : నాగర్‌కర్నూల్ జిల్లా క్లాస్మేట్ క్లబ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. నాగర్‌కర్నూల్ పట్టణంలోని సౌభాగ్య అపార్ట్మెంట్స్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లాలోని నాగర్‌కర్నూల్, పెద్దకొత్తపల్లి, కొల్లాపూర్, కల్వకుర్తి తదితర ప్రాంతాలకు చెందిన మహిళలు, ఉద్యోగులు, నాయకురాళ్లు, సేవా దృక్పథం కలిగిన మహిళలను గుర్తించి మొత్తం 110 మందిని ఘనంగా సన్మానించారు.అదేవిధంగా నాగర్‌కర్నూల్ పట్టణంలో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు కూడా ఈ కార్యక్రమంలో ప్రత్యేకంగా సన్మానితులయ్యారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నాగర్‌కర్నూల్ మున్సిపల్ చైర్మన్ తీగల సురేంద్ర మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ సమాజానికి మార్గదర్శకులుగా నిలుస్తున్నారని అన్నారు. సమాజంలో ప్రతిభ కలిగిన ఆడపిల్లలు ఎదుర్కొంటున్న విద్యా సమస్యలను పరిష్కరించడంలో, వారికి ఆర్థిక సహకారం అందించడంలో క్లాస్మేట్ క్లబ్ ముందుండి పనిచేస్తోందని అభినందించారు. ప్రతి మహిళ క్లాస్మేట్ క్లబ్ కార్యక్రమాలకు అండగా నిలవాలని ఆయన కోరారు.క్లబ్ వ్యవస్థాపకులు వాస రాఘవేందర్ మాట్లాడుతూ మహిళలు కుటుంబ బాధ్యతలను నిర్వర్తించడమే కాకుండా వ్యక్తిగత విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. తమ విరామ సమయాన్ని సామాజిక సేవా కార్యక్రమాలకు కేటాయిస్తూ సమాజానికి సేవ చేయాలని ఆయన కోరారు. రాష్ట్ర అధ్యక్షుడు వై. పరమేశ్వర్ మాట్లాడుతూ కుటుంబ సభ్యుల పుట్టినరోజులు, వివాహ దినోత్సవాలు వంటి శుభకార్యాలను పేద విద్యార్థులకు, ముఖ్యంగా ఆడపిల్లలకు ఉపయోగపడే విధంగా నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ మున్సిపల్ వైస్ చైర్మన్ బాదం రమేష్, క్లాస్మేట్ క్లబ్ జిల్లా అధ్యక్షుడు నాగం చంద్రమోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీ రమణ, డివిజన్ అధ్యక్షుడు కోదండరాములు, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వాస లక్ష్మీ రాఘవేందర్, నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షురాలు కే. సువర్ణ ప్రసాద్, డివిజన్ అధ్యక్షురాలు పి. పద్మ, శ్యాంసుందర్ రెడ్డి, శ్రీపురం సర్పంచ్ గీతా నర్సింహారెడ్డి, కొల్లాపూర్ అధ్యక్షురాలు శారదా రెడ్డి, కల్వకుర్తి మాజీ అధ్యక్షురాలు సౌమ్య శ్వేతతో పాటు పోల శ్రీనివాసులు, ఆర్. సురేందర్, ఏ. ప్రదీప్ కుమార్, పి. లక్ష్మీనరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

### గుడిపల్లి రిజర్వాయర్‌ను పరిశీలించిన

## మాజీ మంత్రి డా. నాగం జనార్దన్ రెడ్డి...



నాగర్‌కర్నూల్//మార్చి 15 (ఆకాంక్ష) : నాగర్‌కర్నూల్ జిల్లా గుడిపల్లి రిజర్వాయర్‌ను మాజీ మంత్రివర్యులు డాక్టర్ నాగం జనార్దన్ రెడ్డి మరియు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువ నాయకులు డాక్టర్ నాగం శశిధర్ రెడ్డి ఈరోజు పరిశీలించారు. రిజర్వాయర్ పరిసరాలను సందర్శించి అక్కడి పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించిన అనంతరం వారు మీడియాతో మాట్లాడారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి డా. నాగం జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ కాలువల నిర్వహణ విషయంలో రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శిస్తోందని విమర్శించారు. రిజర్వాయర్‌కు అనుసంధానమైన కాలువలను సక్రమంగా శుభ్రపరచక పోవడం, మరమ్మత్తులు చేయకపోవడం వల్ల సాగునీరు రైతులకు అందడం లేదని అన్నారు. కాలువల ద్వారా నీరు చేరకపోవడంతో పలు గ్రామాల్లో రైతులు సాగుచేసిన పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.గుడిపల్లి రిజర్వాయర్ పరిధిలో ఉన్న కాలువల పునరుద్ధరణ, మరమ్మత్తులు అత్యవసరమని ఆయన పేర్కొన్నారు. రైతుల సమస్యలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని కాలువలను శుభ్రపరచి సాగునీరు అందించేలా చూడాలని ఆయన డిమాండ్ చేశారు. లేదంటే రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.అదేవిధంగా రిజర్వాయర్‌కు అవసరమైన పునరుద్ధరణ పనులు తక్షణమే చేపట్టాలని, లేకపోతే భవిష్యత్తులో నీటి నిల్వ సామర్థ్యం తగ్గిపోయే ప్రమాదం ఉందని తెలిపారు. రైతుల ప్రయోజనాల కోసం ప్రభుత్వం స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువ నాయకులు డా. నాగం శశిధర్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు, స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు. రిజర్వాయర్ పరిస్థితిపై వారు కూడా అసంతృప్తి వ్యక్తం చేస్తూ రైతుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.

## మున్సిపల్ సిబ్బందికి వైద్య శిబిరం...




నాగర్ కర్నూల్//మార్చి 15 (ఆకాంక్ష) : నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ పట్టణంలో మున్సిపల్ సిబ్బంది ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అమలు చేస్తున్న 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో ఈ శిబిరాన్ని ఆదివారం కొల్లాపూర్ ఏరియా హాస్పిటల్‌లో ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మున్సిపల్ సిబ్బందికి సమగ్ర ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వైద్య సలహాలు ఇచ్చారు. పరీక్షల అనంతరం ఆరోగ్య పరిస్థితులకు అనుగుణంగా అవసరమైన మందులను వైద్యులు అందజేశారు. మున్సిపల్ సిబ్బంది ఆరోగ్యం బాగుండడం ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అవసరమని నిర్వాహకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కొల్లాపూర్ మున్సిపల్ చైర్మన్ రెడ్డి జ్యోతి, వైస్ చైర్మన్ రహీం పాషా, కౌన్సిలర్లు శేఖర్, బోరెల్లి మహేష్, అన్వర్, వంగ అనుష గౌడ్ పాల్గొన్నారు. అలాగే డాక్టర్ మాధవరెడ్డి, నర్సింగ్ ఆఫీసర్లు కార్తీక్, శివలీల మహేశ్వరి, ఉమాదేవి, ఫార్మసీ ఆఫీసర్ జీకే వెంకటేష్‌తో పాటు హెల్త్ సిబ్బంది పాల్గొని శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు.ఈ వైద్య శిబిరం ద్వారా మున్సిపల్ సిబ్బందికి ఆరోగ్యంపై అవగాహన పెంపొందడంతో పాటు సమయానుకూల వైద్య సేవలు అందించడం జరిగిందని అధికారులు తెలిపారు.

## కామ్రేడ్ మండ్ల సంగ్యం దంపతుల విగ్రహాల ఆవిష్కరణ...

### పీడిత తాడిత ప్రజల పక్షాన పోరాటమే నిజమైన నివాళి...

### సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.ఎం.డి ఫయాజ్...




నాగర్ కర్నూల్ టౌన్//మార్చి 15 (ఆకాంక్ష) : నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలంలోని సింగోటం గ్రామంలో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) తొలితర నాయకుడు అమరుడు కామ్రేడ్ మండ్ల సంగ్యం, ఆయన సతీమణి మండ్ల సుశీలమ్మల స్మారకార్థం ఏర్పాటు చేసిన స్తూపం, విగ్రహాలను ఆదివారం ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.ఎం.డి ఫయాజ్ విగ్రహాలను ఆవిష్కరించి అనంతరం నిర్వహించిన సభలో ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో నోరులేని పీడిత, తాడిత ప్రజల పక్షాన నిలబడి వారి హక్కుల కోసం ఉద్యమాలు నిర్వహించడం, ప్రజా పోరాటాలను బలోపేతం చేయడమే కామ్రేడ్ మండ్ల సంగ్యం ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. సంగ్యం దంపతులతో గత మూడు దశాబ్దాలుగా తనకు ఉన్న అనుబంధాన్ని ఆయన గుర్తు చేసుకున్నారు. కొల్లాపూర్ ప్రాంతంలో భూస్వాములు, దొరలు, జాగిర్దారుల అన్యాయాలకు వ్యతిరేకంగా జరిగిన అనేక ఉద్యమాల్లో సంగ్యం కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు.ఆ పోరాటాల్లో సిపిఐ అగ్రనాయకులు, మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి మరియు మాజీ ఎంపీ సురవరం సుధాకర్ రెడ్డి, ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు కటికనేని గోపాలరావు, రాష్ట్ర నాయకుడు డి.కృష్ణన్న తదితరులతో కలిసి పనిచేసిన గొప్ప అనుభవం సంగ్యంకు ఉందని తెలిపారు. అలాంటి ఉద్యమ నాయకుడిని పార్టీ కోల్పోవడం తీరని లోటని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మనుషులు పుట్టడం, మరణించడం సహజమని, అయితే సంగ్యం రగిలించిన చైతన్యం, చూపించిన విప్లవ మార్గం, ఎత్తిన ఎర్రజెండా ప్రజా ఉద్యమాలకు ఎప్పటికీ ప్రేరణగా నిలుస్తాయని ఫయాజ్ అన్నారు. సింగోటం



గ్రామం, కొల్లాపూర్ మండలంలో ప్రజా ఉద్యమాలను బలోపేతం చేయడమే వారికి ఇచ్చే అసలు సిసలైన నివాళి అని పేర్కొన్నారు.సంగ్యం కుటుంబ సభ్యులు ఎం.వెంకటస్వామి, ఎం.కృష్ణయ్య (లాలి) వంటి వారు సంవత్సరాలుగా సిపిఐలోనే కొనసాగుతూ పార్టీ సిద్ధాంతాలను ముందుకు తీసుకెళ్తున్నారని గుర్తుచేశారు. నేటి రాజకీయాల్లో తరచూ పార్టీలు మారే నాయకుల మధ్య సంగ్యం వంటి తొలి తరం కమ్యూనిస్టు నాయకులు ఒక్కొక్కరుగా లేకపోవడం సమాజానికి, రాజకీయాలకు పెద్ద లోటని అన్నారు. సింగోటం గ్రామంలో ఏర్పాటు చేసిన ఈ స్తూపం, విగ్రహాలు యువతకు ప్రేరణగా నిలుస్తాయని, రాబోయే తరాలకు సంగ్యం దంపతుల సేవలను గుర్తు చేస్తూ వారి పేరు చిరస్థాయిగా నిలిపేలా ఉంటాయని తెలిపారు.ఈ సందర్భంగా సింగోటం గ్రామ సర్పంచ్ ఆదిరాల యాదయ్య గౌడ్ మాట్లాడుతూ చిన్ననాటి నుంచి సంగ్యం కుటుంబంతో తమకు సన్నిహిత అనుబంధం ఉందని తెలిపారు. సంగ్యం పెద్ద కుమారుడు ఎం.వెంకటస్వామితో కలిసి ఒక తల్లి పిల్లలలా పెరిగామని గుర్తుచేశారు. తాను కూడా రాజకీయాలను కమ్యూనిస్టు పార్టీ నుంచే నేర్చుకున్నానని పేర్కొన్నారు. నిస్వార్థంగా ప్రజల కోసం జీవితాన్ని అంకితం చేసిన ఈ దంపతులకు జోహార్లు అర్పిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు, సింగోటం మాజీ సర్పంచ్ అర్.ఇందిరమ్మ, కేతపల్లి మాజీ సర్పంచ్ మరియు జిల్లా నాయకురాలు కళావతమ్మ, సిపిఐ సీనియర్ నాయకులు ఉషన్న, కొల్లాపూర్ మండల కార్యదర్శి తుమ్మల శివుడు, నాయకులు లక్ష్మీనారాయణ, శ్రీనివాసులు, రాఘవేంద్ర, సిల్వం శీను, చందు నరసింహ, ఉపసర్పంచ్ సాయి కుమార్ గౌడ్, భూపేష్, ప్రజా కళాకారుడు గుడిసె శివలింగం, ఎం.కృష్ణయ్య, కేశవులు, డి.పవన్ కుమార్, మధు తదితరులు పాల్గొన్నారు. అలాగే వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, సింగోటం గ్రామ ప్రజలు, ముండ్ల సంగ్యం కుటుంబ సభ్యులు కూడా పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం...

### మంత్రి జూపల్లి కృష్ణారావు...



నాగర్ కర్నూల్//మార్చి 15 (ఆకాంక్ష) : గ్రామాల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పని చేస్తోందని రాష్ట్ర అబ్కారీ, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గంలోని పెద్దమారూరు గ్రామంలో ఆదివారం ఉపాధి హామీ పథకం (ఎన్ఆర్ఈజీఎస్) నిధులతో రూ.21 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధి ద్వారా ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. గ్రామాల్లో అంతర్గత రహదారులు, తాగునీరు, పారిశుధ్యం వంటి మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు.గతంలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను దశలవారీగా పూర్తి చేస్తూ గ్రామాల రూపురేఖలు మారేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి వెల్లడించారు. గ్రామాల్లో చేపట్టే ప్రతి అభివృద్ధి కార్యక్రమం ప్రజలకు ప్రత్యక్షంగా ఉపయోగపడేలా ఉండాలని ఆయన స్పష్టం చేశారు.సీసీ రోడ్ల నిర్మాణ పనుల్లో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకూడదని సంబంధిత అధికారులకు మంత్రి ఆదేశించారు. పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సూచించారు. గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజలు కూడా చురుకుగా పాల్గొని ప్రభుత్వానికి సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మండల స్థాయి అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# భూసార పరీక్ష నేలకు శ్రీరామరక్ష...

## రైతులకు సేంద్రియ వ్యవసాయంపై అవగాహన...




నాగర్‌కర్నూల్//**మార్చి 15 (ఆకాంక్ష)** : నేల సారాన్ని కాపాడటంలో భూసార పరీక్షలు కీలకమని, ప్రతి రైతు తన పొలాల మట్టిని రెండు నుంచి మూడు సంవత్సరాలకు ఒకసారి తప్పనిసరిగా పరీక్ష చేయించుకోవాలని వ్యవసాయ నిపుణులు సూచించారు. నాగర్‌కర్నూల్ జిల్లా తాడూరు మండలంలోని ఇంద్రకల్ గ్రామంలో పాలెం ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ కళాశాల విద్యార్థులు నిర్వహిస్తున్న జాతీయ సేవా పథకం (ఎన్.ఎస్.ఎస్) ప్రత్యేక శిబిరంలో ఈ విషయాన్ని వెల్లడించారు. పాలెం వ్యవసాయ కళాశాలకు చెందిన నాల్గవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ప్రొఫెసర్లు ఎన్. నవత, శ్రీరమ్య ఆధ్వర్యంలో ఇంద్రకల్ గ్రామంలో ప్రత్యేక శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. శిబిరం రెండవ రోజు ఆదివారం రైతు వేదికలో గ్రామ రైతులకు సేంద్రియ వ్యవసాయం, సేంద్రియ ఎరువుల తయారీ మరియు వాటి వినియోగంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థి బృందాలైన పల్లవి, ప్రశాంత్ నాయకత్వంలో రైతులకు సేంద్రియ వ్యవసాయ పద్ధతులపై వివరించారు. రైతులు సేంద్రియ పద్ధతులను అనుసరిస్తే నేల సారం కాపాడబడటంతో పాటు మంచి దిగుబడులు సాధించి అధిక లాభాలు పొందవచ్చని తెలిపారు.



ఎరువులు వాడేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కావ్య విద్యార్థి బృందం రైతులకు సూచనలు ఇచ్చింది. రైతుల పొలాల నుంచి మట్టి నమూనాలను సేకరించి పరీక్షలు చేయించడం ద్వారా ఏ ఎరువులు వాడాలో స్పష్టమైన సూచనలు అందుతాయని తెలిపారు. భూసార పరీక్షల నివేదిక ఆధారంగా వ్యవసాయ అధికారులు తగిన ఎరువుల వినియోగాన్ని సూచిస్తారని రైతులకు అవగాహన కల్పించారు. రైతులే దేశానికి రక్షకులని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఇంద్రకల్ గ్రామంలో ఈ నెల 20వ తేదీ వరకు వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కళాశాల అధికారులు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు గ్రామ ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించి రైతులు మరియు గ్రామస్తులకు అవగాహన కల్పించారు. విద్యతో పాటు సామాజిక సేవలో ప్రతి విద్యార్థి భాగస్వామి కావాలని ప్రొఫెసర్లు సూచించారు. అదేవిధంగా స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా ఆకర్ష్, నితిన్, వినాయక్, ప్రవీణ్, కార్తీక్, పవిత్ర, త్రిష, చైతన్య, అశ్విత, పల్లవి తదితర విద్యార్థి బృందాలు గ్రామంలో ఇంటింటా తిరిగి ప్లాస్టిక్ రహిత గ్రామంగా మారాలని ప్రజలకు అవగాహన కల్పించారు. కొన్ని ప్రాంతాల్లో ప్రత్యేకంగా శుభ్రపరిచే కార్యక్రమాలు కూడా చేపట్టారు. గ్రామస్తుల సహకారం ఎంతో ప్రశంసనీయమని విద్యార్థులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులతో పాటు పాలెం వ్యవసాయ కళాశాలకు చెందిన సుమారు 167 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో చలివేంద్రాల ప్రారంభం...

## వి.హెచ్.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం...



గోదావరిఖనిటౌన్ //**మార్చి 15 (ఆకాంక్ష)** : వేసవికాలాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రజలకు, ముఖ్యంగా బాటసారులు మరియు వాహనదారులకు చల్లని త్రాగునీరు అందించాలనే ఉద్దేశంతో వి. హెచ్. ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రాలను ప్రారంభించారు. ఆదివారం గోదావరిఖని ప్రధాన చౌరస్తా వద్ద, బి పవర్ హౌస్ ప్రాంతంలో అలాగే ఎనిమిదవ కాలనీలో ఏర్పాటు చేసిన చలివేంద్రాలను బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, వి. హెచ్. ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు వ్యాల్ల హరీష్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వ్యాల్ల హరీష్ రెడ్డి మాట్లాడుతూ వేసవిలో తీవ్ర ఎండల కారణంగా ప్రజలు దాహంతో ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ఈ చలివేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా రోజూ ప్రయాణించే బాటసారులు, వాహన దారులు, వృద్ధులు ఈ చల్లని త్రాగునీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. భవిష్యత్తులో కూడా ప్రజలకు ఉపయోగపడే మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి జాహిద్, పాషా, యువజన విభాగ అధికార ప్రతినిధి బూరుగు వంశీకృష్ణ, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కడమల్ల శ్రీహరి, రొడ్డ సంపత్, ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకులు కన్నూరి ధర్మేందర్, పల్లె బాపు, కాసిపేట సదానందం, వద్దూరి శ్రీను, మార్పల్లి శ్రీను, బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు పోయిల రవి, అనిల్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యం...

## మంత్రి వాకిటి శ్రీహరి...



జడ్చర్ల//**మార్చి 15 (ఆకాంక్ష)** : రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర క్రీడా, పాడి పరిశ్రమాభివృద్ధి, పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. జడ్చర్ల నియోజకవర్గంలోని మిడ్జిల్ మండలం బోయినపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రాన్ని ఆయన శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ గతంలో గ్రామాల్లో కరెంట్ పోల్ కావాలన్నా సంవత్సరాలు పట్టేదని, ఇప్పుడు ఆ పరిస్థితి పూర్తిగా మారిపోయిందని తెలిపారు. గ్రామాల్లో ఏ సమస్య వచ్చినా తక్షణమే స్పందించే ప్రభుత్వం ప్రస్తుతం పనిచేస్తోందని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంపై ఎల్లప్పుడూ దృష్టి పెట్టే నాయకుడు ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి అని మంత్రి ప్రశంసించారు. రైతులకు నాణ్యమైన మూడు ఫేజ్ విద్యుత్ అందించేందుకు ఆయన చేసిన కృషి అభినందనీయమని అన్నారు. స్వపక్షంలో ఉన్నా అసెంబ్లీలో ప్రజా



సమస్యలపై గట్టిగా మాట్లాడే వ్యక్తి అనిరుధ్ రెడ్డి అని మంత్రి కొనియాడారు. గత ప్రభుత్వంతో పోలిస్తే ప్రస్తుత ప్రభుత్వ పనితీరులో స్పష్టమైన తేడా ప్రజలు గమనించాలని సూచించారు. ఒక్కో సబ్‌స్టేషన్‌కు రూ.3 కోట్ల 5 లక్షల వ్యయంతో ఈ నియోజకవర్గంలో గత రెండు సంవత్సరాల్లో మొత్తం 21 సబ్‌స్టేషన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో కొన్ని చోట్ల ఇప్పటికీ టాయిలెట్లు లేక బాలికలు ఇబ్బందులు పడుతున్నారని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే యుద్ధ ప్రాతిపదికన టాయిలెట్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. త్వరలో జడ్చర్లలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో జడ్చర్లలో ట్రిపుల్ ఐటీ ఏర్పాటు అయినట్లు గుర్తు చేశారు. అభివృద్ధి కేవలం ఎన్నికల ముందు మాత్రమే కాకుండా నిరంతరాయంగా కొనసాగాలని ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని స్పష్టం చేశారు. ఎన్నికల వరకే రాజకీయాలు ఉండాలని, ఆ తరువాత ప్రజల అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా పని చేయాలని అన్నారు. రాజకీయాలకతీతంగా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఇచ్చిన నమ్మకాన్ని నిలబెట్టే విధంగా ప్రజాప్రతినిధులు పనిచేయాలని మంత్రి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా, బోయినపల్లి సర్పంచ్ శశికళతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మల్టీపర్పస్ వర్కర్స్‌కు ఘన సన్మానం...




జడ్చర్ల//**మార్చి 15 (ఆకాంక్ష)** : మిడ్జిల్ మండలం వెలుగోముల గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆదివారం మల్టీపర్పస్ వర్కర్స్ (పీఎం)లకు ఘన సన్మానం నిర్వహించారు. ప్రజా పాలనప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. గ్రామాభివృద్ధి, ప్రజా సేవలలో మల్టీపర్పస్ వర్కర్స్ అందిస్తున్న సేవలను గుర్తించి శాలువాలతో వారిని సత్కరించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి వినీల మాట్లాడుతూ గ్రామస్థాయిలో ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరవేయడంలో మల్టీపర్పస్ వర్కర్స్ కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. గ్రామ అభివృద్ధికి వారు చేస్తున్న కృషి ప్రశంసనీయమని అన్నారు. సర్పంచ్ ముంగి సువర్ణ మాట్లాడుతూ ప్రజా పాలనప్రగతి ప్రణాళిక విజయవంతం కావడంలో గ్రామస్థాయి సిబ్బంది సేవలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లక్ష్మమ్మ వెంకటయ్య, వార్డు సభ్యులు చిమిడి రాములు, ముత్యాల శ్రీనివాసులు, ఎండీ సల్మాన్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు. సన్మానితులు గ్రామపంచాయతీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమం స్నేహపూర్వక వాతావరణంలో కొనసాగింది.

# పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో స్వచ్ఛత డ్రైవ్ కొనసాగింపు..

## రామగుండం మేయర్ మహంకాళి స్వామి...





గోదావరిఖని//**మార్చి 15 (ఆకాంక్ష)** : ప్రజా పాలనప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న స్వచ్ఛత కార్యక్రమాలను ఇకముందు కూడా నిరంతరం కొనసాగిస్తామని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు అమలు చేస్తున్న 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మార్చి 6 నుంచి 15 వరకు నిర్వహించిన సానిటేషన్ ప్రత్యేక డ్రైవ్ చివరి రోజు ఆదివారం "సన్ డే ఫన్ డే" థీమ్‌తో గోదావరిఖని పుష్కర ఘాట్ వద్ద స్వచ్ఛత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్‌లోని సీడీఎంఏ కార్యాలయం నుంచి వచ్చిన జాయింట్ డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణశ్రీతో పాటు పలువురు కార్పొరేటర్లు, అధికారులు, సిబ్బంది, మెప్మా సిబ్బంది కలిసి నదీ తీరంలో పేరుకుపోయిన చెత్తను తొలగించే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మహంకాళి స్వామి మాట్లాడుతూ రామగుండం నగరాన్ని స్వచ్ఛతకు మారుపేరుగా తీర్చిదిద్దడమే తమ పాలకవర్గ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజలంతా ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. రాబోయే గోదావరి పుష్కరాల సందర్భంగా లక్షలాది భక్తులు పుణ్యస్నానాలు ఆచరించేందుకు రామగుండం రానున్న నేపథ్యంలో అవసరమైన ఏర్పాట్ల కోసం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు సర్వే చేసి డీపీఆర్ సిద్ధం చేసి ప్రభుత్వానికి సమర్పించినట్లు తెలిపారు. సుమారు రూ.150 కోట్ల నిధులు మంజూరు చేయించేందుకు ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని చెప్పారు. జాయింట్ డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ రామగుండం నగరంలో ప్రజా పాలనప్రగతి ప్రణాళిక అమలు తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. గోదావరి నది తీరంలో ప్రతి నెల ఒకసారి ప్రత్యేక స్వచ్ఛత డ్రైవ్ నిర్వహించాలని సూచించారు. నదిలో వ్యర్థాలు వేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. అదనపు కలెక్టర్ మరియు నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణశ్రీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను నగరంలో సమర్థవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అధికారులు, సిబ్బంది అందరూ సమిష్టిగా కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో సుమారు 500 మంది స్వచ్ఛందంగా పాల్గొని నదిలో పడేసిన వ్యర్థాలను ఏరి సంచుల్లో నింపి ట్రాక్టర్ల ద్వారా డంపింగ్ యార్డుకు తరలించారు. కార్యక్రమం మొత్తం మేయర్ మహంకాళి స్వామి స్వయంగా పర్యవేక్షిస్తూ సూచనలు అందిస్తూ పాల్గొన్న వారిని ఉత్సాహపరిచారు. డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు, అదనపు కలెక్టర్ కూడా స్వయంగా శుభ్రత కార్యక్రమంలో పాల్గొన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ రామగుండం ఆధ్వర్యంలో ప్రతినిధులు రాజేందర్, సారయ్య నేతృత్వంలో పాల్గొన్న వారికి అల్పాహారం అందించారు. కార్యక్రమం జరుగుతున్న తీరును రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్‌కు మేయర్ ఫోన్ ద్వారా వివరించారు. అనంతరం జాయింట్ డైరెక్టర్‌తో ఎమ్మెల్యే ఫోన్‌లో మాట్లాడారు. అనంతరం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయం వెనుక ఖాళీ స్థలంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ స్వచ్ఛతతో పాటు పచ్చదనం పెంపొందించడంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని చెప్పారు. మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించాల్సిన బాధ్యత అందరూ తీసుకోవాలని సూచించారు. పరిశ్రమల కాలుష్యం ఎక్కువగా ఉన్నందున పచ్చదనం పెంపుపై ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. తరువాత నగర పాలక సంస్థ కార్యాలయంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా రక్తదానం ద్వారా ప్రాణాపాయంలో ఉన్న వ్యక్తులను కాపాడవచ్చని, ఒక కుటుంబానికి సహాయం చేసినట్లవుతుందని మేయర్ పేర్కొన్నారు. అనంతరం మహిళలకు ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఇక సప్తగిరి కాలనీలోని ఎస్సీ సోషల్ వెల్ఫేర్ స్కూల్, బీసీ వెల్ఫేర్ స్కూల్ విద్యార్థులకు ప్లాస్టిక్ నిషేధం, తడి చెత్తపొడి చెత్త వేరు చేయడం పై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి, ఎస్ఇ గురువీర, ఈఈ పి.వి. రామన్, అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఆర్ఓ ఆంజనేయులు, ఏసీపీ శ్రీహరి, టీపీఎస్ నవీన్, సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్, అకౌంటెంట్లు రాజ్‌కుమార్, రవితేజ, మెప్మా టీంసీ మౌనిక, సీవోలు, ఆర్‌పీలు, వార్డు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కమలానంద భారతి స్వామీజీ పిలుపు...

## పాలెంలో హిందూ సమ్మేళనం ఘనంగా నిర్వహణ...

# హిందువులు సంఘటితం కావాలి...





నాగర్ కర్నూల్//**మార్చి 15 (ఆకాంక్ష)** : హిందువులందరూ ధర్మం, సంస్కృతిని ఆచరిస్తూ సంఘటితమైతే భారతదేశం ప్రపంచంలో మరింత గొప్ప స్థానం సంపాదిస్తుందని భువనేశ్వరి పీఠం పీఠాధిపతి శ్రీ కమలానంద భారతి స్వామీజీ పేర్కొన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా తాడూరు మండలంలోని పాలెం గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఆదివారం నిర్వహించిన హిందూ సమ్మేళన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా స్వామీజీకి ఆలయ ప్రాంగణంలో ఘన స్వాగతం లభించింది. మంగళ వాయిద్యాలు, వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య పూర్ణకుంభంతో స్వామీజీని అలివేలుమంగా వెంకటేశ్వర ఆలయానికి ఆహ్వానించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. తర్వాత ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సభా వేదికకు స్వామీజీని ఆహ్వానించగా చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు, భరతనాట్య ప్రదర్శనలతో సభ అట్టహాసంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ వేదభూమి అయిన భారతదేశంలో జన్మించడం అనేది ఎన్నో జన్మల పుణ్యఫలమని పేర్కొన్నారు. వేలాది సంవత్సరాలుగా విదేశీయులు భారతదేశంపై దాడులు చేసి పరిపాలించినప్పటికీ హిందూ సంస్కృతి చెక్కుచెదరలేదని, ఇది హిందూ సమాజ గొప్పతనానికి నిదర్శనమని తెలిపారు. ప్రపంచంలో భారతదేశ సంస్కృతి మాత్రమే చిరస్థాయిగా నిలిచి ఉందని పేర్కొన్నారు. హిందుత్వం ప్రకృతితో ముడిపడి ఉన్న మహోన్నత జీవన విధానమని ఆయన అన్నారు. చెట్లు, పుట్టలు, జంతువులను పూజించే గుణం హిందువుల ప్రత్యేకత అని, భూమిపై ఉన్న ప్రతి జీవరాశి దేవుని ప్రతిరూపమేనని వివరించారు. దేవాలయాలు కేవలం నిర్మాణాలు మాత్రమే కాకుండా మన నాగరికతకు ప్రతీకలని, వాటితో మన బంధం విడదీయరానిదని స్వామీజీ పేర్కొన్నారు. హిందువులంతా ఐక్యంగా నిలిస్తే సమీప భవిష్యత్తులో భారత్ విశ్వగురుస్థానాన్ని పొందడం ఖాయమని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరిలోనూ దైవత్వం కొలువై ఉంటుందని, దుర్గుణాలను విడిచి సన్మార్గంలో నడిచినప్పుడు ఆధ్యాత్మికత పెంపొందుతుందని తెలిపారు. గృహస్థాశ్రమ ధర్మశాస్త్రాన్ని ఆచరిస్తున్న జాతి హిందూ జాతి మాత్రమేనని ఆయన వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా రామాయణం, మహాభారతం వంటి ఇతిహాసాల ద్వారా సనాతన సంప్రదాయాల విశిష్టతను వివరించారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాల గొప్పదనాన్ని ఎప్పటికీ మరువకూడదని పిలుపునిచ్చారు. భారత సనాతన ధర్మాన్ని పాశ్చాత్య దేశాలకు పరిచయం చేసి ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు స్వామి వివేకానందుడని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను సాకారం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. సనాతన ధర్మానికి విదేశీ దేశాల్లోనూ విశేష ఆదరణ లభిస్తోందని, అక్కడి ప్రజలు కూడా హిందూ ధర్మాన్ని స్వీకరించి ఆచరిస్తున్నారని తెలిపారు. హిందూ సమ్మేళన సభ ద్వారా ప్రజల్లో మరోసారి ధార్మిక చైతన్యం రగిలిందని ఆయన పేర్కొన్నారు. హిందువులందరూ సనాతన ధర్మాన్ని ఆచరిస్తూ ఐక్యంగా ఉండి ధర్మ పరిరక్షణలో భాగస్వాములు కావాలని కమలానంద భారతి స్వామీజీ పిలుపు నిచ్చారు. కార్యక్రమం అనంతరం హాజరైన భక్తులకు సామాజిక సేవకుడు, ప్రముఖ వ్యాపారవేత్త జున్న శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన వక్త ప్రాంత కార్యకారిణి సభ్యులు అన్నదానం సుబ్బారావు ఆర్ఎస్ఎస్ ఆవిర్భావం, దాని లక్ష్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో విభాగ్ సంఘ్ చాలక్ ఎం.ఈ. రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, హిందూ సమ్మేళన ఉత్సవ సమితి అధ్యక్షుడు వస్పర్శివుడు, గ్రామ సర్పంచ్ బోనాసి రామకృష్ణ, రిటైర్డ్ జిల్లా వైద్యాధికారి డాక్టర్ పి. గోపాల్, మాజీ ఎంపీపీ పి. శ్రీనివాస్ గౌడ్, ఆలయ చైర్మన్ మనసాని విష్ణు, కన్వీనర్ జాకీర్ హుస్సేన్, ఉత్సవ నిర్వాహకులు గాడి సురేందర్, ప్రధాన కార్యదర్శి గోవింద్ జగదీశ్వర్, కోశాధికారి కొంకలి మధు, అధ్యక్షురాలు సురేఖ రాణి, కిషోర్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ జిల్లాలో ఏడుపాయలలో భక్తుల రద్దీ...





మెదక్//**మార్చి 15 (ఆకాంక్ష)** : మెదక్ జిల్లా నాగ్సాన్పల్లి గ్రామ శివారులోని ప్రసిద్ధ వనదేవత దుర్గామాత ఆలయం అయిన ఏడుపాయలలో ఆదివారం భక్తుల రద్దీ భారీగా కనిపించింది. ఆదివారం సెలవు దినం కావడంతో తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల నుండి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ముఖ్యంగా సోలాపూర్, మహారాష్ట్ర, కర్ణాటక, హైదరాబాద్, రంగారెడ్డి ప్రాంతాల నుండి వేలాదిగా భక్తులు వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ఉదయం వేళ ఆలయంలో పండితులు మంజీరా నది నీటితో ప్రత్యేక పూజలు నిర్వహించి, రకరకాల పుష్పాలతో అమ్మవారిని శోభాయమానంగా అలంకరించారు. అనంతరం భక్తులు మంజీరా నది లోయలో పవిత్ర స్నానాలు ఆచరించి, అమ్మవారికి ఒడిబియాలు, డబ్బులు, చెప్పులతో బోనాలు సమర్పిస్తూ తమ మొక్కులు తీర్చుకున్నారు.



కుటుంబ సమేతంగా వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తుల రద్దీ అధికంగా ఉండటంతో ఉచిత దర్శనానికి మూడు నుంచి నాలుగు గంటల సమయం పట్టిందని భక్తులు తెలిపారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎండోమెంట్ శాఖ సిబ్బంది, ఈవో వీరేశం పర్యవేక్షణలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పోలీస్ సిబ్బంది కూడా భక్తుల రాకపోకలను నియంత్రిస్తూ భద్రతా చర్యలు చేపట్టారు. భక్తులకు సౌకర్యవంతమైన దర్శనం కల్పించేందుకు అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు.

## నాగర్ కర్నూల్ జిల్లాలో

# బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి చేరికలు..



నాగర్ కర్నూల్ టౌన్//**మార్చి 15 (ఆకాంక్ష)** : నాగర్ కర్నూల్ నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో బిజినేపల్లి మండలం బోఏ పొడుసుగడ్డ తండా సర్పంచ్ కె. లలిత రవి నాయక్, ఉప సర్పంచ్ ఆర్. చావులి చందు, వార్డు సభ్యులు కేసరి, రాజు, జ్యోతి, అనూష తదితరులు పార్టీలో చేరారు. అలాగే గంగారం పెద్ద తండా సర్పంచ్ గోపాల్ నాయక్, వార్డు సభ్యులు బాధ్య నాయక్, కమ్లానాయక్, పాలెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బుర్రి యాదవ్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ మద్ది బాల్‌రాం గౌడ్, మేస్త్రి సంఘం నాయకుడు వట్టెపు నాగయ్య తదితరులు కాంగ్రెస్‌లోకి వచ్చారు. తిమ్మాజీపేట మండలం హేమ్లు నాయక్ తండా సర్పంచ్ కేతావత్ కృష్ణకుమార్, తాడూరు మండలం భల్లన్‌పల్లి సర్పంచ్ భారతమ్మ నరసింహ ఆధ్వర్యంలో అంబేద్కర్ యువసేనకు చెందిన సుమారు 50 మంది నాయకులు కూడా కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిని ఎమ్మెల్యే డా. కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి కండువాలు కప్పి ఆహ్వానించారు. ప్రజల మద్దతుతో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని, గ్రామీణాభివృద్ధికి ఇది దోహదపడుతుందని ఆయన తెలిపారు.ం



# మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్...



గోదావరిఖని//**మార్చి 15 (ఆకాంక్ష)** : ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని వెంటనే ఆసుపత్రికి తరలించి రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ మానవత్వాన్ని చాటుకున్నారు. ఆదివారం గోదావరిఖని రామగుండం మున్సిపల్ చౌరస్తా వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. మంచిర్యాల నుండి కరీంనగర్ వైపు వెళ్తున్న యాష్ లారీ, గోదావరిఖని నుండి ఆర్టీసీ బస్టాండ్ వైపు వెళ్తున్న టూ వీలర్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో టూ వీలర్ వెనుక టైర్లకు తగలడంతో వాహనం అదుపుతప్పి కిందపడింది. దీంతో టూ వీలర్‌పై ప్రయాణిస్తున్న వ్యక్తి కుడి కాలుపై లారీ చక్రం వెళ్లడంతో అతడు తీవ్రంగా గాయపడ్డాడు. అదే సమయంలో అక్కడి గుండా వెళ్తున్న రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ వెంటనే తన వాహనాన్ని ఆపి పరిస్థితిని పరిశీలించారు. గాయపడిన వ్యక్తిని వెంటనే పోలీస్ వాహనంలో ఎక్కించి చికిత్స కోసం ఆసుపత్రికి తరలించేలా చర్యలు తీసుకున్నారు. ట్రాఫిక్ ఎస్ఐ హరి శేఖర్ సహాయంతో గాయపడిన వ్యక్తిని హుటాహుటిన గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా రామగుండం మేయర్ మహంకాళి స్వామి కూడా సంఘటన స్థలానికి చేరుకుని ఎమ్మెల్యేతో కలిసి గాయపడిన వ్యక్తిని ఆసుపత్రికి తరలించడంలో సహకరించారు. ప్రమాద సమయంలో ఎమ్మెల్యే చూపిన మానవత్వానికి అక్కడున్న ప్రజలు అభినందనలు తెలిపారు. ఎమ్మెల్యే సమయస్ఫూర్తితో స్పందించడంతో గాయపడిన వ్యక్తికి తక్షణ వైద్యం అందిందని స్థానికులు పేర్కొన్నారు.

# జడ్చర్లలో పుట్టుపంచెల కార్యక్రమానికి

# హాజరైన మాజీ మంత్రి డాక్టర్ సి. లక్ష్మారెడ్డి....



జడ్చర్ల//**మార్చి 15 (ఆకాంక్ష)** : జడ్చర్ల నియోజకవర్గంలోని మిడ్జిల్ టౌన్‌లో ఆదివారం నిర్వహించిన పుట్టుపంచెల కార్యక్రమానికి మాజీ మంత్రి డాక్టర్ సి. లక్ష్మారెడ్డి హాజరయ్యారు. మిడ్జిల్ టౌన్‌కు చెందిన బీఆర్ఎస్ యువనాయకుడు హరి ముదిరాజ్ కుమార్తె, కుమారుడి పుట్టుపంచెల సందర్భంగా గ్రామానికి చెందిన దుద్దు నాగరాజు గృహంలో ఈ కార్యక్రమాన్ని కుటుంబ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ సి. లక్ష్మారెడ్డి చిన్నారులను ఆశీర్వదించి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. పిల్లలు ఆరోగ్యంగా, సంతోషంగా పెరిగి కుటుంబానికి, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు సుధా బాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ బరిగెల సుదర్శన్, మండల పార్టీ అధ్యక్షుడు పాండు యాదవ్, గంజి కృష్ణతో పాటు వార్డు సభ్యులు గుళ్ల శ్రీశైలం, బత్తుల రమేష్, శ్రీలత ప్రభుదాస్, మంజుల, వరుణ్ రాజ్ పాల్గొన్నారు. అలాగే బీఆర్ఎస్ నాయకులు రాఘవేందర్, రామకృష్ణ, శ్రీనివాసులు, దానయ్య, అయ్యప్ప రెడ్డి, ప్రశాంత్, పోశయ్య, గంజి శేఖర్, జైపాల్ రెడ్డి తదితరులు హాజరై చిన్నారులను ఆశీర్వదించారు.